

ESTD: 1999

వుదయం

www.voodayam.com



కరీంనగర్ | 08-11-2026 ఆదివారం | సంపుటి : 14 | సంచిక :315 | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 4.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Karimnagar, Hyderabad, Adilabad, Khammam, Guntur & Warangal | Follow us on

ఎల్‌నినో ముప్పు.. ఆరుతడి పంటలే మేలు!

సమిష్టిగా ఎదుర్కొందాం

కొడంగల్ అభివృద్ధికి రూ.10 వేల కోట్ల బాట

నీటి ఎద్దడి నివారణకు సమష్టి కృషి

వచ్చే ఎనిమిది నెలలు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్‌రెడ్డి



కొడంగల్, నవంబర్ 7 (వుదయం)

కొడంగల్: ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం కావడం, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాల నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. రానున్న ఎనిమిది నెలలు గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశముందని, రైతులు పంటల సాగుపై ముందుగానే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కరవు పరిస్థితులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను నమ్మవద్దని, ప్రభుత్వ సూచనలను పాటిస్తూ సమిష్టిగా ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శనను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహించి వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్తు సాగు ప్రణాళికలపై చర్చించారు. ఈ సీజన్‌లో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడం, ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ సమయానికి వందల టీఎంసీల నీటితో కళకళలాడే ప్రాజెక్టులు ప్రస్తుతం నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం, కరవు పరిస్థితులు, కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు గోదావరి, కృష్ణా జలాల వినియోగంపై డిసెంబరులో రెండు, మూడు రోజులపాటు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమగ్రంగా చర్చిస్తామని తెలిపారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించి, భవిష్యత్తు కార్యాచరణను వెల్లడిస్తామని చెప్పారు. "రైతుల కన్నా నాకు ఆత్మ బంధువులు ఎవరూ లేరు. రానున్న రోజుల్లో ఎండలు తీవ్రంగా ఉండబోతున్నాయి. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గిపోయాయి. తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయండి. పంటలు వేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి. ఇప్పటి నుంచి వచ్చే జూలై వరకు వర్షాలు కురిసే పరిస్థితులు తక్కువగా ఉండొచ్చు. రైతులుగా మీకు ఇబ్బందులు ఎదురైతే ప్రభుత్వం అండగా ఉంటుంది. సంక్రాంతి తర్వాత ప్రజాబలం కార్యక్రమం చేపట్టి అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తా. కష్టకాలంలో మీకు తోడుగా నిలుస్తా. మనమంతా కలిసి ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొందాం" అని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గోదావరిలో ప్రవహించే నీటిని ఎత్తిపోస్తున్నారంటూ కొందరు చేస్తున్న విమర్శలను సీఎం ప్రస్తావించారు. ప్రవహించే నీటిని ఎత్తిపోసేందుకు బ్యారేజీలు ఎందుకని ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడంతో కన్నెపల్లి పంపుహౌస్ పనిచేయడం లేదని వివరించారు. మేడిగడ్డ గేట్లు మూసి 16 టీఎంసీల నీటిని నిల్వ చేసినప్పుడే పంపుహౌస్‌లోకి నీరు చేరి ఎత్తిపోతలకు అవకాశం ఉంటుందని తెలిపారు. తుపాకులగూడెం వద్ద నీటిని నిల్వ చేసి దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఎత్తిపోస్తున్నామని, ఆ నీటిని ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు ద్వారా వినియోగిస్తున్నామని చెప్పారు. నీటిని ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్నారనే ఆరోపణలను తోసిపుచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు ఒక్క ఎకరా ఆయకట్టు కూడా లేదని సీఎం పేర్కొన్నారు. ఆ మూడు బ్యారేజీలు ఏకకాలంలో పనిచేసినప్పుడే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీరు చేరుతుందని వివరించారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. పాలమూరు ప్రాంతం దశాబ్దాలుగా తాగునీరు, సాగునీటి సమస్యలతో పాటు పారిశ్రామిక వెనుకబాటును ఎదుర్కొంటోందని రేవంత్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జిల్లాలో నీటి సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలమూరు ప్రజలకు న్యాయం జరుగుతుందని, సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని ఆశించినా ఆశించిన పురోగతి సాధించలేదని చెప్పారు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, పాలమూరురంగారెడ్డి, మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాలు పూర్తయితే రైతుల పొలాలకు నీరు అందుతుందని, కానీ అనేక ప్రాజెక్టులు ముందుకు సాగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌ఎల్‌బీసీ పూర్తయి ఉంటే నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు పరిష్కారం లభించేదని అన్నారు. అచ్చంపేట ఎత్తిపోతల, సీతారామ సాగర్ వంటి ప్రాజెక్టులు కూడా పూర్తి కాలేదని గుర్తుచేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించి, చేవెళ్ల, వికారాబాద్, తాండూరు వరకు నీటిని తరలించే లక్ష్యంతో రూ.15 వేల కోట్లు ఖర్చు చేశారని వివరించారు.

రూ.252.86 కోట్ల పెట్టుబడులు..

535 మందికి ఉపాధి

కొడంగల్, నవంబర్ 7 (వుదయం)

ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం కావడం, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాల నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సూచించారు. రానున్న ఎనిమిది నెలలు గడ్డు పరిస్థితులు ఎదురయ్యే అవకాశముందని, రైతులు పంటల సాగుపై ముందుగానే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కరవు పరిస్థితులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను నమ్మవద్దని, ప్రభుత్వ సూచనలను పాటిస్తూ సమిష్టిగా ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేటలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శనను ముఖ్యమంత్రి ప్రారంభించారు.



సుదూర లక్ష్యాలను ఛేదించే దిశగా అడుగులు

2,000 కిలోమీటర్ల హద్దు



టెహ్రాన్: బాలిస్టిక్ క్షిపణుల పరిధిపై ఇప్పటి వరకు విధించుకున్న 2,000 కిలోమీటర్ల స్వీయ పరిమితిని తొలగిస్తున్నట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. ఈ నిర్ణయంతో మరింత సుదూర ప్రాంతాల్లోని లక్ష్యాలను ఛేదించగల క్షిపణుల అభివృద్ధికి ఇరాన్ సిద్ధమవుతున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. ఇజ్రాయెల్, అమెరికా దాడులకు ప్రతిగా ఎలాంటి హద్దులు లేకుండా ప్రతిదాడులు జరపాలని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ తమ సేనలకు పిలుపునిచ్చిన వారం రోజులకే ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. క్షిపణుల పరిధిపై ఉన్న పరిమితులను పూర్తిగా తొలగించామని, తమ సైనిక సామర్థ్యాలను ఆచరణలో చూపిస్తామని జనరల్ హొస్సేన్ మొహెబ్బి మీడియా సమావేశంలో వెల్లడించారు. అయితే, 2,000 కిలోమీటర్లకు మించి ప్రయాణించగల బాలిస్టిక్ క్షిపణులు ఇరాన్ వద్ద ఉన్నట్లు ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి సమాచారం వెలువడలేదు. ప్రస్తుత పరిధిలోనే అరేబియా ద్వీపకల్పం మొత్తం, ఈజిప్టులోని అధిక భాగం, గ్రీస్, బాల్కన్ ప్రాంతాల్లోని కొన్ని భూభాగాలు ఇరాన్ క్షిపణుల లక్ష్య పరిధిలోకి వస్తాయి. ఇరాన్ తన అంతరిక్ష కార్యక్రమంలో అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఖండాంతర బాలిస్టిక్ క్షిపణుల తయారీకి వినియోగించే అవకాశం ఉందని అమెరికా ఆందోళన వ్యక్తం చేస్తోంది. స్వీయ పరిమితిని తొలగించుకోవడం ద్వారా ఇరాన్ తన క్షిపణి సామర్థ్యాలను మరింత విస్తరించేందుకు ప్రయత్నిస్తోందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ20 పెట్రోల్.. ఈ420 మోసం!

కొడంగల్ అభివృద్ధికి రూ.10 వేల కోట్ల బాట

న్యూఢిల్లీ, నవంబర్ 7 (ఎఎంస్) :



ఓట్ల చోరీ పేరుతో కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వంపై నిరసన గళం వినిపిస్తున్న లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తాజాగా పెట్రోల్ నాణ్యత అంశాన్ని తెరపైకి తెచ్చారు. ప్రజల వాహనాల్లోని పెట్రోల్‌ను ప్రభుత్వం దొంగిలిస్తున్నదంటూ శనివారం తీవ్ర ఆరోపణలు చేశారు. ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఈ20) అమలులో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తప్పుబట్టారు. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలుపుతున్నట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, కాంగ్రెస్ పాలిత కర్ణాటకలోని ఏడు జిల్లాల నుంచి సేకరించిన నమూనాల పరీక్షల్లో అంతకంటే అధిక మోతాదులు నమోదయ్యాయని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో హిందీలో చేసిన పోస్టులో రాహుల్ గాంధీ 'ఈ20.. ఈ420గా మారింది. ప్రజల వాహనాల్లోని పెట్రోల్ దొంగిలిస్తున్నారు' అంటూ వ్యాఖ్యానించారు. గతంలో అమల్లో ఉన్న భారతీయ శిక్షాస్మృతిలోని 420వ సెక్షన్ మోసం, వంచనకు సంబంధించినదని గుర్తుచేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇథనాల్ కలిపే అంశాన్ని కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో జరగాల్సిన బహిరంగ చర్చలో చేర్చాలని ఆయన సూచించారు.

ప్రాజెక్టుల పేరిట తెలంగాణ సంపద దోపిడీ: కేటీఆర్



హైదరాబాద్, నవంబర్ 1 (వుదయం) :

కొడంగల్‌నారాయణపేటమక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్ల వ్యవహారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సొంత కంపెనీకి అనుచిత ప్రయోజనాలు కల్పించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ పథకం టెండర్లలో మంత్రి కంపెనీ పాల్గొనగా, ఇతర సంస్థలను నామమాత్రపు పోటీదారులుగా నిలిపారని విమర్శించారు. సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన ఆయన, ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా పెంచడంతోపాటు టెండర్ల ప్రక్రియను కూడా తమకు అనుకూలంగా మలుచుకున్నారని మండిపడ్డారు. 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉన్న కొడంగల్‌నారాయణపేటమక్తల్ ఎత్తిపోతల పథకం అంచనా వ్యయం ప్రస్తుతం రూ.6,825 కోట్లకు చేరిందని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులకు ఇప్పటివరకు చుక్క నీరు అందకపోయినా ప్రాజెక్టు వ్యయాన్ని దాదాపు ఐదు రెట్లు పెంచడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితులు నెలకొంటుంటే, ప్రాజెక్టుల పేరుతో తెలంగాణ సంపదను దోచుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని అసాధారణంగా పెంచుతూ, టెండర్ల ప్రక్రియలో పారదర్శకతకు తావులేకుండా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. తమకు అనుకూ

అయోధ్య పర్యటనతో

యూపీలో రాజకీయ వేడి

అయోధ్య: ఉత్తర్‌ప్రదేశ్ శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాలు కొత్త మలుపులు తిరుగుతున్నాయి. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ వచ్చే నెల 12న అయోధ్య రామమందిరాన్ని సందర్శించనుండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. 2024 జనవరిలో ఆలయ ప్రారంభోత్సవం జరిగిన తర్వాత ఆయన అయోధ్యకు వెళ్లడం ఇదే తొలిసారి కానుంది. ఈ విషయాన్ని సమాజ్‌వాదీ పార్టీ నేత, అయోధ్య మాజీ శాసనసభ్యుడు పవన్ పాండే వెల్లడించారు.

ఇంతే కదా...!







ప్రతి పేద కుటుంబానికి ఇల్లు

నందిగామలో మంత్రి పొంగులేటి ప్రకటన



ంగారెడ్డి జిల్లాలోని నందిగామ మండలంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి మంత్రి శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నందిగామ గ్రామంలో ఇద్దరు లబ్ధిదారుల గృహప్రవేశాల్లో పాల్గొని ఇళ్లను ప్రారంభించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మహిళా సమాఖ్య భవనం, అంగన్‌వాడీ భవనం, పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం, ఎంపీడీఓ కార్యాలయాలను ప్రారంభించారు. పీఎంశ్రీ పాఠశాల భవనం నిర్మాణానికి 2 కోట్ల వ్యయం అయ్యింది. నూతన తహసీల్దార్ కార్యాలయానికి శంకుస్థాపన చేసి, నందిగామలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. పాత జాతీయ రహదారి 7 నుంచి నర్సప్పగూడ వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. పేదల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సభలో తెలిపారు. హామీల మేరకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసాలో ఎకరాకు 12 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. సన్నధాన్యం రైతులకు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతగా మరో 2.5 లక్షల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. హైదరాబాద్‌కు లక్ష ఇళ్లు కేటాయించామని, మొత్తం 8 లక్షల ఇళ్ల నిర్మాణానికి సుమారు 40 వేల కోట్లు వెచ్చించనున్నామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి విడతలవారీగా ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో కులం, మతం, రాజకీయాలకు తావు ఉండదని మంత్రి చెప్పారు. నిర్మాణ సాయాన్ని నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. 'ఈ దీపావళి మా దీపావళి' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు గృహప్రవేశాలు, నూతన ఇళ్ల ఫొటోల అప్‌లోడ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 2,25,100 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. మహిళా సాధికారత కోసం స్వయం సహాయక సంఘాలకు సున్నా వడ్డీపై 73 వేల కోట్ల రుణాలు అందించామని మంత్రి తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. మొదటి విడతలో ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాల్లో సర్వే జరుగుతోందని, రాబోయే ఏడాదిన్నరలో 10,456 గ్రామాల్లో సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.

సీఎం కప్ కబడ్డీకి విక్రమ్ ఎంపిక

జిల్లా పరిషత్ పాఠశాల 9వ తరగతి విద్యార్థి



కోయిలకొండ:నవంబర్ 7, వుదయం

కోయిలకొండ: నవంబర్ 7న కోయిలకొండ మండలానికి చెందిన 9వ తరగతి విద్యార్థి విక్రమ్ రాష్ట్ర స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. గ్రామీణ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించగలరని విక్రమ్ ఎంపిక మరోసారి చూపించింది. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విక్రమ్ కబడ్డీలో ప్రతిభ, నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విషయాన్ని మండల విద్యాధికారి మినహాజ్ ఉద్దీన్ వెల్లడించారు. విక్రమ్ ఎంపికపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్, పీఈటీ మేఘులాల్, ఉపాధ్యాయ బృందం విక్రమ్‌ను అభినందించి ఘనంగా సత్కరించింది. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే ఉన్నత విజయాలు సాధించవచ్చని వారు పేర్కొన్నారు. క్రీడా సాధనకు విద్యా ప్రస్థానంతో సమానంగా ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విక్రమ్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి పాఠశాలకు, కోయిలకొండ మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విక్రమ్ ఎంపిక ప్రోత్సాహకంగా నిలిచింది. విక్రమ్ సాధించిన విజయంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అతడికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీల్లో విక్రమ్ పాఠశాల తరపున పాల్గొననున్నాడు. మినహాజ్ ఉద్దీన్ వెల్లడించిన ఎంపిక వివరాలతో విక్రమ్ తదుపరి స్థాయి పోటీలకు సిద్ధమవుతున్నాడు. ఉపాధ్యాయుల అభినందనలు, సహచర విద్యార్థుల శుభాకాంక్షల మధ్య అతడి కబడ్డీ ప్రతిభకు పాఠశాలలో గుర్తింపు లభించింది.

చర్లపల్లిలో పేదలకు కిట్ల పంపిణీ

కాప్రా (వుదయం ప్రతినిధి)
నవంబర్ 7, మేడ్చల్ జిల్లా

ఒక్కో కిట్ విలువ రూ. 1,500



చర్లపల్లిలో నవంబర్ 7న ముకుల్ మాధవ్ ఫౌండేషన్, ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత రేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చర్లపల్లి భవ్య సేల్స్ కార్పొరేషన్ ఎండీ ఎన్. భసంత్ గుప్తాతో కలిసి అర్హులైన పేద కుటుంబాలకు కిట్లు అందించారు. నమోదు చేసుకున్న అర్హులైన కుటుంబాలకు నిత్యావసర సరుకులతో కూడిన రేషన్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఒక్కో కిట్ విలువ రూ.1,500గా ఉంది. సమాజ సేవే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలకు నేరుగా సాయం అందింది. ముకుల్ మాధవ్ ఫౌండేషన్, ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ సంయుక్తంగా దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లోని 22 ప్రాంతాలలో మొత్తం 11,295 రేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నాయని భసంత్ గుప్తా తెలిపారు. దీపావళికి ముందు చేపట్టిన ఈ కార్యక్రమం లక్షకు పైగా పేద ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందని చెప్పారు. ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ముకుల్ మాధవ్ ఫౌండేషన్ సమాజం పట్ల బాధ్యతతో చేపట్టిన సేవను అభినందిస్తున్నానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. పేదలకు నిత్యావసర సరుకులు అందించడం సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ముకుల్ మాధవ్ ఫౌండేషన్ 1999 నుంచి ఆరోగ్యం, విద్య తదితర రంగాల్లో సేవలందిస్తూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోంది. చర్లపల్లి ప్రాంతంలో ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ పూణే, హైదరాబాద్ బృంద సభ్యులు, స్థానిక డిస్ట్రిబ్యూటర్ నల్లపాటి భసంత్ గుప్తా ఆధ్వర్యంలో పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శ్రీనివాస్ రెడ్డి, చర్లపల్లి బీఆర్ఎస్ నాయకులు మహేష్, నాగారం బాబు, జీఎం జీఎల్వీ బాబు పాల్గొన్నారు. చర్లపల్లి అసోసియేషన్ మాజీ చైర్మన్ రోషిరెడ్డి, దస్తగిరి రెడ్డి, ప్రసాద్ తదితరులు కూడా హాజరయ్యారు. చర్లపల్లిలో జరిగిన పంపిణీ కార్యక్రమం ద్వారా నమోదు చేసుకున్న అర్హులైన పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందాయి. ఫౌండేషన్, ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ దేశవ్యాప్తంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ఈ పంపిణీ జరిగింది.

జడ్జిగా ఎంపికపై లక్ష్మీ ప్రసాద్‌ను అంజయ్య యాదవ్ కలిశారు

షాద్‌నగర్‌లోని నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు



షాద్‌నగర్‌కు చెందిన ఆగిరు లక్ష్మి ప్రసాద్ నూతనంగా న్యాయమూర్తిగా ఎంపిక కావడంతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ శనివారం ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపికపై అంజయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. అంజయ్య యాదవ్ లక్ష్మీ ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టే క్రమంలో ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నటరాజన్, కౌన్సిలర్ ఎస్పీ శివ పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్లు వెంకట్రాంరెడ్డి, నందకిషోర్ కూడా హాజరయ్యారు. నాయకులు చీపిరి రవి యాదవ్, జమాల్ ఖాన్, శివాజీ నాయక్, సాయి యాదవ్, వెంకటేష్ గుప్తా తదితరులు లక్ష్మీ ప్రసాద్‌ను అభినందించిన వారిలో ఉన్నారు. న్యాయమూర్తిగా ఎంపికైన లక్ష్మీ ప్రసాద్‌ను కలసి అంజయ్య యాదవ్ అభినందనలు తెలిపిన కార్యక్రమం శనివారం ఆయన నివాసంలో జరిగింది. 15:03 గంటలకు, 7/11/2026 తేదీ సూచనతో సమాచారం అందింది.

తాగునీటి సమస్యకు మోటారు పరిష్కారం

కుమార్ నాయక్ చేతుల మీదుగా



బాలానగర్. నవంబర్ 7, వుదయం బాలానగర్ మండల పరిధిలోని పలుగు మీది తండాలో తాగునీటి సమస్యకు కొత్త బోరు మోటారుతో పరిష్కారం లభించింది. గత కొన్ని రోజులుగా మంచినీటి సరఫరా సక్రమంగా లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నవంబర్ 7న ఏర్పాటు చేసిన కొత్త మోటారును గ్రామ సర్పంచ్ కుమార్ నాయక్ ప్రారంభించారు. తండాలో నిత్యావసరాలకు సరిపడా నీరు అందకపోవడంతో ప్రజల ఇబ్బందులు మరింత పెరిగాయి. తాగునీటి కొరతను గుర్తించిన సర్పంచ్ కుమార్ నాయక్ తక్షణ చర్యలు చేపట్టారు. ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా కొత్త బోరు మోటారును ఏర్పాటు చేయించారు. కొత్త మోటారు అందుబాటులోకి రావడంతో తండాలో తాగునీటి సరఫరాకు మార్గం సుగమమైంది. ఇంతకుముందు సక్రమంగా నీరు అందక నిత్యావసరాల కోసం ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తాజా ఏర్పాటుతో స్థానికుల తాగునీటి కష్టాలు తొలగనున్నాయి. గ్రామ పంచాయతీ తాగునీటి సమస్యను ప్రజల కనీస అవసరాల్లో ముఖ్యమైనదిగా పరిగణించి చర్యలు తీసుకుంది. సమస్య పరిష్కారంపై తండావాసులు సంతోషం వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాల కల్పనకు పంచాయతీ తరఫున కృషి చేస్తామని సర్పంచ్ కుమార్ నాయక్ తెలిపారు. కొత్త బోరు మోటారు ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు. తండాకు అవసరమైన తాగునీటి సరఫరాను మెరుగుపరచడమే ఈ ఏర్పాటుకు ఉద్దేశంగా నిలిచింది. మోటారు పనిచేయడం ప్రారంభించడంతో నీటి సరఫరా పునరుద్ధరణకు అవకాశం ఏర్పడింది. పలుగు మీది తండాలో గత కొన్ని రోజులుగా కొనసాగిన సమస్యకు స్థానిక స్థాయిలోనే చర్య తీసుకున్నారు. సర్పంచ్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో మోటారు ఏర్పాటు చేయించి ప్రారంభించారు. దీంతో తండా ప్రజలకు తాగునీటి అందుబాటు మెరుగుపడనుంది. కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులు కొత్త మోటారు ఏర్పాటుపై సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి అవసరాన్ని ప్రాధాన్యంగా తీసుకున్న పంచాయతీ చర్యతో సరఫరా ఇబ్బందులు తగ్గే పరిస్థితి ఏర్పడింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఈ ఏర్పాటుకు సాక్ష్యమయ్యారు.

సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయం

స్థానికుల ఆందోళనలపై మంత్రి నిర్ణయం



షాద్‌నగర్ /సిద్ధాపూర్‌లో నవంబర్ 7 (వుదయం): రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలంలో నవంబర్ 7న పర్యటించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయబోమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజల ఇబ్బందులను ముఖ్యమంత్రి, మంత్రి దృష్టికి తీసుకెళ్లి యార్డు నిలిపివేయాలని కోరిన నేపథ్యంలో ఈ హామీ ఇచ్చారు. సిద్ధాపూర్ డంపింగ్ యార్డుపై జేఏసీ నేతలు పిసపాక ప్రభాకర్, అంబటి ప్రభాకర్, శేఖర్ రెడ్డి తదితరులు రాజకీయాలకు అతీతంగా మంత్రిని కలిసి సమస్యను వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థన, స్థానికుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్నామని పొంగులేటి తెలిపారు. మంత్రి ప్రకటనతో యార్డును వ్యతిరేకిస్తూ పోరాడుతున్న ప్రజలకు ఊరట లభించినట్లయింది. పేదలకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందించడంతో పాటు సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా కొనసాగించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు పూర్తిగా అనుకూలంగా లేకపోయినా పేదల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధితో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాల సమీకృత పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పేద పిల్లలకు విద్య అందించేందుకు ఈ పాఠశాలలను నిర్మిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆర్థిక సాయాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకున్నామని పొంగులేటి చెప్పారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో వరి సాగు చేయవద్దన్న పరిస్థితులకు భిన్నంగా తమ ప్రభుత్వం వరి సాగును ప్రోత్సహిస్తోందన్నారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని మంత్రి వివరించారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భూములకు ఆధార్ తరహా ప్రత్యేక గుర్తింపు కల్పించేందుకు భూధార్ విధానాన్ని తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని చెప్పారు.

రమేష్ గౌడ్ వద్ద గంజాయి పట్టివేత

విశేష విలేఖరి



శేర్లింగంపల్లిలో గంజాయి విక్రయాల సమాచారం అందడంతో డీటీఎఫ్ ఎక్సైజ్ బృందం దాడి చేసి దేవరాంపల్లి రమేష్ గౌడ్‌ను పట్టుకుంది. అతని వద్ద ఉన్న గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ అనంతయ్య తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడి వద్ద నుంచి 1.780 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విక్రయాల కోసం గంజాయి ఉంచినట్లు వచ్చిన సమాచారంతో ఈ చర్య చేపట్టారు. పట్టుబడిన దేవరాంపల్లి రమేష్ గౌడ్‌ను తదుపరి చర్యల కోసం శేర్లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించినట్లు అనంతయ్య వెల్లడించారు. గంజాయి స్వాధీనం, నిందితుడి అప్పగింతపై ఎక్సైజ్ అధికారులు కేసు ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

శ్రీగణేష్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు

తిరుమలగిరి మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు



హైదరాబాద్

నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే శ్రీగణేష్ పంపిణీ చేశారు. కంటోన్మెంట్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాల ద్వారా మంజూరైన చెక్కులు పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక అండగా నిలుస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకూడదనే లక్ష్యంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఈ పథకాలు వివాహ ఖర్చులకు భరోసా కల్పిస్తూ పేద కుటుంబాలకు సహాయం చేస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని శ్రీగణేష్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న ప్రజా సంక్షేమ నిర్ణయాలు పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తిరుమలగిరి ఎమ్మార్వో భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దీపక్ గంజాయి విక్రేతగా పట్టివేత

కుకట్పల్లి బాలాజీనగర్‌లో 25 ఏళ్ల దీపక్ వద్ద గంజాయి



బ్యూరో రిపోర్టర్ కుకట్పల్లి బాలాజీనగర్‌లో బైక్‌పై గంజాయి విక్రయిస్తున్న ఆలూరి దీపక్ (25)ను ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మంజు సిబ్బందితో కలిసి ఈ దాడి నిర్వహించారు. దీపక్ వద్ద 530 గ్రాముల గంజాయిని అధికారులు గుర్తించారు. విక్రయాల కోసం అతడు ద్విచక్రవాహనాన్ని ఉపయోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గంజాయితోపాటు ద్విచక్రవాహనాన్ని కూడా ఎక్సైజ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వస్తువులను కేసు తదుపరి ప్రక్రియ కోసం బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు. బాలాజీనగర్ ప్రాంతంలో గంజాయి విక్రయాలు సాగుతున్న సమాచారంతోనే ఈ చర్య చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. దాడిలో టాస్క్‌ఫోర్స్ బృందం, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. కుకట్పల్లి పరిధిలో జరిగిన ఈ పట్టివేతలో నిందితుడి వయసు 25 సంవత్సరాలుగా అధికారులు పేర్కొన్నారు. కేసులో స్వాధీనం చేసుకున్న 530 గ్రాముల గంజాయి, వాహనం బాలానగర్ స్టేషన్‌లో ఉన్నాయి.

జేసీబీ ఢీకొని 18 ఏళ్ల యువకుడు మృతి

నవాబుపేట, నవంబర్ 7: వుదయం నవాబుపేట మండల పరిధిలోని అమ్మాపూర్-మొరంబాయ్ రహదారిపై శుక్రవారం జరిగిన ప్రమాదంలో 18 ఏళ్ల యువకుడు మృతిచెందాడు. కొల్లూరుకు చెందిన వడ్ల అభిలాష్ ద్విచక్ర వాహనంపై నవాబుపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా జేసీబీని ఢీకొన్నాడు. అమ్మాపూర్ సమీపంలోని మొరంబాయ్ వద్ద ఈ ఢీకొన్న ఘటన జరిగింది. ప్రమాదంలో అభిలాష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. అధిక రక్తస్రావంతో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న స్థానికులు అభిలాష్‌ను జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే యువకుడు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వ్యక్తిగత పనుల కోసం నవాబుపేటకు వెళ్లి స్వగ్రామానికి తిరిగివస్తుండగా ప్రమాదం సంభవించింది. అభిలాష్ కుటుంబంపై ఈ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కుటుంబానికి అండగా ఉంటాడనుకున్న ఒక్కగానొక్క కుమారుడిని తల్లి కోల్పోయింది. ప్రమాద వార్తతో తల్లి గుండెలవిసేలా రోదించింది. అభిలాష్ తండ్రి 15 ఏళ్ల క్రితమే అనారోగ్యంతో మృతిచెందాడు.

అప్పటి నుంచి తల్లి, సోదరి, అభిలాష్ కలిసి కుటుంబాన్ని కొనసాగిస్తున్నారు. తండ్రి లేని కుటుంబానికి కుమారుడి మరణం మరో తీరని నష్టంగా మారింది. తల్లి ఆవేదనను చూసిన గ్రామస్తులు సైతం కన్నీటిపర్యంతమయ్యారు. కుటుంబానికి భరోసాగా నిలుస్తాడనుకున్న యువకుడు అకస్మాత్తుగా దూరమవడంతో కొల్లూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. జేసీబీని ఢీకొన్న ఘటనతో అమ్మాపూర్-మొరంబాయ్ రహదారిపై విషాదం నెలకొంది. 18 ఏళ్ల అభిలాష్ మృతితో కుటుంబం ఆధారాన్ని కోల్పోయింది.



కుత్బుల్లాపూర్‌లో డిటిఎఫ్ పట్టివేత

ఓజి కుష్‌తోపాటు ఎం డి ఎం ఏ స్వాధీనం



కుత్బుల్లాపూర్

డిటిఎఫ్ బృందం డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని కారులో పట్టుకుని, ఓజి కుష్, ఎం డి ఎం ఏ, ఎల్ఎస్‌డీ బ్లాస్ట్‌ను స్వాధీనం చేసుకుంది. కుష్ లోయ అనే వ్యక్తి కారులో మాదకద్రవ్యాల విక్రయాలు జరుపుతుండగా బృందం అతడిని అదుపులోకి తీసుకుంది. నిందితుడి వద్ద 58 గ్రాముల ఓజి కుష్, 0.95 గ్రాముల ఎం డి ఎం ఏ లభించాయి. అదనంగా 2 ఎల్ఎస్‌డీ బ్లాస్ట్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్‌తో పాటు కారును, సెల్‌ఫోన్లను కూడా డిటిఎఫ్ బృందం స్వాధీనం చేసుకుంది. విక్రయాలకు ఉపయోగించిన వాహనం, సంప్రదింపులకు ఉపయోగించినట్లు పేర్కొన్న ఫోన్లు ఇప్పుడు కేసులో కీలక వస్తువులుగా మారాయి. కుత్బుల్లాపూర్ పరిధిలో జరిగిన ఈ చర్యలో పలు రకాల మాదకద్రవ్యాలు ఒకే వ్యక్తి వద్ద లభించాయి. ఓజి కుష్, ఎం డి ఎం ఏ, ఎల్ఎస్‌డీ బ్లాస్ట్‌ను వేర్వేరుగా నమోదు చేసి స్వాధీనం చేసుకున్నారు. ఈఎస్ఆర్ ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడిని, స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు. కారుతోపాటు సెల్‌ఫోన్ల స్వాధీనం కూడా కేసు నమోదు ప్రక్రియలో భాగమైంది.

పాఠశాలలో రేవంత్ జన్మదిన వేడుకలు




షేర్‌లింగంపల్లి నవంబర్ 7: శేర్లింగంపల్లి చందానగర్ డివిజన్‌లోని శివాజీనగర్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ యువ నాయకుడు మిరియాల ప్రీతం భార్య యామినితో కలిసి హాజరయ్యారు. మిరియాల ప్రీతం మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ, బడుగు బలహీన వర్గాలకు అండగా సంక్షేమ పథకాలు అందిస్తున్న రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

ముఖ్యమంత్రి పేరుతో ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.


విద్యార్థులతో కలిసి మిరియాల ప్రీతం కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

దీపావళి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు టపాసులు, మిఠాయిలను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మిరియాల ప్రీతం ఆకాంక్షించారు. అలుపెరగకుండా శ్రమిస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

యామిని మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి, ఉన్నత విలువలతో ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరదేశీ నాయుడు, జమీర్, చింటూ, త్రిలోచ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, పద్మజ, అఖిల, అంగన్‌వాడీ కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.



గ్రేటర్ హైదరాబాద్



ముసాయిదా ఓటరు జాబితాలో పేరు లేని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం



రంగారెడ్డి జిల్లా 7(వుదయం): ఈ నెల 21వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేయాలి - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ) ప్రక్రియలో భాగంగాముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు తుది జాబితాలో పేరు చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.శనివారం ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన, డూప్లికేట్ (ASDD) కేటగిరీలలో గుర్తించబడి ముసాయిదా జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించాలని ఎన్నికల సంఘం నిర్ణయించిందన్నారు.

అర్హులైన ఓటర్ల జాబితాలను పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు ఎన్నికల సంఘం

వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్లను సంప్రదించి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి, వాటి సమర్పణ పై అవగాహన కల్పించాలన్నారు. అనుబంధంఎ, బి, సి ద్వారా అవసరమైన వివరాలు, ప్రకటన పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. సంబంధిత ఈఆర్ఓ, ఏఈఆర్ఓ, బీఎల్ఓలకు నేరుగా లేదా ఈసీఐ నెట్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఇప్పటికే అదే చిరునామాలో



నివసిస్తున్న వారు తగిన ప్రకటనతో పాటు ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాలని, రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారిన వారు పాత, కొత్త చిరునామాల వివరాలతో పాటు నివాస ధ్రువీకరణ పత్రాన్ని జతచేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో కొత్త ఓటరు నమోదుకు ఇప్పటికే ఫారం6 సమర్పించిన వారు తిరిగి ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పై విస్తృత ప్రచారం నిర్వహించి ఈ నెల 21వ తేదీలోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించేలా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు తుది జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు అభివృద్ధికి నోచుకోవడం లేదు

- ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి తీవ్ర ధ్వజం
- పటాన్ చెరులో అంజిరెడ్డి మార్నింగ్ వాక్ లో 4 గంటల పాటు అధికారులతో కలిసి పర్యటన
- దోషం చెరువు స్థలాన్ని కాపాడాలని హైడ్రా కమీషనర్ కు ఫోన్ వారంలోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు

పటాన్‌చెరు, నవంబర్ 7 వుదయం ..

రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన పారిశ్రామిక, రెవెన్యూ కేంద్రమైన పటాన్‌చెరు నేడు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచి, 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్న చందంగా తయారైందని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పటాన్‌చెరు పరిధిలో అధికారులతో కలిసి ఆయన మార్నింగ్ వాక్ నిర్వహించి, స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. దేశం నలుమూలల నుండి వచ్చి స్థిరపడిన లక్షలాది మంది ప్రజలతో మినీ ఇండియాగా పేరుగాంచిన ఈ ప్రాంతంలో, మౌలిక వసతులు కరువవ్వడంతో సామాన్య ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

దశాబ్దాలుగా ఈ ప్రాంతాన్ని పాలిస్తున్న నాయకులు పటాన్‌చెరును కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాత్రమే వాడుకుంటూ, ప్రజల నిజమైన సమస్యలను గాలికి వదిలేస్తున్నారని అంజిరెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడానికే సరిపోతోందని, ఇక్కడ నయా పైస పని కూడా జరగడం లేదని విమర్శించారు. ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉన్న ఈ ప్రాంతం



మరింత గొప్పగా, ఆదర్శవంతంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రధాన రహదారులు, కాలనీల్లోని అంతర్గత రోడ్లపై ఎక్కడికక్కడ చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగునీరు నిలవడం, నివాస ప్రాంతాలలో తాగునీరు సక్రమంగా రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీల్లోకి మురుగునీరు చేరి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నా అధికారుల్లో చలనం లేదని అన్నారు. పెరుగుతున్న జనాభాకు తగినట్లుగా వైద్య అవసరాలు తీర్చాల్సిన కొత్త దవాఖానను ప్రారంభించే తీరిక కూడా ఇక్కడి మంత్రికి లేదని విమర్శించారు.

ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో కనీస వసతులు, మరుగుదొడ్లు లేక పేద విద్యార్థుల చదువు ప్రమాదంలో పడింది. నేతాజీ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో సహాయకులు లేక పిల్లల సంరక్షణకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు తెలిపారు. అమీనాపూర్, బీరంగూడ పలు కాలనీల్లో రోడ్డు లైట్లు సరిగా



వెలగకపోవడంతో రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు ఒంటరిగా తిరగడానికి భయపడుతున్నారు. కొన్ని ఏరియాల్లో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జాకు గురవుతున్నా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపించారు.

సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి, కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా ఫీల్డ్ విజిట్లు చేసి నిజమైన ప్రజాధికారులుగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలి. ప్రజల ఇబ్బందికర పరిస్థితులపై సత్వరమే స్పందించి, నేడు స్థానికుల నుంచి వచ్చిన సమస్యలన్నింటినీ రాబోయే వారంలోగా పూర్తిగా పరిష్కరించాలి. ఎన్నికల వరకు మాత్రమే పార్టీలు, ఈ ప్రాంత బిడ్డగా పటాన్‌చెరు ప్రాంత సమగ్రాభివృద్ధి కోసం తన వంతు పూర్తి కృషి చేస్తాను ' అని అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నిందుతుల వివరాలను వెల్లడిస్తున్న దృశ్యం

బైక్ దొంగల ముఠా గుట్టురట్టు...

- నిందితుల అరెస్టు..
- రూ.3 లక్షల విలువైన ఆరు వాహనాలు స్వాధీనం..
- హ్యాండిల్ లాక్ వేయని వాహనాలే లక్ష్యంగా చోరీలు..

రామచంద్రపురం, నవంబరు 7(వుదయం)

ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను రామచంద్రపురం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3 లక్షల విలువైన ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ సీహెచ్.వై. శ్రీనివాస్‌కుమార్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హసన్‌నగర్, శివరాంపల్లి ప్రాంతాలకు చెందిన సర్ఫరాజ్ (25), మహమ్మద్ గౌస్ (20), సయ్యద్ ముస్తఫా (18) ఒకే కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇంటిముందర మరియు వివిధ ప్రాంతాల్లో హ్యాండిల్ లాక్ వేయకుండా వదిలేసిన ద్విచక్ర వాహనాలను గుర్తించి, మరో బైక్ సాయంతో లాక్కెళ్లేవారు. అనంతరం వాటిని నిర్మానుష్య ప్రాంతాల్లో దాచిపెట్టి విక్రయించేందుకు ప్రయత్నించేవారు. ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో రామచంద్రాపురం పోలీస్ స్టేషన్లో కేసు నంబరు 660/2026కింద కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు. రామచంద్రపురం క్రైమ్ టీమ్ ప్రత్యేక నిఘా పెట్టి నిందితులను పట్టుకున్నారు.చెడు అలవాట్లు, విలాసవంతమైన జీవనశైలికి డబ్బు సమకూర్చుకునేందుకే చోరీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న వాహనాలు రామచంద్రపురం, పటాన్‌చెరు, సంగారెడ్డి రూరల్, రాజేంద్రనగర్, ఆర్జీఐ విమానాశ్రయ పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన చోరీ కేసులకు సంబంధించినవిగా గుర్తించారు. అనంతరం పట్టుబడిన నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించనున్నట్లు తెలిపారు.

నిందితులను చాక చక్యంగా పట్టుకున్న ఇన్‌స్పెక్టర్ జి. లాలూ నాయక్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జె. శ్రీకర్‌బాబు, క్రైమ్ సిబ్బందిని అభినందించారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- * మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్

గుమ్మడిదల, నవంబర్ 7 (వుదయం):

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అధికారులకు సూచించారు. శనివారం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతో, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.



ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన వెంటనే ఎలాంటి జాప్యం లేకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం విక్రయ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న కొనుగోలు సదుపాయాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు సహకరించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, వార్డు కౌన్సిలర్లు మాధవి, రమేష్, గ్రామ రైతు సంఘం అధ్యక్షుడు సదానంద్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు నర్సింగ్ రావు, మహిపాల్ రెడ్డి, హుసేన్, శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, రైతు సంఘం నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

12, 15వ వార్డుల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల పరిశీలన

- పనుల నాణ్యతలో రాజీ పడొద్దు.. నిర్ణీత గడువులో పూర్తి చేయాలి: మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్

గుమ్మడిదల, నవంబర్ 7 (వుదయం):

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 12, 15వ వార్డుల్లో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీక్షించి, నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి వస్తే మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, వార్డుల్లో పారిశుధ్యం మరియు పరిసరాల పరిశుభ్రత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. పనులు జరుగుతున్న సమయంలో స్థానిక ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు కుమార్ గౌడ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, వార్డు కౌన్సిలర్లు ఆకుల మాధవి, కత్తుల రమేష్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాక..



- ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, తాండ్ర కాశ్నాథ్ రెడ్డి, తాండ్ర విశాలారెడ్డి
- తిమ్మాపూర్ వద్ద ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో స్వాగత కార్యక్రమం

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం షాద్‌నగర్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ముఖద్వారమైన తిమ్మాపూర్ వద్ద ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, నందిగామ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొని మంత్రికి స్వాగతం పలికారు. మంత్రి పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చాయి..

ముకుల్ మాధవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చర్లపల్లిలో ఉచిత రేషన్ కిట్ల పంపిణీ...

కాప్రా (వుదయం ప్రతినిధి) నవంబర్ 7, మేడ్చల్ జిల్లా

చర్లపల్లి లో సమాజ సేవే లక్ష్యంగా ముకుల్ మాధవ్ ఫౌండేషన్ (ఎంఎంఎఫ్), ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో చర్లపల్లిలో నిర్వహించిన భారీ ఉచిత రేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చర్లపల్లి భవ్య సేల్స్ కార్పొరేషన్ ఎండీ ఎన్.భసంత్ గుప్తాతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నమోదు చేసుకున్న అర్హులైన పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులతో కూడిన రేషన్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఒక్కో కిట్ విలువ రూ.1,500 కాగా, దేశవ్యాప్తంగా ముకుల్ మాధవ్ ఫౌండేషన్, ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ సంయుక్తంగా 18 రాష్ట్రాల్లోని 22 ప్రాంతాలలో మొత్తం 11,295 రేషన్ కిట్లను పంపిణీ చేస్తూ లక్షకు పైగా పేద ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా ఈ కార్యక్రమాన్ని దీపావళి పండుగ ముందు చేపట్టడం

ఆనందంగా ఉన్నదని బసంత్ గుప్తా అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరియు ముకుల్ మాధవ్ ఫౌండేషన్ సమాజం పట్ల బాధ్యతతో చేపట్టిన ఈ గొప్ప సేవా కార్యక్రమాన్ని మనస్పూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. పేద ప్రజలకు నిత్యావసర సరుకులు అందించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ముకుల్ మాధవ్ ఫౌండేషన్ 1999 నుంచి ఆరోగ్యం, విద్య తదితర రంగాల్లో విశేష సేవలందిస్తూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోంది.చర్లపల్లి ప్రాంతంలో ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ పూణే, హైదరాబాద్ బృంద సభ్యులు, స్థానిక డిస్ట్రిబ్యూటర్ నల్లపాటి బసంత్ గుప్తా ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శ్రీనివాస్ రెడ్డి, చర్లపల్లి బీఆర్ఎస్ నాయకులు మహేష్, నాగారం బాబు, జీఎం జీవీఎల్ బాబు, చర్లపల్లి అసోసియేషన్ మాజీ చైర్మన్ రోషిరెడ్డి, దస్తగిరి రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 – జీవించే హక్కు మరియు వ్యక్తిగత స్వేచ్ఛకు రాజ్యాంగ భరోసా

చారకొండ బాబు ఎన్ హెచ్ ఆర్ సి(ఎన్జీవో)
సి కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి

వ్యక్తిగత స్వేచ్ఛకు రాజ్యాంగ రక్షణ భారత రాజ్యాంగంలోని 21వ అధికరణం (ఆర్టికల్ 21) ప్రతి వ్యక్తికి అత్యంత ముఖ్యమైన ప్రాథమిక హక్కును కల్పిస్తుంది. మనిషి గౌరవంగా జీవించడానికి, స్వేచ్ఛగా ఉండడానికి, తన హక్కులను కాపాడుకోవడానికి ఈ అధికరణం ఎంతో కీలకమైనది. ఇది రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో భాగం - పార్ట్ IIIలో ఉంది.

1.ఆర్టికల్ 21 ఏం చెబుతుంది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం: చట్టం ద్వారా ఏర్పరచబడిన విధానాన్ని అనుసరించడం తప్ప, ఏ వ్యక్తి యొక్క జీవించే హక్కును లేదా వ్యక్తిగత స్వేచ్ఛను హరించరాదు. ఆంగ్లంలో దీని అర్థం ఏ వ్యక్తి ప్రాణాన్ని చట్ట విరుద్ధంగా హరించకూడదు. 3.గౌరవంగా జీవించే హక్కు ప్రతి వ్యక్తి ఆత్మగౌరవంతో జీవించాలి. 4.ఆరోగ్య హక్కు ప్రజలకు అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలి. 5.స్వచ్ఛమైన పర్యావరణ హక్కు కాలుష్యం లేని గాలి, స్వచ్ఛమైన నీరు పొందడం జీవించే హక్కులో భాగంగా గుర్తించబడింది. 6.గోప్యత హక్కు (రైట్ to ప్రైవసీ) ప్రతి వ్యక్తికి తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన గోప్యతను కాపాడుకునే హక్కు ఉంది. 7. వేగవంతమైన న్యాయం పొందే హక్కు కేసులను అనవసరంగా ఆలస్యం చేయకుండా విచారించాలి. 8. జీవనోపాధి హక్కు వ్యక్తి జీవనోపాధికి సంబంధించిన హక్కుకు కూడా రాజ్యాంగ రక్షణ ఉంది.3. ఆర్టికల్ 21ను ఉల్లంఘిస్తే ఏం చేయాలి?ఒక వ్యక్తి ప్రాథమిక హక్కుల కు భంగం కలిగితే న్యాయ పరంగా పరిష్కారం కోరవచ్చు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు. ఆర్టికల్ 226 హైకోర్టును ఆశ్రయించి రిట్



పిటిషన్ దాఖలు చేయవచ్చు. హైకోర్టు, సుప్రీం కోర్టులు తగిన సందర్భాల్లో పౌరుల హక్కులను పరిరక్షించడానికి ఆదేశాలు జారీ చేయగలవు.4. ఆర్టికల్ 21కు సంబంధించిన ముఖ్యమైన సుప్రీంకోర్టు తీర్పులు1. మేనకా గాంధీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 1978 ఈ తీర్పులో వ్యక్తిగత స్వేచ్ఛను హరించే చట్ట పరమైన విధానం న్యాయ బద్ధంగా, నిష్పక్షపాతంగా, సహేతుకంగా ఉండాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.2. జస్టిస్ కె.ఎస్. పుట్టస్వామి కేసు 2017 ప్రతి వ్యక్తికి వ్యక్తి గత గోప్యత హక్కు ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు గుర్తించింది.3. సెల్వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్ణాటక 2010 వ్యక్తి అనుమతి లేకుండా బలవంతంగా నార్కో అనాలిసిస్ వంటి పరీక్షలు నిర్వహించడం రాజ్యాంగ హక్కులకు విరుద్ధమని తీర్పునిచ్చింది.5. సాధారణ ప్రజలకు ఆర్టికల్ 21 ఎలా ఉపయోగపడుతుంది?కొన్ని ఉదాహరణలు చూద్దాం: సమస్య ఆర్టికల్ 21 కింద రక్షణ చట్టవిరుద్ధ నిర్బంధం వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కలుషితమైన తాగునీరు ఆరోగ్యకరమైన జీవనానికి రక్షణ తీవ్రమైన పర్యావరణ కాలుష్యంస్వచ్ఛమైన పర్యావరణ హక్కు వైద్య అత్యవసర పరిస్థితుల్లో నిర్లక్ష్యం జీవించే హక్కుకు సంబంధించిన రక్షణవ్యక్తిగత సమాచారాన్ని అనధికారికంగా బయట పెట్టడం గోప్యత హక్కువిచారణలో అనవసరమైన జాప్యం వేగవంతమైన న్యాయం పొందే హక్కు6. ఆర్టికల్ 21 - ప్రజలకుఎందుకు ముఖ్యం?ప్రభుత్వ అధికారులు, పోలీసు శాఖ, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రులు తదితర వ్యవస్థలు తమ విధులను నిర్వహించేటప్పుడు ప్రజల ప్రాథమిక హక్కులను గౌరవించాలి. ప్రజల ప్రాణాలకు, వ్యక్తిగత స్వేచ్ఛకు, గౌరవప్రదమైన జీవనానికి భంగం కలిగించే చర్యలు రాజ్యాంగపరమైన పరిశీలనకు లోబడి ఉంటాయి.7. ఆర్టికల్ 21 గురించి గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషంఆర్టికల్ 21 అనేది కేవలం ప్రాణాలను కాపాడే హక్కు మాత్రమే కాదు. ప్రతి వ్యక్తి గౌరవంగా, స్వేచ్ఛగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించడానికి కల్పించిన రాజ్యాంగ రక్షణ. ప్రతి భారతీయ పౌరుడు ఈ హక్కు గురించి తెలుసుకోవాలి. తన హక్కులకు భంగం కలిగినప్పుడు చట్టపరంగా న్యాయం పొందడానికి ప్రయత్నించాలి. మీకు ఉపయోగపడే మరో ముఖ్యమైన విషయంఆర్టికల్ 21తో పాటు ప్రజలకు, ముఖ్యంగా గ్రామస్థాయిలో ప్రభుత్వ

అధికారుల నుంచి న్యాయం పొందడానికి ఉపయోగపడే మరికొన్ని రాజ్యాంగ అధికరణాలు ఉన్నాయి.ఆర్టికల్ 14:సమానత్వపు హక్కు. ఆర్టికల్ 19: స్వేచ్ఛా హక్కులు. ఆర్టికల్ 21:జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ. ఆర్టికల్ 32: సుప్రీం కోర్టును ఆశ్రయించే హక్కు ఆర్టికల్ 226: హైకోర్టు రిట్ అధికారాలు. ఈ అధికరణాలను తెలుసుకోవడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ఉన్న చట్టపరమైన హక్కులపై అవగాహన పెరుగుతుంది.



నిరుపేదల ఇళ్లలో వెలుగులు నింపడమే లక్ష్యం

- ఇందిరమ్మ లబ్ధిదారులతో సంబరాలు

జిన్నారం నవంబర్7 (వుదయం)

సొంతింటి కల సాకారమవుతున్న వేళ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆనందంలో కాంగ్రెస్ శ్రేణులు భాగస్వాములయ్యాయి. జిన్నారం మున్సిపల్ కేంద్రంలో 18వ వార్డు కౌన్సిలర్ ఎర్రవల్లి దీనా ప్రవీణ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దీనా ప్రవీణ్ మాట్లాడుతూ..నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకరయ్య, గోకర వెంకటేష్, పల్నాటి భాస్కర్, యనగండ్ల నరేందర్, వడ్ల నరేష్, అనిల్, లాలు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లలో నామినేషన్లు వద్దు..

ఎన్నికలే ముద్దు



- రైతుల ఓటు హక్కును హరించొద్దు.. నామినేటెడ్ పాలకవర్గాలపై బీఆర్ఎస్ న్యాయపోరాటం: కౌన్సిలర్ దుద్దు ఆంజనేయులు యాదవ్

ఆమనగల్లు, నవంబర్ 7 (వుదయం):

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గాల ఎంపికలో నామినేటెడ్ విధానాన్ని తీసుకురావడం రైతుల ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగించడమేనని బీఆర్ఎస్ నాయకుడు, కౌన్సిలర్ దుద్దు ఆంజనేయులు యాదవ్ అన్నారు. రైతులు తమకు నచ్చిన నాయకులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల పాలకవర్గాలను ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం ఎప్పటి నుంచో కొనసాగుతున్న ప్రజాస్వామ్య సంప్రదాయమని, అలాంటి వ్యవస్థను పక్కనపెట్టి నామినేటెడ్ కమిటీలను ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు. పీఏసీఎస్‌లు రైతుల వ్యవసాయ అవసరాలకు కీలక కేంద్రాలుగా ఉన్నాయని, విత్తనాలు, ఎరువులు, పంట రుణాల పంపిణీలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. రైతులతో ప్రత్యక్ష సంబంధం ఉన్న ఈ సంస్థల నిర్వహణలో రైతులకే నిర్ణయాధికారం ఉండాలని స్పష్టం చేశారు. ఆరు నెలల తాత్కాలిక పాలన పేరుతో నామినేటెడ్ కమిటీలను ఏర్పాటు చేయడంపై ప్రశ్నలు లేవనెత్తారు. ఆరు నెలల తర్వాత ఎన్నికలు నిర్వహిస్తారా? లేక గడువును మరోసారి పొడిగిస్తారా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతుల అభిప్రాయాలకు, ఓటు హక్కుకు ప్రాధాన్యత ఇవ్వకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్ల సహకార వ్యవస్థపై ప్రభావం పడుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే నామినేటెడ్ విధానాన్ని ఉపసంహరించుకుని పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం కొనసాగించడంతో పాటు అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని దుద్దు ఆంజనేయులు యాదవ్ స్పష్టం చేశారు.



" కర్నాటకలోని పలు పెట్రోల్ బంకుల్లో విక్రయిస్తున్న పెట్రోల్‌లో 20 శాతం కంటె ఎక్కువగా ఇథనాల్ ఉన్నది. ఈ 20 కార్యక్రమం కాస్తా 420గా మారింది. ఇది ప్రజల కార్ల నుంచి పెట్రోల్ దొంగలించడమే. ప్రభుత్వ, ప్రైవేటు చమురు కంపెనీలు నిర్దేశించిన బ్లెండింగ్ పరిమితిని మించి ఇంధనాన్ని విక్రయిస్తున్నాయి. బెంగళూరు, కోలారు, చిక్కబళ్లాపుర, రామనగర, మంగళూరు, తుమకూరుతో సహా పలు ప్రాంతాల నుంచి సేకరించిన నమూనాలలో ఇథనాల్ గాఢతలు 31.2, 30.5 శాతంగా నమోదయ్యాయి.ప్రజలను తప్పుదోవ పట్టించే అసత్య ప్రచారం చేయొద్దు. "

- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత


వే'మన' పద్యం

ఒరుని చెరచెదమని యుల్లమందెంతురు

తమకు చేటెరుగని ధరణి నరులు

తమ్ము జెఱచువాడు దైవంబులేడొకో

విశ్వదాభిరామ వినురవేమ



సంపాదకీయం

కరవుపై తక్షణమే స్పందించాలి

తెలంగాణ రాష్ట్రం తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్నది. వర్షాలు ముఖం చాటేయడం, భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోవడం, ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోవడం రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టుతున్నాయి. నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, సింగూరు, నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్ వంటి ప్రధాన ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు క్షీణిస్తుండటం రానున్న వేసవిపై ఆందోళనలను పెంచుతున్నది. తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చడం ప్రభుత్వాలకు పెను సవాలుగా మారనున్నది. ఈ పరిస్థితుల్లో ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. రైతులు అందుబాటులో ఉన్న జలవనరులకు అనుగుణంగా తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని అధికారులు సూచిస్తున్నప్పటికీ, రైతులకు ప్రత్యామ్నాయ సాగుపై తగిన ప్రోత్సాహం, భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉన్నది.ప్రకృతి వైపరీత్యాలు అన్నదాతల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఒకవైపు తుఫానులు, అకాల వర్షాలు, వరదలు, ఈదురుగాలులు పంటలను నాశనం చేస్తుంటే, మరోవైపు వర్షాభావ పరిస్థితులు పంట పొలాల్లో నెర్రలు విచ్చుకునేలా చేస్తున్నాయి. నెలల తరబడి శ్రమించి, అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టిన రైతులకు చివరకు మిగిలేది నష్టాలే. నీటి కొరత కారణంగా ఖరీఫ్ సాగు విస్తీర్ణం 126.06 లక్షల ఎకరాలకు పడిపోవడం, వరి సాగు 18 శాతం తగ్గడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఇప్పటికే 12.5 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ కూలీల ఉపాధి దెబ్బతినడం, గ్రామీణ పేద కుటుంబాల ఆదాయాలు పడిపోవడం, పశుసంపదకు మేత, నీటి కొరత ఏర్పడటం వంటి పరిణామాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలహీనపరుస్తున్నాయి. వ్యవసాయ పనిముట్లు, నీటి పారుదల సదుపాయాలు, గ్రామీణ మౌలిక వసతులు దెబ్బతింటే రైతులు తిరిగి కోలుకోవడం మరింత కష్టమవుతుంది. అందువల్ల పంట నష్టపరిహారంతోనే ప్రభుత్వ బాధ్యత ముగిసిపోదు. సాగు చేయలేకపోయిన రైతులు, వ్యవసాయ కూలీలు, పశుపోషకులు, గ్రామీణ పేదలను కూడా ఆదుకునే సమగ్ర సహాయ ప్యాకేజీని ప్రకటించాలి.ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ముందస్తు కార్యాచరణ రూపొందించాలి. కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు నీటి నిర్వహణ, ప్రత్యామ్నాయ పంటలు, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

ముఖ్యంగా పత్తి దిగుబడులు గణనీయంగా తగ్గడం, వరి పంట పొట్ట దశలోనూ, కోత దశలోనూ ఎండిపోయి రైతులు నష్టపోవడం ఆందోళనకరం. పంట నష్టాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా, శాస్త్రీయంగా అంచనా వేయాలి. నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా పారదర్శక విధానాన్ని అమలు చేయాలి. పంట నష్టపరిహారం అందించడంలో ఎలాంటి జాప్యం చేయకూడదు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పశుగ్రాసం, సాగునీటి సదుపాయాలు కల్పించడంతోపాటు వ్యవసాయ రుణాల విషయంలోనూ ఉపశమన చర్యలు చేపట్టాలి.ప్రకృతి విపత్తులకు రాష్ట్రాల సరిహద్దులతో సంబంధం ఉండదు. ఒక ప్రాంతంలో సంభవించిన కరవు దేశ ఆహార భద్రతను, సరఫరా వ్యవస్థను, మార్కెట్ ధరలను ప్రభావితం చేస్తుంది. అందుకే విపత్తుల సమయంలో బాధిత రాష్ట్రాలను ఆదుకోవడం కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత. తెలంగాణ ప్రభుత్వం నష్టాలను ప్రాథమికంగా అంచనా వేసి రూ.20 వేల కోట్ల సహాయం కోరుతూ కేంద్రానికి నివేదిక పంపిన నేపథ్యంలో కేంద్రం తక్షణమే స్పందించాలి. క్షేత్రస్థాయి పరిశీలనలు, శాస్త్రీయ అంచనాలు అవసరమే అయినప్పటికీ, వాటి పేరుతో సహాయాన్ని నిరవధికంగా వాయిదా వేయడం సమర్థనీయం కాదు. రాజకీయాలకు అతీతంగా రైతుల కష్టాలను గుర్తించి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలి.కరవు సమయంలో ప్రజలను, ముఖ్యంగా రైతాంగాన్ని ఆదుకోవడం ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడిన అంశం కాదు. అది పాలకుల సామాజిక, రాజ్యాంగబద్ధ బాధ్యత. తాత్కాలిక ఉపశమన చర్యలతో రైతుల కష్టాలు పూర్తిగా తొలగిపోవు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే వ్యవసాయ వ్యవస్థను నిర్మించాలి. నీటి వనరుల సమర్థ నిర్వహణ, పంటల వైవిధ్యం, ఆధునిక సాగు పద్ధతులు, పంటల బీమా, సమర్థవంతమైన నష్టపరిహార విధానం ద్వారా రైతులకు దీర్ఘకాలిక భరోసా కల్పించాలి.

రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

దీపావళి... వెలిగే లోకమొకవైపు, చీకటి జీవితమొకవైపు!

దీపావళి పండుగ వచ్చిందంటే చాలు... పల్లె నుంచి పట్టణం వరకు ప్రతి వీధీ కొత్త శోభను సంతరించుకుంటుంది. ఇళ్ల ముంగిళ్లు రంగవల్లులతో కళకళలాడుతుంటే, గుమ్మాల ముందు ప్రమిదలు చీకటిని చీల్చుకుంటూ కాంతులను విరజిమ్ముతుంటాయి. ఆకాశం రంగురంగుల బాణసంచా వెలుగులతో కనువిందు చేస్తుంది. పిల్లల కేరింతలు, కొత్త బట్టల మురిపాలు, పిండివంటల ఘుమఘుమలు... ఇలా ప్రతి ఇంటా పండుగ సందడి వెల్లివిరుస్తుంది.

దీపావళి అంటే కేవలం దీపాల వరుస కాదు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక. శ్రీరాముడు రావణాసురుడిని సంహరించి అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భం, నరకాసుర సంహారం... ఇలా ఈ పండుగకు చారిత్రక, పౌరాణిక నేపథ్యాలున్నాయి. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని పొందడం, చెడును విడిచిపెట్టి మంచిని ఆచరించడం దీని అంతరార్థం.

అయితే కాలంతోపాటు పండుగను జరుపుకునే విధానంలోనూ మార్పులొచ్చాయి. ఒకప్పుడు కుటుంబమంతా కలిసి ప్రమిదలు వెలిగించి, ఆత్మీయులతో ఆనందాన్ని పంచుకునేవారు. ఇప్పుడు విద్యుద్దీపాల అలంకరణలు, ఖరీదైన బాణసంచా, ఆడంబరాలు పండుగలో భాగమయ్యాయి. సౌకర్యాలు పెరిగాయి. కానీ పండుగ అసలు స్ఫూర్తి ఎంత వరకు నిలిచిందనేది ఆలోచించాల్సిన విషయం.

వెలుగుల పండుగ... ఆడంబరాల ప్రదర్శనగా మారుతోందా?

దీపావళి వచ్చిందంటే ఎన్ని రకాల టపాసులు కొనాలి? ఎంత ఖరీదైన బాణసంచా కాల్చాలి? ఇతరుల కంటే తమ సంబరాలు ఎంత ప్రత్యేకంగా ఉండాలి? అనే ఆలోచనలు మొదలవుతున్నాయి. పండుగను ఎంత ఆనందంగా జరుపుకున్నామనే దానికంటే ఎంత ఘనంగా జరుపుకున్నామనే దానికే ప్రాధాన్యత పెరుగుతోంది.

క్షణకాలం మెరిసి మాయమయ్యే బాణసంచా కోసం వేల రూపాయలు ఖర్చు చేసే మనిషి, ఆ ధనంలో కొంత భాగాన్ని అవసరంలో ఉన్నవారి జీవితాల్లో వెలుగు నింపేందుకు ఎందుకు వెచ్చించలేకపోతున్నాడు? ఆకలితో ఉన్న చిన్నారి కడుపు నింపడంలోనూ పండుగ ఆనందం ఉందని ఎప్పుడు గుర్తిస్తాడు? పండుగ వైభవం ఖర్చు చేసిన డబ్బులో కాదు... పంచుకున్న ఆనందంలో ఉంటుంది.సంబరాల శబ్దంలో వినిపించని ప్రకృతి ఆర్తనాదం!పర్యావరణ పరిరక్షణ గురించి నేడు ఎంతో మాట్లాడుతున్నాం. వాయు, జల, శబ్ద కాలుష్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. కానీ దీపావళి వచ్చేసరికి ఆ బాధ్యతను ఎందుకు మరిచిపోతున్నాం? బాణసంచా నుంచి వెలువడే పొగ వాతావరణాన్ని కలుషితం చేస్తుంది. భారీ శబ్దాలు వృద్ధులు, చిన్నపిల్లలు, శ్వాసకోశ సమస్యలున్నవారికి ఇబ్బందులు కలిగిస్తాయి. అంతేకాదు, మన వినోదం కోసం పేల్చే టపాసులు మూగజీవాలకు భయాన్ని కలిగిస్తాయి. కుక్కలు, పిల్లులు, పక్షులు ఆ శబ్దాలకు భయపడి తలదాచుకునే చోటు కోసం పరుగులు తీస్తుంటాయి.ప్రకృతిలో మనిషి ఒక్కడే జీవి కాదు. ప్రతి ప్రాణికీ ఈ భూమిపై జీవించే హక్కు ఉంది. మన ఆనందం కోసం వాటి ప్రశాంతతను హరించే హక్కు మనకెక్కడిది? పర్యావరణ పరిరక్షణ అంటే చెట్లను నాటడమే కాదు, మనతోపాటు జీవించే ప్రతి ప్రాణి మనుగడను గౌరవించడం కూడా.

వెలుగుల మధ్య వెలగని జీవితాలు!

దీపావళి రోజున ప్రతి ఇల్లు వెలుగులతో నిండిపోవాలని కోరుకుంటాం. కానీ సమాజంలోని ప్రతి ఇంటికీ ఆ వెలుగులు చేరుతున్నాయా? ఒకచోట బాణసంచా కోసం వేల రూపాయలు ఖర్చవుతుంటే, మరోచోట పండుగ రోజున పిల్లలకు కడుపునిండా భోజనం పెట్ట



డమే సవాలుగా ఉంటుంది. ఒకరి ఇంట్లో పిండివంటల సందడి ఉంటే, మరొకరి ఇంట్లో పేదరికం కన్నీళ్లను మిగులుస్తుంది.

రోజువారీ కూలీ పనితో కుటుంబాన్ని పోషించే తల్లిదండ్రులకు పండుగ ఖర్చులు అదనపు భారంగా మారుతాయి. మన సంబరాలు సజావుగా సాగడానికి శ్రమించే పారిశుద్ధ్య కార్మికులు, విద్యుత్ సిబ్బంది, భద్రతా సిబ్బంది సేవలను కూడా గుర్తించాలి.

మట్టితో ప్రమిదలు తయారుచేసే కుమ్మరి జీవితాల్లోనూ దీపావళి వెలుగులు నింపాలి. మనం కొనుగోలు చేసే ప్రతి మట్టి ప్రమిద వెనుక ఒక శ్రమజీవి జీవనోపాధి ఉందని గుర్తించాలి. మన పిల్లలకు కొత్త బట్టలు కొంటున్నప్పుడు, అవసరంలో ఉన్న మరో చిన్నారి ముఖంలో చిరునవ్వు పూయించగలిగితే ఆ ఆనందానికి వెలకట్టలేం. మన గుమ్మం ముందు దీపాలు వెలిగించేటప్పుడు పక్కింటి గుమ్మంలో వెలుగు ఉందా లేదా అని కూడా చూడగలగాలి.

ప్రతి మనిషి అంతరంగంలో ఒక చీకటి ప్రపంచం!

సమాజంలోని చీకటి కోణాలే కాదు, ప్రతి మనిషి జీవితంలోనూ బయట ప్రపంచానికి కనిపించని మరో చీకటి ప్రపంచం ఉంటుంది. అదే అతని అంతరంగం.

నేటి మనిషి చదువు, ఉద్యోగం, సంపాదన, హోదా, కుటుంబ బాధ్యతల మధ్య పరుగులు తీస్తున్నాడు. సామాజిక మాధ్యమాల్లో చిరునవ్వులతో నిండిన చిత్రాలు కనిపిస్తాయి. పండుగ వేడుకల్లో ఆనందంగా గడిపే దృశ్యాలు కనిపిస్తాయి. కానీ వాటి వెనుక ఉన్న మనసుల పరిస్థితి మనకు తెలుసా?

ఒక చిరునవ్వు వెనుక కన్నీళ్లు దాగి ఉండవచ్చు. ఒక నిశ్శబ్దం వెనుక చెప్పుకోలేని బాధ ఉండవచ్చు. కుటుంబ సభ్యుల మధ్య ఉన్న వ్యక్తికీ ఒంటరితనం వెంటాడవచ్చు. ఆత్మీయులను కోల్పోయినవారు జ్ఞాపకాలతో జీవిస్తుండవచ్చు. తమ బాధను ఎవరికీ చెప్పుకోలేక నవ్వుల ముసుగులో జీవితాన్ని నెట్టుకొస్తున్నవారూ ఉంటారు.

ఇలాంటి జీవితాల మధ్య దీపావళి ఒక ప్రశ్నను మన ముందుంచుతుంది. బయట ప్రపంచాన్ని వెలిగించుకోవడానికి ఇంత ఆరాటపడుతున్న మనిషి, తన అంతరంగాన్ని వెలిగించుకోవడానికి ఎంత సమయం కేటాయిస్తున్నాడు? ఇంటి గోడలపై విద్యుద్దీపాలు మెరుస్తున్నా, మనసుల మధ్య చీకట్లు ఎందుకు తొలగడం లేదు? గుమ్మం ముందు ప్రమిదలు వెలుగుతున్నా, మనుషుల మధ్య అనుబంధాల జ్యోతి ఎందుకు మసకబారుతోంది?

ఇంటిని శుభ్రం చేసుకున్నంతగా మనసును శుభ్రం చేసుకుంటున్నామా?దీపావళికి ఇళ్లను శుభ్రం చేసుకుంటాం. పాత వస్తువులను తొలగించి, కొత్త వస్తువులతో అలంకరించుకుంటాం. మరి మనసుల్లో పేరుకుపోయిన అపార్థాలు, అసహనం, ద్వేషం, నిరాశలను తొలగించుకుంటున్నామా? ఎన్నాళ్లుగానో మాట్లాడుకోని బంధువులను పలకరిస్తున్నామా? మనస్పర్థలతో దూరమైన స్నేహితులను దగ్గర చేసుకుంటున్నామా?

మనిషికి ఎప్పుడూ పెద్ద బహుమతులే అవసరం లేదు. కష్టంలో ఉన్నప్పుడు ఒక చేయి అందిస్తే చాలు. తన బాధను వినే ఒక మనిషి ఉంటే చాలు. కొన్నిసార్లు ఒక చిన్న ఓదార్పు మాట వేలాది దీపాల కాంతికంటే ఎక్కువ ధైర్యాన్నిస్తుంది.

అందుకే ప్రమిదలతోపాటు మన సంబంధాల్లోనూ ఆప్యాయతను వెలిగించుకోవాలి. మన బాధలను గుర్తించడంతో పాటు ఇతరుల బాధలను అర్థం చేసుకోవాలి. ఎందుకంటే జీవితానికి అసలైన వెలుగు సంపదలోనో, ఆడంబరాల్లోనో కాదు...ప్రేమలో, అనుబంధాల్లో, ఆత్మీయతలో ఉంటుంది.

దీపం... ఒక చిన్న వెలుగు, ఒక గొప్ప జీవన సందేశం!

చీకటి ఎంత గాఢంగా ఉన్నా ఒక చిన్న దీపం వెలుగునివ్వగలదు. అలాగే సమాజంలో సమస్యలున్నాయని బాధపడటమే కాకుండా, వాటి పరిష్కారంలో మన వంతు పాత్ర పోషించాలి. పేదలకు సహాయం చేయాలి. ఒంటరితనంతో బాధపడేవారికి తోడుగా నిలవాలి. ప్రకృతికి హాని కలిగించే అలవాట్లను తగ్గించుకోవాలి.దీపావళి ప్రమిదలోని నూనె మన సహనానికి, వత్తి మన సంకల్పానికి, జ్యోతి మన ఆలోచనలకు ప్రతీకలుగా భావించవచ్చు. ఆ జ్యోతి మనలోని మంచితనాన్ని మేల్కొలపాలి. మనిషిని మనిషికి దగ్గర చేయాలి. మానవత్వపు పరిమళాన్ని సమాజమంతా వ్యాపింపజేయాలి.వెలుగు అనేది ఎప్పుడూ బయట నుంచే రావాల్సిన అవసరం లేదు. కొన్నిసార్లు మనలోనే వెలుగు ఉంటుంది. దాన్ని గుర్తించి మేల్కొలపాలి. మన జీవితంలో వెలుగు నింపుకోవడంతోపాటు మరొకరి జీవితానికీ వెలుగునివ్వగలగాలి.ఎందుకంటే... దీపావళి అంటే ఇళ్లను వెలిగించే పండుగ మాత్రమే కాదు, చీకటిలో ఉన్న జీవితాలను గుర్తించే సందర్భం కూడా. వెలుగుల పండుగ బయట ప్రపంచానికే పరిమితం కాకుండా, ప్రతి మనిషి అంతరంగంలోనూ మానవత్వపు జ్యోతిని వెలిగించినప్పుడే దీపావళి తన పరిపూర్ణతను సంతరించుకుంటుంది.



రామిశెట్టి కావ్య
9390721569

దేశ రాజకీయాల్లో అసలేం జరుగుతోంది?

మోదీ–శరద్ పవార్ పలకరింపుతో కొత్త రాజకీయ చర్చ.. తెర వెనుక వ్యూహాలేంటి?

ఎన్సీపీ విలీనం నుంచి ఇండియా కూటమి భవిష్యత్తు వరకు.. మారుతున్న సమీకరణాలు.. మిత్రులెవరు? ప్రత్యర్థులెవరు?



దేశ రాజకీయాలు ఇప్పుడు ఆసక్తికరమైన మలుపులో ఉన్నాయి. అధికారంలో ఉన్న బీజేపీ తన రాజకీయ ఆధిపత్యాన్ని మరింత విస్తరించుకునే ప్రయత్నం చేస్తుంటే.. ప్రతిపక్షాలు తమ ఉనికిని, ఐక్యతను కాపాడుకునేందుకు పోరాడుతున్నాయి. ఇలాంటి సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ, మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్ మధ్య చోటుచేసుకున్న పలకరింపు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది. పవార్ ఆరోగ్య పరిస్థితిని మోదీ ఫోన్ చేసి తెలుసుకోవడం సాధారణ మర్యాదగా కనిపించినా.. దాని చుట్టూ సాగుతున్న రాజకీయ చర్చలు మాత్రం అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఇది కేవలం వ్యక్తిగత పలకరింపేనా? లేక భవిష్యత్తులో రాజకీయ సమీకరణాలకు ఏదైనా సంకేతమా? దేశ రాజకీయాలను గమనిస్తున్న ప్రతి ఒక్కరిలోనూ ఇదే ఆసక్తి కనిపిస్తోంది.

పవార్‌తో మోదీ సాన్నిహిత్యం.. రాజకీయ ప్రాధాన్యత ఏమిటి? శరద్ పవార్ అంటే కేవలం మహారాష్ట్ర నాయకుడు మాత్రమే కాదు. దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న జాతీయ స్థాయి నేత. కాంగ్రెస్ రాజకీయాల నుంచి ప్రాంతీయ రాజకీయాల వరకు ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉంది. కేంద్ర రాజకీయాల్లోనూ, రాష్ట్ర రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. వివిధ పార్టీల నాయకులతో సంబంధాలు కొనసాగించగల సామర్థ్యం ఆయనకు ఉంది. అందుకే పవార్‌తో మోదీ మాట్లాడిన పరిణామం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. రాజకీయ ప్రత్యర్థుల మధ్య వ్యక్తిగత గౌరవం ఉండటం ప్రజాస్వామ్యానికి మంచిదే. ఒక నాయకుడు అనారోగ్యంతో ఉన్నప్పుడు మరో నాయకుడు పరామర్శించడం రాజకీయాలకు అతీతమైన మానవీయ విలువ. అయితే దేశ రాజకీయాల్లో ప్రతి పరిణామాన్ని రాజకీయ కోణంలోనూ విశ్లేషించడం సహజం. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పవార్‌తో మోదీ సంభాషణ, ఆయన కుమార్తె సుప్రియా సూలే ప్రస్తావన చర్చకు రావడం ఆసక్తిని పెంచింది. అయితే ఈ పలకరింపును రాజకీయ ఒప్పందంగా చిత్రీకరించడం సరైంది కాదు. అధికారికంగా ఎలాంటి రాజకీయ నిర్ణయం వెలువడలేదు.

ఎన్సీపీ చీలిక.. మహారాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం

మహారాష్ట్ర రాజకీయాలను పరిశీలిస్తే ఎన్సీపీ చీలిక ఒక కీలక మలుపు. ఒకప్పుడు శరద్ పవార్ నాయకత్వంలో బలంగా ఉన్న పార్టీ రెండు వర్గాలుగా విడిపోయింది. అజిత్ పవార్ వర్గం బీజేపీతో కలిసి అధికారంలోకి వెళ్లగా.. శరద్ పవార్ వర్గం ప్రతిపక్ష రాజకీయాల్లో కొనసాగింది. ఈ పరిణామం మహారాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీల భవిష్యత్తుపై చర్చకు దారితీసింది.

అజిత్ పవార్ మరణం తరువాత ఆయన వర్గం నాయకత్వం, పార్టీ భవిష్యత్తుపై కొత్త ప్రశ్నలు ఎదురవుతున్నాయి. రెండు ఎన్సీపీ వర్గాలు మళ్లీ కలుస్తాయా? కలిస్తే ఎవరి నాయకత్వంలో పనిచేస్తాయి? సుప్రియా సూలేకు ఎలాంటి పాత్ర ఉంటుంది? బీజేపీతో సంబంధాలు కొనసాగుతాయా? లేక కొత్త రాజకీయ దిశను ఎంచుకుంటారా? ఇవన్నీ మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక అంశాలు.

ఒక పార్టీ చీలినప్పుడు దాని ప్రభావం కేవలం నాయకులపైనే ఉండదు. కార్యకర్తలు, ఓటర్లు, స్థానిక నాయకత్వం, ఎన్నికల వ్యూహాలపై కూడా పడుతుంది. అందుకే ఎన్సీపీ రెండు వర్గాల మధ్య ఏకాభిప్రాయం ఏర్పడితే అది మహారాష్ట్ర రాజకీయాల్లో పెద్ద పరిణామమే అవుతుంది. అయితే విలీనం గురించి చర్చలు జరుగుతున్నాయనే వార్తలను తుది నిర్ణయంగా భావించకూడదు.

సుప్రియా సూలే భవిష్యత్తు.. కేంద్ర రాజకీయాల్లో కొత్త పాత్ర ఉంటుందా?

శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే ఇప్పటికే జాతీయ రాజకీయాల్లో గుర్తింపు పొందిన నాయకురాలు. పార్లమెంటులో వివిధ అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ రాజకీయంగా ప్రత్యేక స్థానం సంపాదించారు. ఆమె భవిష్యత్తు గురించి మోదీ సంభాషణలో ప్రస్తావన వచ్చినట్లు వార్తలు వెలువడటంతో అనేక ఊహాగానాలు మొదలయ్యాయి.

ఆమె కేంద్ర రాజకీయాల్లో కీలక బాధ్యతలు చేపడతారా? ఎన్సీపీ రెండు వర్గాల మధ్య సమన్వయానికి ప్రయత్నిస్తారా? ప్రతిపక్ష కూటమిలోనే కొనసాగుతారా? ఇవన్నీ భవిష్యత్తులో తేలాల్సిన అంశాలు. ఒక నాయకురాలి రాజకీయ భవిష్యత్తును ఒక ఫోన్ సంభాషణ ఆధారంగా నిర్ణయించడం తొందరపాటే. కానీ సుప్రియా సూలే వంటి నాయకురాలి పాత్ర మహారాష్ట్ర రాజకీయాల్లోనూ, జాతీయ రాజకీయాల్లోనూ ప్రాధాన్యత కలిగినదే.

బీజేపీ రాజకీయ వ్యూహం.. ఒక్క మహారాష్ట్రకే పరిమితమా?

దేశవ్యాప్తంగా బీజేపీ రాజకీయ వ్యూహాన్ని పరిశీలిస్తే ప్రాంతీయ పార్టీలతో సంబంధాలు, కొత్త మిత్రపక్షాల చేరిక, ఎన్నికల ముందు పొత్తులు, ఎన్నికల తరువాత ప్రభుత్వ ఏర్పాట్లు వంటి అంశాలు కీలకంగా కనిపిస్తాయి. బలమైన నాయకత్వం, ఎన్నికల యంత్రాంగం, సంస్థాగత నిర్మాణంతో పార్టీ తన రాజకీయ విస్తరణను కొనసాగిస్తోంది.

ప్రాంతీయ పార్టీల్లో ఏర్పడే విభేదాలు, నాయకత్వ పోటీలు, అంతర్గత అసంతృప్తి వంటి అంశాలు అధికార పార్టీకి రాజకీయ అవకాశాలను కల్పిస్తాయి. మహారాష్ట్రలో ఎన్సీపీ పరిణామాలు కూడా ఈ కోణంలోనే పరిశీలించాల్సిన అవసరం ఉంది. అయితే ప్రతి ప్రాంతీయ పార్టీ బీజేపీతో కలుస్తుందని భావించడం కూడా తప్పు. ప్రాంతీయ పార్టీలకు తమ రాష్ట్రాల రాజకీయ పరిస్థితులు, ఓటర్ల అభిప్రాయాలు, స్థానిక ప్రయోజనాలు ఉంటాయి.

బీజేపీకి ఎదురుగా నిలవాలంటే ప్రతిపక్షాలు కూడా అంతే పటిష్టమైన వ్యూహాన్ని రూపొందించాలి. కేవలం విమర్శలతో అధికార పార్టీని ఎదుర్కోవడం సాధ్యం కాదు. ప్రజలకు నమ్మకం కలిగించే ప్రత్యామ్నాయ విధానాలు, బలమైన నాయకత్వం, సమన్వయంతో కూడిన కార్యాచరణ అవసరం.

ఇండియా కూటమి.. ఐక్యత ఉందా? అంతర్గత విభేదాలున్నాయా?కేంద్రంలోని బీజేపీకి రాజకీయ ప్రత్యామ్నాయంగా ప్రతిపక్ష పార్టీలు ఇండియా కూటమిని ఏర్పాటు చేశాయి. కాంగ్రెస్‌తో పాటు ప్రాంతీయ పార్టీల నాయకులు ఇందులో భాగస్వాములయ్యారు. శరద్ పవార్ కూడా ఈ కూటమిలో కీలక పాత్ర పోషించారు. అయితే కూటమి ఏర్పడినంత సులభంగా దాన్ని కొనసాగించడం సాధ్యం కావడం లేదు.

రాష్ట్రాల వారీగా పార్టీల మధ్య విభేదాలు, నాయకత్వంపై స్పష్టత లేకపోవడం, సీట్ల పంపకాల సమస్యలు, వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలు కూటమిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఒక రాష్ట్రంలో మిత్రులుగా ఉన్న పార్టీలు మరో రాష్ట్రంలో ప్రత్యర్థులుగా పోటీ పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో జాతీయ స్థాయిలో ఐక్యతను కొనసాగించడం పెద్ద సవాలుగా మారింది.

బీజేపీని ఎదుర్కోవాలంటే కేవలం ఎన్నికల ముందు సమావేశాలు నిర్వహించడం సరిపోదు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయాలి. పార్లమెంటులో సమన్వయంతో వ్యవహరించాలి. దేశవ్యాప్తంగా ప్రజలకు అర్థమయ్యే ప్రత్యామ్నాయ రాజకీయ విధానాన్ని ముందుకు తీసుకురావాలి. లేకపోతే కూటమి పేరు మాత్రమే మిగిలి రాజకీయ బలం తగ్గిపోయే ప్రమాదం ఉంది.

కాంగ్రెస్ పాత్ర ఏమిటి?

దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ ఇప్పటికీ జాతీయ స్థాయిలో కీలకమైన ప్రతిపక్ష పార్టీ. అయితే గత ఎన్నికల అనుభవాలు, రాష్ట్రాల వారీగా ఎదురవుతున్న సవాళ్లు, ప్రాంతీయ పార్టీలతో సంబంధాలు పార్టీకి పరీక్షగా నిలుస్తున్నాయి. ప్రతిపక్ష కూటమిలో కాంగ్రెస్ నాయకత్వం వహిస్తున్నప్పటికీ మిత్రపక్షాల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కూడా ఉంది.

ప్రాంతీయ పార్టీలను కేవలం ఎన్నికల అవసరాల కోసం ఉపయోగించుకునే ధోరణి ఉంటే కూటమి బలపడదు. ప్రతి పార్టీకి తగిన గౌరవం, రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి. అదే సమయంలో జాతీయ స్థాయిలో ఒక ఉమ్మడి కార్యాచరణ ఉండాలి. కాంగ్రెస్ తన సంస్థాగత బలాన్ని పెంచుకోవడంతో పాటు ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటం చేయాలి.

ప్రాంతీయ పార్టీల భవిష్యత్తు.. స్వతంత్ర రాజకీయాలకు స్థానం ఉందా?దేశ రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీల పాత్రను తక్కువ అంచనా వేయలేం. రాష్ట్రాల హక్కులు, భాష, సంస్కృతి, స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలపై ప్రాంతీయ పార్టీలు కీలకంగా పనిచేస్తున్నాయి. అయితే జాతీయ రాజకీయాల్లో తమ స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే వాటికి బలమైన నాయకత్వం, స్పష్టమైన విధానం అవసరం.ఎన్సీపీ చీలిక ప్రాంతీయ పార్టీలకు ఒక హెచ్చరిక. వ్యక్తిగత ఆధిపత్య పోరు, కుటుంబ రాజకీయాలు, అధికార ఆశలు పార్టీ పునాదులను బలహీనపరచగలవు. కార్యకర్తల అభిప్రాయాలకు విలువ ఇవ్వకుండా నాయకుల మధ్య నిర్ణయాలు తీసుకుంటే పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది. పార్టీలు వ్యక్తుల చుట్టూ కాకుండా సిద్ధాంతాలు, ప్రజా సమస్యల చుట్టూ నిర్మాణం కావాలి.

రాజకీయాల్లో మిత్రులు మారుతున్నారు.. ప్రజల సమస్యలు మాత్రం మారడం లేదు!దేశ రాజకీయాల్లో ప్రస్తుతం ఎక్కువగా చర్చ జరుగుతున్న అంశాలు నాయకుల భేటీలు, పార్టీల విలీనాలు, పొత్తులు, అధికార మార్పులు. కానీ సామాన్యుడి జీవితంలో అసలు సమస్యలు అలాగే ఉన్నాయి. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోంది. రైతులు పెట్టుబడి ఖర్చులు, పంటల ధరలు, సాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. మధ్యతరగతి కుటుంబాలు ధరల పెరుగుదలతో సతమతమవుతున్నాయి. పేద కుటుంబాలకు నాణ్యమైన వైద్యం, విద్య అందుబాటులోకి రావాల్సి ఉంది.

ప్రతి ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రజలకు అనేక హామీలు ఇస్తాయి. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీల అమలుపై ప్రజలు ప్రశ్నించాల్సి వస్తోంది. ఈ పరిస్థితిలో రాజకీయ నాయకుల మధ్య ఎవరు ఎవరిని కలిశారన్న దానికంటే ప్రజల సమస్యలపై ఎవరు మాట్లాడుతున్నారు? ఎవరు పరిష్కార మార్గాలు చూపుతున్నారు? అన్నదే ముఖ్యమైన ప్రశ్న కావాలి.

ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు నిర్వహించడం కాదు. ప్రజల తరఫున ప్రశ్నించే వ్యవస్థ ఉండాలి. ప్రభుత్వ నిర్ణయాలపై చర్చ జరగాలి. ప్రతిపక్షానికి తగిన స్థానం ఉండాలి. మీడియా స్వతంత్రంగా పనిచేయాలి. ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండాలి. ఈ అంశాలు బలంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పటిష్టంగా ఉంటుంది.

రాజకీయ లెక్కలు ఒకవైపు.. దేశ ప్రయోజనాలు మరోవైపు!

మోదీ-శరద్ పవార్ మధ్య పలకరింపును ఒక రాజకీయ సంకేతంగా కొందరు చూస్తుంటే.. మరికొందరు దాన్ని సాధారణ మర్యాదగా భావిస్తున్నారు. వాస్తవం ఏమిటన్నది తదుపరి పరిణామాలే స్పష్టం చేయాలి. ఎన్సీపీ రెండు వర్గాలు విలీనమవుతాయా? సుప్రియా సూలే పాత్ర ఏమిటి? పవార్ ప్రతిపక్ష రాజకీయాల్లో కొనసాగుతారా? బీజేపీతో కొత్త రాజకీయ సంబంధాలు ఏర్పడతాయా? అన్న ప్రశ్నలకు ఇప్పుడే సమాధానం చెప్పలేం.

కానీ ఒక విషయం మాత్రం స్పష్టం. దేశ రాజకీయాల్లో ప్రతి పార్టీ తన భవిష్యత్తు కోసం లెక్కలు వేసుకుంటోంది. అధికార పక్షం తన బలాన్ని పెంచుకోవాలని చూస్తోంది. ప్రతిపక్షం తన ఉనికిని కాపాడుకోవాలని ప్రయత్నిస్తోంది. ప్రాంతీయ పార్టీలు తమ రాజకీయ స్థానాన్ని నిలబెట్టుకోవాలని చూస్తున్నాయి. ఈ పోటీలో ప్రజా ప్రయోజనాలు వెనుకబడకూడదు.

ప్రజలే రాజకీయాలకు కేంద్రబిందువు కావాలి!

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు ఉండరు. శాశ్వత శత్రువులు ఉండరు. అవసరాలు, పరిస్థితులు, ఎన్నికల లెక్కలను బట్టి పొత్తులు మారుతుంటాయి. కానీ ప్రజల ప్రయోజనాలు మాత్రం రాజకీయ అవసరాలకు బలి కాకూడదు. నాయకులు కలవడం తప్పు కాదు. పార్టీలు విలీనం కావడం తప్పు కాదు. కొత్త రాజకీయ సమీకరణాలు ఏర్పడటం కూడా తప్పు కాదు. అయితే ఆ నిర్ణయాల వెనుక ప్రజా ప్రయోజనం ఉండాలి.

మోదీ-శరద్ పవార్ పలకరింపు దేశ రాజకీయాల్లో మరోసారి చర్చకు దారితీసింది. కానీ దేశానికి కావాల్సింది నాయకుల మధ్య పలకరింపులకంటే ప్రజల సమస్యలపై బాధ్యతాయుతమైన స్పందన. అధికార పార్టీ పాలనకు జవాబు చెప్పాలి. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా ప్రశ్నించాలి. ప్రాంతీయ పార్టీలు తమ రాష్ట్రాల హక్కుల కోసం నిలబడాలి.

పార్టీలు ఎన్ని మారినా.. పొత్తులు ఎన్నిసార్లు మారినా.. ప్రజల బతుకులు మారకపోతే ఆ రాజకీయాలకు అర్థం ఏమిటి? అధికారమే లక్ష్యంగా సాగే రాజకీయాల నుంచి ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా సాగే రాజకీయాల వైపు దేశం అడుగులు వేయాలి. దేశ రాజకీయాల్లో అసలైన మార్పు రావాల్సింది ఇక్కడే.



ఎం రవీందర్
7901503777



జాతీయం-అంతర్జాతీయం



ఇరాన్ ఆర్థిక నెట్‌వర్క్‌పై అమెరికా ఆంక్షలు విధించింది

వాషింగ్టన్‌లో అమెరికా ప్రభుత్వం ఇరాన్‌కు సంబంధించిన ఆర్థిక నెట్‌వర్క్‌పై చర్యగా, కెనడాలో పనిచేస్తున్న ఎనిమిది మనీ సర్వీస్ సంస్థలపై ఆంక్షలు విధించింది. అదే సమయంలో ఇరాన్‌తో అమెరికా చర్చలు కొనసాగుతున్నాయని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం చెప్పారు. వైట్ హౌస్ నుంచి బయలుదేరే ముందు ట్రంప్ ఇరాన్‌తో ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ఇరాన్‌తో సైనిక పరిస్థితి అమెరికాకు అనుకూలంగా ఉందని, అమెరికా ఇరాన్‌ను ఓడించిందని, హోర్ముజ్ జలసంధి తెరుచుకుంటోందని ఆయన అన్నారు. దౌత్య సంబంధాలు కొనసాగుతున్నాయనే సంకేతాల మధ్య ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అమెరికా ఆర్థిక మంత్రిత్వ శాఖ 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' కింద ఆంక్షలను ప్రకటించింది. క్రిప్టోకరెన్సీ నెట్‌వర్క్‌ల ద్వారా ఇరాన్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీలకు ఆ సంస్థలు సహకరించాయని అమెరికా అధికారులు ఆరోపించారు. ఇరాన్ కరెన్సీ రియాల్‌ను ఇతర కరెన్సీలు, డిజిటల్ ఆస్తులుగా మార్చడంలోనూ అవి పాలుపంచుకున్నాయని పేర్కొన్నారు. ఆ సంస్థల్లో కొన్ని ఇరాన్ క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజీలు, డిజిటల్ వాలెట్ చిరునామాలతో సంబంధాలు కలిగి ఉన్నాయని అమెరికా ఆర్థిక శాఖ తెలిపింది. ఆ చిరునామాలు ఆంక్షలు ఎదుర్కొంటున్న సంస్థలు, ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌తో సంబంధం ఉన్నవిగా పేర్కొంది. కెనడా ఆర్థిక గూఢచర్య విభాగం ఫిన్‌ట్రాక్, అమెరికా ఫైనాన్షియల్ క్రైమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నెట్‌వర్క్, డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ సమన్వయంతో చర్య తీసుకున్నారు. ఇరాన్ ఆయుధ కార్యక్రమాలు, ప్రాంతీయ అనుబంధ సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న మార్గాలపై చర్య కొనసాగుతుందని విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ పిగాట్ చెప్పారు. ఆంక్షలు విధించిన సంస్థల్లో మిలియన్ ఎక్స్ఛేంజ్, అమీన్ ఎక్స్ఛేంజ్ పేరుతో పనిచేసే రెండు సంస్థలు, ఎన్ఐఏ నేషన్స్ కరెన్సీ, ఫరాహ్ ఎక్స్ఛేంజ్, సీసీసీ ఇంక్, బీ గెలాక్సీ ఇంక్, దర్విష్ ఎక్స్ఛేంజ్ ఉన్నాయి.

వైట్‌హౌస్‌లో భారతీయ ప్రవాసులతో ట్రంప్ దీపావళి జరుపుకున్నారు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం వైట్‌హౌస్‌లో భారతీయులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఓవల్ కార్యాలయంలో దీపాలు వెలిగించే కార్యక్రమంలోనూ ఆయన భాగమయ్యారు. అమెరికా అధ్యక్ష కార్యాలయంలో జరిగిన ఈ వేడుకకు భారతీయ ప్రవాస సమాజానికి చెందిన ప్రముఖులు హాజరయ్యారు. అమెరికాలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఎఫ్‌బీఐ డైరెక్టర్ కశ్ పటేల్, ప్రముఖ చెఫ్ వికాస్ ఖన్నా, వ్యాపారవేత్త విశాల్ గోండల్, ఐబీఎం సీఈఓ అరవింద్ కృష్ణా, అమెరికా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ డైరెక్టర్ జే భట్టాచార్య ఈ కార్యక్రమంలో ఉన్నారని పీటీఐ తెలిపింది. జీఓక్యూ వ్యవస్థాపకుడు విశాల్ గోండల్ ట్రంప్‌ను కలిసి దీపాలు వెలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం ఎక్స్‌లో చేసిన పోస్టులో ఆయన వైట్‌హౌస్ వేడుక వివరాలను పంచుకున్నారు. ట్రంప్‌కు హనుమాన్ చాలీసా ప్రతిని బహుమతిగా ఇచ్చినట్లు విశాల్ గోండల్ తెలిపారు. తులసీదాస్ రచించిన ఆ స్తోత్రాన్ని ధైర్యం, భక్తి, శక్తి కోసం కోట్లాది మంది పఠిస్తారని ఆయన పేర్కొన్నారు. విశాల్ గోండల్ తన పోస్టులో వేడుకను 'ఓవల్ కార్యాలయంలో వెలుగును పంచుకున్న క్షణం'గా అభివర్ణించారు. డొనాల్డ్ ట్రంప్‌తో దీపావళి జరుపుకోవడం గౌరవంగా ఉందని, హనుమాన్ చాలీసా అందించడం పట్ల గర్వంగా ఉందని రాశారు. దీపాలు వెలిగిన సమయంలో భారత్, అమెరికా మధ్య స్నేహం బలపడాలని, చీకటిపై వెలుగు విజయం సాధించాలని ప్రార్థించినట్లు విశాల్ గోండల్ చెప్పారు. అనంతరం 'జుగ్ జుగ్ జియో' అనే సంప్రదాయ ఆశీర్వచనాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. 'జుగ్ జుగ్ జియో' అంటే దీర్ఘకాలం జీవించాలనే ఆశీర్వాదమని విశాల్ గోండల్ వివరించారు. ప్రపంచవ్యాప్తంగా అందరికీ శాంతి, శ్రేయస్సు, మంచి ఆరోగ్యం, దీర్ఘాయువు కలగాలని కోరుతూ ఆ ఆశీర్వచనాన్ని అంకితం చేసినట్లు తెలిపారు.

బీజింగ్ షీ ట్రంప్ పుతిన్ భేటీపై చారిత్రక చర్చలు

షెన్‌జెన్ ఏపెక్ సదస్సు సందర్భంగా మూడు దేశాల అధినేతల భేటీపై బీజింగ్ సంప్రదింపులు

షెన్‌జెన్‌లో ఈ నెల జరగనున్న ఏపెక్ సదస్సు సందర్భంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల చారిత్రక భేటీపై చర్చిస్తున్నట్లు బీజింగ్ ప్రకటించింది. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ బీజింగ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు. సంబంధిత పక్షాలతో మూడు దేశాల అధినేతల సమావేశంపై చైనా సంప్రదింపులు జరుపుతోందని ఆమె చెప్పారు. సమావేశం ఇంకా ఖరారు కాలేదు. చైనా కార్యక్రమాన్ని రష్యా తనకు అనుకూలంగా మలచుకునే అవకాశం ఉందని స్టిమ్సన్ సెంటర్ చైనా కార్యక్రమం డైరెక్టర్ సన్ యున్ అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్ అంశంపై చైనా, అమెరికాలను మాస్కో వైఖరికి దగ్గర చేయడానికి శిఖరాగ్ర భేటీని రష్యా ఉపయోగించవచ్చని ఆమె అన్నారు. అయితే చర్చల్లో ఉక్రెయిన్‌ను ప్రస్తావించకుండా ఉండాలని ట్రంప్‌కు ఆయన సలహాదారులు సూచించినట్లు ఆసియా సొసైటీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ విశిష్ట సభ్యుడు, ఒబామా పాలనలో పనిచేసిన మాజీ ఉన్నతాధికారి డ్యానీ రస్సెల్ తెలిపారు. రష్యా దాడుల ముప్పు కొనసాగుతుండగానే ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ మిత్రదేశాలను వేగంగా కీవ్‌కు అమెరికా తయారీ పేట్రియాట్ వ్యవస్థ క్షిపణులు అందించాలని కోరారు. శనివారం రష్యా దాడిలో ఉక్రెయిన్ రాజధానిలోని నివాస భవనం దెబ్బతింది. కీవ్ మేయర్ విటాలి క్లిట్స్కో ప్రకారం ఈ దాడిలో భవనం దెబ్బతినగా, నగర సైనిక పరిపాలన ఇద్దరు గాయపడ్డారని, కిండర్‌గార్టెన్ ఉన్న భవనం కూడా దెబ్బతిందని తెలిపింది. శుక్రవారం రాత్రి ప్రసంగంలో జెలెన్‌స్కీ రష్యా కిలక మౌలిక వసతులపై కొత్త దాడులకు సిద్ధమవుతోందని హెచ్చరించారు. విద్యుత్ కేంద్రాలు, డ్నిప్రో నదిపై వంతెనలు, పౌర మౌలిక వసతులు లక్ష్యాలుగా ఉండవచ్చని తమకు సమాచారం ఉందన్నారు. ఉక్రెయిన్ సైన్యం రక్షణకు సిద్ధమవుతోందని, పరిస్థితి సులభంగా ఉండదని చెప్పారు. అలోంగ్తో పాటు ఇతర ఉక్రెయిన్ నగరాలు అనేక వారాలుగా దాదాపు నిరంతర దాడులను ఎదుర్కొంటున్నాయి. యుద్ధం ముగిసిన తర్వాత పశ్చిమ దేశాల భద్రతా సాయం ఎలా అమలవుతుందో స్పష్టమైన హామీలు కావాలని జెలెన్‌స్కీ చెప్పారు. బ్రస్సెల్స్‌లో మిత్రదేశాల రెండు రోజుల చర్చల అనంతరం గురువారం ఆలస్యంగా ప్రసారమైన ఇంటర్వ్యూలో ఆయన ఈ డిమాండ్ చేశారు. యుద్ధానంతర భద్రత, పునర్నిర్మాణంపై ఆ సమావేశాలు దృష్టి పెట్టాయి. రష్యా మళ్లీ దాడి చేస్తే ఎవరు, ఏ సాధనాలతో, ఎప్పుడు చర్య తీసుకుంటారో కాగితంపై స్పష్టంగా ఉండాలని జెలెన్‌స్కీ అన్నారు. ఉక్రెయిన్, రష్యా, అమెరికా ప్రతినిధుల మధ్య వచ్చే వారం అబూలో జరగనున్న త్రైపాక్షిక చర్చలకు ముందు జెలెన్‌స్కీ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఫిబ్రవరి తర్వాత జరగనున్న తొలి త్రైపాక్షిక శాంతి చర్చలుగా ఈ సమావేశాన్ని మూలం పేర్కొంది. ఉక్రెయిన్‌కు చెందిన ప్రైవేటు 1+1 టెలివిజన్ ప్రసారంలో జెలెన్‌స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు. సమావేశం భవిష్యత్ కార్యక్రమంగానే ఉంది; అది జరిగినట్లు మూలం ధృవీకరించలేదు. బ్రస్సెల్స్ సమావేశాల్లో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, యూరోపియన్ యూనియన్ అధికారులు పాల్గొన్నారు. అలోంగ్తో ప్రపంచ బ్యాంకు, అమెరికా పెట్టుబడి సంస్థ బ్లాక్‌రాక్ ప్రతినిధులతోనూ చర్చలు జరిగాయని ఉక్రెయిన్ ప్రధాన చర్చాకర్త రుస్తెమ్ ఉమెరోవ్ ఆన్‌లైన్ పోస్టులో తెలిపారు. రష్యా నుంచి ఉక్రెయిన్, మొత్తం యూరప్‌కు ఎదురవుతున్న ముప్పులు, వాటిని ఎదుర్కొనే సంయుక్త చర్యలను విడిగా చర్చించామని ఆయన పేర్కొన్నారు.

అణ్వాయుధాలతో అమెరికా దాడి ప్రపంచాన్ని తాకుతుంది

వైట్‌హౌస్ నుంచి తుది అణుదాడి ఆదేశం నిర్ధారణ కాలేదు



వాషింగ్టన్‌లో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలతో అణు దాడి ఆందోళనలు పెరిగాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై కఠిన ప్రకటనలు చేయడం, ప్రాంతంలో అమెరికా సైనిక చర్యలపై చర్చలు పరిస్థితిని మరింత సున్నితంగా మార్చాయి. ఇరాన్‌పై అణు దాడికి వైట్‌హౌస్ తుది ఆదేశం జారీ చేసినట్లు నిర్ధారణ కాలేదు. సాధ్యమైన సైనిక చర్యపై చర్చలను వాస్తవ ప్రభుత్వ నిర్ణయాలుగా పరిగణించకూడదని స్పష్టమవుతోంది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని జాతీయ హక్కు, భద్రతతో అనుసంధానిస్తుండగా, అణ్వాయుధాల అభివృద్ధికి అనుమతి ఇవ్వలేమని ట్రంప్ ప్రభుత్వం చెబుతోంది. ఈ విభేదంపై ఇరు దేశాల మధ్య చర్చలు, ఉద్రిక్తత కొనసాగుతున్నాయి. అమెరికా అణ్వాయుధాలు ఉపయోగిస్తే ప్రభావం ఇరాన్‌కే పరిమితం కాదనే ఆందోళన ప్రధానంగా ఉంది. భారీ ప్రాణనష్టం, పర్యావరణ విధ్వంసం, దీర్ఘకాల ఆరోగ్య సంక్షోభం తలెత్తవచ్చు. రేడియోధార్మిక వికిరణం బడీ దాటి రహతీ వరకు వ్యాపించే అవకాశం ఉంది. రష్యా, చైనా ప్రతిస్పందనలు ఆయుధ పోటీని మరింత పెంచవచ్చు. దాడి లక్ష్యం, సమయం, విధానంపై అధికారిక స్పష్టత లేదు. సిరాజ్, ఈఎంఎస్, 07 నవంబర్ 2026.

నెతన్యాహును తప్పించేందుకు ప్రతిపక్షం ఏకం

అమెరికా కాంగ్రెస్‌పై డెమోక్రాట్ల ఆధిపత్యం ఇజ్రాయెల్‌లో బెంజమిన్ నెతన్యాహును పదవి నుంచి తప్పించేందుకు విభజిత ప్రతిపక్షం ఏకమయ్యే అవకాశాన్ని పెంచవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్లతో నెతన్యాహు బలమైన అనుబంధం దీనికి ప్రధాన నేపథ్యంగా నిలిచింది. ఇజ్రాయెల్ ప్రతిపక్షంలోని అంతర్గత విభేదాలు లోతుగా ఉన్నాయి. అయితే నెతన్యాహును తప్పించాల్సిన అత్యవసరం పెరగడం వల్ల సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతిపక్ష వర్గాలు దగ్గరయ్యే అవకాశం ఉందని విశ్లేషణలు చెబుతున్నాయి. అమెరికా అందించే కీలక సైనిక, దౌత్య మద్దతు కారణంగా ద్వైపాక్షిక సంబంధాలను కొనసాగించడం ఇజ్రాయెల్ విదేశాంగ విధానానికి దశాబ్దాలుగా మూలస్తంభంగా ఉంది. రిపబ్లికన్లతో, ముఖ్యంగా ట్రంప్‌తో కలిసి నడవడం ద్వారా నెతన్యాహు ఆ సంప్రదాయాన్ని వదిలేశారని ప్రతిపక్షం విమర్శించింది. అమెరికా రాజకీయాల్లో ఎన్నికలు దీర్ఘకాలిక మార్పును సూచిస్తున్నాయని ఇజ్రాయెల్‌లోని రాజకీయ వర్గాలు అంచనా వేశాయి. ఆ మార్పు భవిష్యత్తులో ఏర్పడే ఏ ఇజ్రాయెల్ నాయకత్వానికైనా వాషింగ్టన్‌తో సంబంధాల నిర్వహణను మరింత క్లిష్టం చేయవచ్చని వారు పేర్కొన్నారు. నెతన్యాహు నిర్ణయం తొలుత తప్పుదోవ పట్టించిన చర్యగా మాత్రమే విమర్శించబడింది. వారం ముగిసే సమయానికి ప్రతిపక్ష నేతలు దాన్ని ఇజ్రాయెల్‌కు ప్రమాదకరమైన నిర్ణయంగా అభివర్ణించారు. డెమోక్రటిక్ పార్టీకి చెందిన కొత్తగా ఎన్నికైన చట్టసభ సభ్యులు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకులు కాదని ప్రముఖ ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్ అన్నారు. వారిలో ప్రధాన వ్యతిరేకత నెతన్యాహుపైనే ఉందని, ఆయనకు సంబంధించిన ప్రతిదీ వారికి విషపూరితంగా కనిపిస్తోందని తెలిపారు. అమెరికా తమను వదిలేసిందని నిందించడం సులభమైన మార్గమని లాపిడ్ హెచ్చరించారు. అలా భావిస్తే సంబంధాలను పునర్నిర్మించేందుకు ఇజ్రాయెల్ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.



ఇరాన్ అణు సమాచారంపై అమెరికా భారీ బహుమతి

న్యూస్ రిపోర్టర్ వాషింగ్టన్ ఇరాన్ అణు కార్యక్రమంపై సమాచారం అందించేవారికి 20 మిలియన్ డాలర్ల వరకు నగదు బహుమతి, అవసరమైతే తరలింపు సదుపాయం ఇస్తుందని అమెరికా సైన్యం శుక్రవారం తెలిపింది. ఇరాన్ యుద్ధాన్ని ముగించేందుకు ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించిన సమయంలో ఈ ప్రకటన వెలువడింది. బహుమతి ప్రతిపాదనను అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. అమెరికా విదేశాంగ శాఖకు చెందిన 'రివార్డ్స్ ఫర్ జస్టిస్' కార్యక్రమం ఈ మొత్తాన్ని అందిస్తోంది. ఇరాన్ అణు కేంద్రాలు, పరికరాలు, సంబంధిత సిబ్బంది, శాస్త్రవేత్తల గురించి సమాచారం ఇచ్చేవారు అర్హులని ప్రకటన పేర్కొంది. సమాచారదాతకు అవసరమైతే మరో ప్రాంతానికి తరలించే అవకాశం కూడా ఉందని తెలిపింది. అయితే 20 మిలియన్ డాలర్ల పూర్తి బహుమతి పొందేందుకు అవసరమైన సమాచార ప్రమాణాలను అధికారులు వివరించలేదు. విదేశాంగ శాఖ ప్రకారం, జాతీయ భద్రతకు సంబంధించిన సమాచారానికి నగదు బహుమతులు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని 1984లో ఏర్పాటు చేశారు. అమెరికా పౌరుల ప్రాణాలను రక్షించే సమాచారాన్ని ప్రోత్సహించడం దాని ఉద్దేశం. ఇరాన్ భద్రతా బాధ్యతలపై అంతర్జాతీయ అణు ఇంధన సంస్థతో సమ్మతంగా వ్యవహరించకపోవడం వల్ల కీలక భాగాల ఉత్పత్తి, నిల్వలపై సంస్థకు 'జ్ఞాన నిరంతరత' కోల్పోయిందని శాఖ తెలిపింది. సెంట్రిఫ్యూజ్‌ల వంటి భాగాలపై సమాచారం అస్పష్టంగా మారిందని దాని వివరణ సూచించింది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని అమెరికా దళాలు తీవ్రంగా దెబ్బతీశాయని ట్రంప్ పలుమార్లు అన్నారు. ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో శుక్రవారం రాత్రి మాట్లాడిన ఆయన, అమెరికా



ఇరాన్‌పై దాడి చేయకపోతే ఇజ్రాయెల్ ఈరోజు ఉండేది కాదని పేర్కొన్నారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉంటే వాటిని ఉపయోగించి మధ్యప్రాచ్యాన్ని పూర్తిగా నాశనం చేసేదని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలకు స్వతంత్ర నిర్ధారణను మూలం అందించలేదు. అదే సమయంలో, ఎనిమిది నెలల యుద్ధంతో ఇరాన్ ఆర్థిక వ్యవస్థ, సైనిక శక్తి తీవ్రంగా దెబ్బతిన్నాయని ట్రంప్ చెప్పారు. ఘర్షణను ముగించేందుకు ఇరాన్ ఒప్పందం కోరుకుంటోందని, అమెరికా దానితో ప్రస్తుతం చర్చలు జరుపుతోందని ఆయన తెలిపారు. పోరాటం మళ్లీ మొదలుకాకుండా మధ్యవర్తుల ద్వారా దౌత్య ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని కథనం పేర్కొంది. చర్చల ఫలితం లేదా ఒప్పందానికి సంబంధించిన వివరాలు వెల్లడించలేదు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ మంగళవారం తన ప్రభుత్వం సంభాషణ ద్వారా సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఇంకా ప్రయత్నిస్తోందని చెప్పారు. ఇరాన్ వైపు నుంచి వచ్చిన ఈ ప్రకటన, యుద్ధానికి ముగింపు పలికే దౌత్య ప్రయత్నాల మధ్య నమోదైంది. అయితే పోరాటం ముగిసిందని లేదా ఒప్పందం కుదిరిందని మూలం చెప్పలేదు. ఇరాన్ అణు కార్యక్రమంపై సమాచారం సేకరణకు అమెరికా ఇచ్చిన బహుమతి ప్రతిపాదన మాత్రం కొనసాగుతోంది. కేంద్ర ఇరాన్‌లోని 'పిక్కాక్స్ మౌంటెన్'ను అనుమానిత అణు స్థావరంగా ట్రంప్ ఈ వారం ప్రస్తావించారు. ఒకటి లేదా రెండు లక్ష్యాలను ఇంకా 'చూసుకోవాల్సి' ఉందని ఆయన అన్నారు. ఆ ప్రదేశం అణు స్థావరం కాదని టెహ్రాన్ ఖండిస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికా ప్రకటించిన పథకం, ఇరాన్ కేంద్రాలు, పరికరాలు, సంబంధిత సిబ్బందిపై సమాచారాన్ని కోరుతోంది; అర్హతకు సంబంధించిన నిర్దిష్ట ప్రమాణాలు మాత్రం ప్రకటించలేదు.

ట్రంప్ హత్య బెదిరింపు



వాషింగ్టన్‌లో వైట్‌హౌస్ సమీపంలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అమెరికా సీక్రెట్ సర్వీస్ అధికారులు అరెస్టు చేశారు. పలు తుపాకులు ఉన్న వాహనంలో పట్టుబడిన రోనీ యోర్డిక్స్ గ్వానిపా క్రినోస్‌పై కేసు నమోదైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను చంపాలని తన తలలోని స్వరాలు చెబుతున్నాయని అతడు అధికారులకు చెప్పినట్లు హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖ తెలిపింది. నవంబర్ 7, 2026 రాత్రి జరిగిన అరెస్టుకు ముందు అధికారులు పార్క్ చేసిన కారులో అనుమానాస్పదంగా ప్రవర్తిస్తున్న వ్యక్తిని గమనించారు. సీక్రెట్ సర్వీస్ సిబ్బంది అతడిని సంప్రదించిన తర్వాత ఈ చర్య చేపట్టారు. అమెరికా అధికారుల ప్రకారం, దేశ రాజధానికి వచ్చి రిపబ్లికన్ అధ్యక్షుడిని హత్య చేయాలని స్వరాలు ఆదేశిస్తున్నాయని క్రినోస్ వివరించాడు. అధికారులు వాహనం దొంగిలించబడినదిగా నమోదైందని గుర్తించారు. అందులో మూడు వేర్వేరు తుపాకులు, దజన్ల కొద్దీ తూటాలు ఉన్నట్లు తేలింది. నిందితుడిని అదుపులోకి తీసుకుని అభియోగాలు నమోదు చేసినట్లు సీక్రెట్ సర్వీస్ ప్రకటించింది. ట్రంప్ లేదా ఆయన కుటుంబ సభ్యుల ప్రాణాలను బెదిరించిన వ్యక్తులపై ట్రంప్ గత ఏడాది తిరిగి పదవిలోకి వచ్చినప్పటి నుంచి సీక్రెట్ సర్వీస్, ఇతర చట్ట అమలు సంస్థలు చేసిన అరెస్టుల పరంపరలో ఇది తాజా ఘటనగా అధికారులు పేర్కొన్నారు. క్రినోస్ వెనిజులా నుంచి వచ్చిన వలసదారుడని హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖ తెలిపింది. అతడు టెక్సాస్ మీదుగా మార్చి 2024లో అమెరికాలోకి ప్రవేశించాడని, ప్రస్తుతం దేశంలో అక్రమంగా ఉన్నాడని పేర్కొంది. ఫ్లోరిడాలోని ట్రంప్ రిసార్ట్ మార్‌ఎలాగో వద్ద ఆయుధంతో ఉన్న వ్యక్తిని కాల్చి చంపిన ఘటనపై వచ్చిన మరో సీక్రెట్ సర్వీస్ సమాచారాన్ని కూడా ప్రకటన ప్రస్తావించింది. మార్‌ఎలాగో ఆస్తి ఉత్తర ద్వారం వద్ద షాట్‌గన్‌లా కనిపించిన తుపాకి, ఇంధన డబ్బాతో ఒక వ్యక్తిని గమనించినట్లు ఆ సంస్థ తెలిపింది. క్రినోస్‌పై అభియోగాలు నమోదయ్యాయని, అతడు ప్రస్తుతం అమెరికాలోనే అదుపులో కొనసాగుతున్నాడని హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖ తెలిపింది. వైట్‌హౌస్ సమీపంలో తుపాకులు, తూటాలతో వాహనంలో పట్టుబడటం కేసులో ప్రధాన ఆధారంగా మారింది.

అమెరికా ఇరాన్ వాయురక్షణ ధ్వంసం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం ఇరాన్‌పై కొత్త పరిమిత సైనిక దాడులు జరిగినట్లు తెలిపారు. అమెరికా సైన్యం ఇరాన్ రూపొందించిన కొత్త వాయురక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని ధ్వంసం చేసిందని ఆయన చెప్పారు. ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్ చేరుకున్న తర్వాత ట్రంప్ విలేకరులతో ఈ వివరాలు వెల్లడించారు. ఇరాన్ స్వల్ప స్థాయిలో నిర్మించిన విమానవ్యతిరేక పరికరాన్ని అమెరికా సైన్యం సుమారు 15 నిమిషాల్లో నాశనం చేసిందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ చర్యను ఆయన చిన్నదిగా అభివర్ణించారు. ఇరాన్ ప్రభుత్వ మీడియా ప్రకారం, హోర్ముజ్ జలసంధిలోని కేశ్మ్ ద్వీపం సుజా ప్రాంతంలో రెండు పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్ రిపబ్లికన్ పార్టీ ఘోర [illegible] జరిగిన దాడులు ఆయన తొలి సైనిక చర్యగా నిలిచాయి. మంగళవారం జరిగిన ఎన్నికల్లో పార్టీకి ఎదురైన ఎదురుదెబ్బకు ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం, పెరుగుతున్న ఇంధన ధరలపై ఓటర్ల అసంతృప్తి కూడా కారణాలుగా భావిస్తున్నారు. ఎన్నికల పరాజయం తర్వాత ట్రంప్ ప్రకటనల్లో మార్పు కనిపించింది. ఒకసారి ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తామని హెచ్చరించిన ఆయన, మరోసారి యుద్ధం ముగింపుకు చేరువలో ఉందని సంకేతాలు ఇచ్చారు. సైనిక చర్యలతోపాటు యుద్ధాన్ని ముగించేందుకు దౌత్య ప్రయత్నాలు కూడా వేగం పుంజుకున్నాయి. ఈ తాత్కాలిక ఏర్పాటుకు తర్వాత అధికంగా శుద్ధి చేసిన యురేనియం నిల్వలు, అణు కార్యక్రమంలోని ఇతర అంశాలపై విస్తృత చర్చలు ప్రారంభం కావాల్సి [illegible] వివరాల ప్రకారం, ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికాతో విభేదాలు తొలగించేందుకు సమర్పించిన కొత్త ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. యుద్ధ నష్టాలకు పరిహారం, లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యతోపాటు ప్రాంతవ్యాప్తంగా ఘర్షణల ముగింపును కూడా ఇరాన్ డిమాండ్ చేస్తోంది. అయితే ట్రంప్ ప్రభుత్వంతో అణు చర్చలు ప్రారంభించేందుకు ఇరాన్ ప్రస్తుతం సిద్ధంగా లేదు. ఖతార్ మధ్యవర్తులు అమెరికా, ఇరాన్‌ల ముందు సంభావ్య తాత్కాలిక ఒప్పందాన్ని ఉంచారు. మొదటి రెండు రోజుల్లో విశ్వాస పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ప్రతిపాదించారు. రెండో రోజు హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్ అంగీకరించాలి. ఈ వ్యవహారంలో ఖతార్ ప్రధాన మధ్యవర్తిగా ఉంది.

వైల్స్ స్థానంలో మిల్లర్ బాధ్యతలు చేపట్టనున్నారు

రిపోర్టర్ డెస్క్ స్టీఫెన్ మిల్లర్ సోమవారం వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు కాంగ్రెస్‌పై నియంత్రణ కోల్పోయిన కొన్ని రోజులకే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ నియామకాన్ని శుక్రవారం ప్రకటించారు. వలసలపై ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన విస్తృత కఠిన చర్యలకు మిల్లర్ రూపకర్తగా, అధ్యక్షుడి అత్యంత వివాదాస్పద సహాయకుడిగా ఉన్నారు. ప్రస్తుత చీఫ్ ఆఫ్ స్టాఫ్ సుసీ వైల్స్‌ను పదవి నుంచి తొలగించిన విషయాన్ని కూడా ట్రంప్ ప్రకటన ధృవీకరించింది. ట్రంప్ సామాజిక మాధ్యమంలో 41 ఏళ్ల మిల్లర్‌ను తన అత్యంత విశ్వసనీయ సలహాదారుల్లో ఒకరిగా అభివర్ణించారు. మిల్లర్ రాజకీయంగా చాలా సమర్థుడని, మంచి వ్యక్తి అని అధ్యక్షుడు అన్నారు. ట్రంప్ వైట్‌హౌస్ నుంచి శుక్రవారం ఫ్లోరిడా పర్యటనకు బయలుదేరారు.



వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

ములుగు ఎకో టూరిజానికి ప్రణాళికలు

జయేష్ రంజన్‌తో నవంబర్ 07న ఉన్నత స్థాయి సమీక్ష



ములుగు, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి):

ములుగు జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సూచించారు. ప్రకృతి సంపదను కాపాడుతూ ఆదివాసీలకు స్థిరమైన జీవనోపాధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ దిశానిర్దేశం చేశారు. నవంబర్ 07న ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అటవీ, పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్‌తో కలిసి సీతక్క ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ములుగు జిల్లాలోని దట్టమైన అడవులు, కొండలు, జలపాతాలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయని సమావేశంలో పేర్కొన్నారు. అడవులకు విఘాతం కలగకుండా పర్యావరణ సమతుల్యతను పాటిస్తూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. సహజ వనరులను కాపాడుతూ పర్యాటక అవకాశాలను వినియోగించడమే ప్రణాళికల ప్రధాన దిశగా ఉండాలని సూచించారు. స్థానిక పర్యాటక అభివృద్ధిలో ఆదివాసీలను భాగస్వాములను చేయాలని సీతక్క అన్నారు. స్థానిక అటవీ ఉత్పత్తులు, సంప్రదాయ కళలు, ఆహార ఉత్పత్తులను టూరిజంతో అనుసంధానించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చని తెలిపారు. ఈ విధానం స్థానిక వనరులకు మార్కెట్ అవకాశాలను కల్పించేలా ఉండాలని సమావేశం దృష్టి సారించింది. ఏజెన్సీ గ్రామాలకు రహదారులు, తాగునీరు, విద్యుత్, వైద్యం, విద్య వంటి కనీస వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల పర్యాటక అభివృద్ధి స్థానిక ప్రజల జీవనోపాధితో అనుసంధానంగా సాగాలని ఆమె అన్నారు. అటవీ నిబంధనల కారణంగా అభివృద్ధి పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని సీతక్క ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అటవీ, పర్యావరణ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని జయేష్ రంజన్‌ను కోరారు. అనుమతుల జాప్యం ఏజెన్సీ ప్రాంతాల మౌలిక వసతుల పనులను ప్రభావితం చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్షలో ప్రకృతి పరిరక్షణ, ఆదివాసీల జీవనోపాధి, స్థానిక యువత ఉపాధి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. పర్యాటక అభివృద్ధి పేరుతో అడవులకు నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని, అదే సమయంలో స్థానిక వనరులు, కళలు, ఆహార ఉత్పత్తులకు పర్యాటక రంగంలో స్థానం కల్పించాలని సమావేశం నిర్ణయించింది.

కళాశాలలకు కలెక్టర్ ఆదేశం

నవంబర్ 7న వరంగల్‌లో సమీక్ష



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 7.

వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. నవంబర్ 7న కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా కాలేజియేట్ విద్యా అభివృద్ధి, సమీక్ష కమిటీ సమావేశంలో ఆమె కళాశాలల విద్యా ప్రగతి, పరీక్షా ఫలితాలు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులను సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు. పోటీ పరీక్షలకు మార్గదర్శకత్వం, క్యాంపస్ ప్లేస్‌మెంట్ల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించే చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది హాజరు శాతాన్ని పెంచేందుకు ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల పర్యవేక్షణను బలోపేతం చేసేందుకు వరంగల్ సీకేఎం, వర్ధన్నపేట, రంగసాయిపేట, నర్సంపేట కళాశాలలకు ప్రత్యేక అధికారులను నియమించాలని సత్య శారద సూచించారు. ప్రయోగశాలలు, అదనపు తరగతి గదులు, బాలికల వసతి గృహాలు, తాగునీరు, మరుగుదొడ్లు, భవనాల మరమ్మతుల పరిస్థితినీ సమావేశంలో పరిశీలించారు. జిగ్నాసా, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, ఎన్‌పీటీఈఎల్, స్వయం కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ మల్లం నవీన్, కళాశాలల ప్రిన్సిపాళ్లు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ భూసేకరణ వేగవంతం

రైల్వే భూసేకరణకు 6 ఎకరాలు



జనగామ, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి):

జనగామలో భూసేకరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. నవంబర్ 07న జిల్లా సమీకృత కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నీటిపారుదల, రైల్వే శాఖల భూసేకరణపై సమీక్ష నిర్వహించారు. అసైన్డ్ భూముల పరిశీలనలో అసైన్‌మెంట్ సర్టిఫికెట్, అసైన్‌మెంట్ ఫైల్, భూమి కేటాయించిన నాటి నమోదు ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే వాస్తవాలను నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు. ఆధారాల పరిశీలన లేకుండా భూములపై నిర్ణయం తీసుకోరాదని స్పష్టం చేశారు. రైల్వే శాఖకు సంబంధించిన సుమారు 6 ఎకరాల భూసేకరణ నోటిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. పరిహారం నిధుల జమ, రైతులకు చెల్లింపుల విషయంలో పారదర్శకత పాటించాలని, రికార్డుల నమోదులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ అంశాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా భూసేకరణ ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమీక్షలో నీటిపారుదల శాఖ ఎస్ఈ సీతారాం, ఎస్‌డీఈ పులిరాజు పాల్గొన్నారు. జనగామ, ఘన్‌పూర్ (స్టేషన్) ఆర్‌టీవోలు గోపీరామ్, కిరణ్ ప్రకాష్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. భూసేకరణలో నిబంధనల అమలు, ఆధారాల పరిశీలన, పరిహారం చెల్లింపులు, రికార్డుల నమోదు అంశాలను అధికారుల సమన్వయంతో చేపట్టాలని సమావేశంలో దిశానిర్దేశం చేశారు. రైల్వే భూములకు సంబంధించిన నోటిఫికేషన్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పెండింగ్ అంశాలపై ప్రాధాన్యత క్రమంలో చర్యలు పూర్తి చేసి నివేదికలు అందించాల్సి ఉంది.

లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి జరపనున్న మంత్రి పొంగులేటి

కామంచికల్, కోరట్లగూడెం, పాలేరులోని కార్యక్రమాలకు మంత్రి హాజరవుతారు



వుదయం బ్యూరో నవంబర్ 7

పేదల ఇళ్లలో దీపావళి వెలుగులు నింపేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో పండుగ జరుపుకోనున్నారు. 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాల్లో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొంటారు. లబ్ధిదారులతో కలిసి బాణాసంచా కాల్చి దీపావళి సంబరాలు నిర్వహించనున్నారు. మంత్రి పర్యటనలో భాగంగా ఉదయం 8:30 గంటలకు ఖమ్మం రూరల్ మండలం కామంచికల్‌లో కార్యక్రమం జరుగుతుంది. అనంతరం 9:30 గంటలకు నేలకొండపల్లి మండలం కోరట్లగూడెంలో మంత్రి హాజరవుతారు. కూసుమంచి మండలం పాలేరులో ఉదయం 10:30 గంటలకు మరో కార్యక్రమం ఉంటుంది. మూడు మండలాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మంత్రి మమేకమై వారి ఇళ్లలో దీపావళి వేడుకల్లో పాల్గొంటారు. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి నవంబర్ 7న ఈ పర్యటన వివరాలను ప్రకటించారు. పాలేరు నియోజకవర్గంలోని మూడు మండలాల్లో కార్యక్రమాలు షెడ్యూల్ చేశారు.

కలెక్టర్ రీ-సర్వే వేగం పెంచారు

మొత్తం 23 గ్రామాల్లో రీ –సర్వే కొనసాగుతోంది



మహబూబాబాద్, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లాలో భూముల రీసర్వేను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దిష్ట లక్ష్యంలోగా వేగంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 07న మహబూబాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రీసర్వే పురోగతిపై ఆమె సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులతో కలిసి జరిగిన సమావేశంలో సంబంధిత ప్రభుత్వ, లైసెన్స్డ్ సర్వేయర్లకు పనుల వేగంపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని 23 గ్రామాల్లో రీసర్వే కొనసాగుతోందని కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. రీసర్వే ప్రక్రియ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సాగాలని, నిర్ణయించిన లక్ష్యాన్ని చేరేలా సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మొదటి విడతలో మహబూబాబాద్, కురవి, బయ్యారం, గార్ల, డోర్నకల్, నెల్లికుదురు, తొర్రూరు, కేసముద్రం, గూడూరు, దంతాలపల్లి, పెద్దవంగర మండలాల పరిధిలోని 11 గ్రామాలు ఉన్నాయి. ఈ మండలాల్లో కొనసాగుతున్న భూముల పరిశీలన, కొలతలు, రికార్డుల సంబంధిత పనులను అధికారులు నిర్దేశిత సమయంలో పూర్తి చేయాల్సి ఉంది. రెండో విడతలో మొదటి విడత మండలాలతో పాటు మరిపెడ, ఇనుగుర్తి పరిధిలోని 12 గ్రామాలను చేర్చారు. రెండు విడతల్లోని క్షేత్రస్థాయి సర్వే పనుల పురోగతిని అధికారులు నిరంతరం పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ల్యాండ్ సర్వే ఇన్స్పెక్టర్ సురేందర్, సర్వేయర్ లక్ష్మణ్ తదితర అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ, లైసెన్స్డ్ సర్వేయర్లు నిబంధనలను పాటిస్తూ రీసర్వే పనులను వేగవంతం చేయాలని సమావేశంలో స్పష్టం చేశారు.

అర్హులందరికీ ఓటరు నమోదుకు మరో అవకాశం

నవంబర్ 21 వరకు అర్హులు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించాలి



సూర్యాపేట, నవంబర్ 07 వుదయం ప్రతినిధి సూర్యాపేటలో నవంబర్ 07 ఉదయం ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు దక్కేలా చూడడమే లక్ష్యమని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. నవంబర్ 21 వరకు అర్హులైన ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని ఆయన వెల్లడించారు. సర్ 2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సుదర్శన్ రెడ్డి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మరో ఏడు రాష్ట్రాల్లో సర్ 2026 ప్రక్రియలో భాగంగా ఫారాలు సమర్పించని అర్హులకు ఈ అవకాశం ఇచ్చిందని చెప్పారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐడీఓసీ నుంచి సమావేశంలో పాల్గొన్నారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ లేదా డబుల్ కారణాలతో ముసాయిదా జాబితాలో పేర్లు లేని అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఇప్పటికే ఫారం6 ద్వారా దరఖాస్తు చేసినవారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని అధికారి స్పష్టం చేశారు. ఒకే చిరునామాలో నివసిస్తున్నవారు డిక్లరేషన్, చిరునామా మారినవారు సంబంధిత ఆధారాలు సమర్పించాలి. అర్హులైన ఒక్క ఓటరు కూడా హక్కు కోల్పోకుండా విస్తృత ప్రచారం చేపట్టాలని సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటి విచారణ చేసి అర్హులను గుర్తించి ఫారాలు అందజేయాలని సూచించారు. ఫోన్ నంబర్లు, ఈమెయిల్ ఐడీలు అనుసంధానమైన ఓటర్లకు వాట్సాప్, ఈమెయిల్ ద్వారా కూడా ఫారాలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన, డబుల్ ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా కారణాలతో సహా జాబితాల రూపంలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ వివరాలను ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ, ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచాలని సూచించారు. ఓటర్లు తమ పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్ నుంచి ఫారాలు డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని తెలిపారు. ప్రక్రియలో ప్రత్యక్ష సహాయంతో పాటు ఆన్‌లైన్ మార్గాన్నీ ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచింది. ఫారం సమర్పించని అర్హులు నవంబర్ 21 గడువులోపు దరఖాస్తు చేయాలి. ఇప్పటికే ఫారం6 సమర్పించినవారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు.

దీపావళి తర్వాత పారా పది డిగ్రీలకు



జిల్లా ప్రతినిధి మధ్యప్రదేశ్‌లో దీపావళి తర్వాత చలి పెరగనుంది. భారత వాతావరణ విభాగం ప్రకారం, వచ్చే 4 రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రత 1 నుంచి 2 డిగ్రీల వరకు తగ్గుతుంది. పలు నగరాల్లో ఉష్ణోగ్రత 1011 డిగ్రీలకు చేరవచ్చు. ఇండోర్‌లో గత రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రత 12 డిగ్రీలుగా నమోదై రాష్ట్రంలోనే అత్యల్పంగా నిలిచింది. శహడోల్‌లోని కళ్యాణ్‌పూర్, దమోహ్‌లో 12.2 డిగ్రీలు నమోదయ్యాయి. భోపాల్‌పచ్మఢీలో 12.8 డిగ్రీలకు చేరింది. శనివారం రాష్ట్రంలో తుపాను, వర్షాల హెచ్చరిక లేదని వాతావరణ శాఖ తెలిపింది. రూప్‌చౌదస్ రోజున, అలాగే దీపావళి రోజైన 8 నవంబర్ కూడా వర్షం ఉండదని అంచనా. నవంబర్ రెండో వారం నుంచి చలి మరింత పెరగనుంది. గ్వాలియర్‌చంబల్ ప్రాంతంలో ఉత్తర గాలుల ప్రభావంతో ఉష్ణోగ్రతలు తగ్గనున్నాయి.

డాక్టర్ అప్పయ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు

నవంబర్ 7న పెద్దమ్మగడ్డ కేంద్రంలో తనిఖీ



హనుమకొండ సిటి, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి):

హనుమకొండలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య నవంబర్ 7న పెద్దమ్మగడ్డ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫార్మసీ స్టోర్, మందుల నిల్వలు, రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి, మందుల నిల్వలు, పంపిణీ వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని డాక్టర్ అప్పయ్య ఆదేశించారు. అర్హులైన బాలికలకు టీకాపై అవగాహన కల్పించి, అందరి భాగస్వామ్యంతో లక్ష్యాలను సాధించాలని చెప్పారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని అవుట్‌రీచ్ ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి, సంబంధిత రికార్డులను కూడా తనిఖీ చేశారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ రిజిస్టర్ల పరిశీలనలో భాగంగా బీపీ, షుగర్ వంటి అసంక్రమిత వ్యాధుల గుర్తింపు, పరీక్షలు, చికిత్సపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. క్యాన్సర్ నివారణకు ముందస్తు గుర్తింపు, క్రమబద్ధమైన ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్యకరమైన జీవనశైలి కీలకమని తెలిపారు.

రాహుల్ శర్మ శుభాకాంక్షలు తెలిపారు

కాలుష్య టపాసులకు దూరంగా ఉండాలని ప్రజలకు కలెక్టర్ సూచించారు



జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 07 (వుదయం జిల్లా ప్రతినిధి):

జయశంకర్ భూపాలపల్లిలో జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్ శర్మ నవంబర్ 7న దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ అని పేర్కొన్నారు. పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సూతన వెలుగులు నింపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రజలంతా దీపావళిని ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని అధిక శబ్దం, వాయు కాలుష్యానికి కారణమయ్యే టపాసులకు దూరంగా ఉండాలని రాహుల్ శర్మ కోరారు. పండుగ ఆనందం ప్రకృతి, ప్రజల ఆరోగ్యానికి ఇబ్బంది కలిగించకూడదని సూచించారు. చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు, పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని తెలిపారు. తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాలకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు.

బాలికల పాఠశాలను సరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు



యాదాద్రి భువనగిరి జిల్లా వుదయం ప్రతినిధి. 7 నవంబర్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, కళాశాలను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత 7 నవంబర్ రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో బాలికలకు కల్పించిన సౌకర్యాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు శాతంపై, వంటల నాణ్యతపై సరిత అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వసతుల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. మైనారిటీ విభాగానికి చెందిన ఈ పాఠశాల, కళాశాలలో బాలికల అవసరాలపై కూడా వివరాలు సేకరించారు. జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ సీ ఆర్ పాఠశాలకు సరిత వెళ్లినట్లు సమాచారం. యాదాద్రి భువనగిరి జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కమిటీ సభ్యుడు కొడారి వెంకటేష్ గతంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. విద్యార్థులు తమ సమస్యలను కమిషన్ సభ్యురాలికి లిఖితపూర్వకంగా వివరించినట్లు తెలిసింది. పాఠశాల నిర్వహణకు సంబంధించిన అంశాలతోపాటు, బాలికలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా వారు ఆ వివరాల్లో పేర్కొన్నట్లు సమాచారం. తనిఖీ సందర్భంగా సరిత విద్యార్థుల నుంచి నేరుగా వివరాలు తీసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల టీచర్ సువర్ణ, బీఆర్‌బీ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ దశరథ పాల్గొన్నారు. పాఠశాల సౌకర్యాలు, ఉపాధ్యాయుల హాజరు, వంటల నాణ్యతపై జరిగిన పరిశీలనలో సంబంధిత సిబ్బంది కూడా ఉన్నారు. జిల్లా వేదిక సభ్యుడు చేసిన ఫిర్యాదు నేపథ్యంలో కమిషన్ సభ్యురాలు పాఠశాలను సందర్శించినట్లు సమాచారం. ఫిర్యాదులో పేర్కొన్న సమస్యలపై విద్యార్థుల లిఖితపూర్వక వివరాలు, తనిఖీ సమయంలో సేకరించిన సమాచారం కలిసి పరిశీలనకు ఆధారమయ్యాయి. సౌకర్యాలు, విద్యార్థుల సమస్యలు, ఉపాధ్యాయుల హాజరు, వంటల నాణ్యత వంటి అంశాలు ఈ ఆకస్మిక తనిఖీలో ప్రధానంగా పరిశీలనకు వచ్చాయి.

సన్ షైన్‌లో దీపావళి వేడుకలు

విద్యార్థులకు పండుగ విశిష్టతను వివరించారు



చండూరు, నవంబర్ 7 (వుదయం): చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సన్ షైన్ పాఠశాలలో నవంబర్ 7న దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. ఉపాధ్యాయులు దివ్యదీపతోరణాల కాంతిని చూపిస్తూ దీపావళి పండుగ ప్రాముఖ్యత, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. పండుగ వెనుక ఉన్న పౌరాణిక విశేషాలను కూడా సమగ్రంగా తెలియజేశారు. దీపావళి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని కోడి వెంకన్న పేర్కొన్నారు. చీకటి నుంచి వెలుతురులోకి పయనించడమే జీవితం అని చెప్పారు. విద్యార్థులు అజ్ఞానమనే చీకట్లను పారద్రోలి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. పట్టుదలతో కింది స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపాల్ రవికాంత్, వైస్ ప్రిన్సిపాల్ వినయ్, తెలుగు ఉపాధ్యాయుడు రమేష్‌తో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు.

పద్మావతి క్షేత్రస్థాయి తనిఖీలకు ఆదేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవంబర్ 7న దీపావళి కోసం తాత్కాలిక బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తున్న ప్రకాశం స్టేడియంలో భద్రతా లోపాలపై జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి స్పందించారు. దుకాణాల నిర్మాణాలు, వాటి మధ్య ఉండాల్సిన దూరం, భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తామని ఆమె తెలిపారు. వుదయం ప్రచురించిన కథనంలో తాత్కాలిక దుకాణాల నిర్మాణాలు, భద్రతా ఏర్పాట్లలోని లోపాలను ప్రస్తావించారు. ఆ అంశాలపై స్పందించిన పద్మావతి, నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు జరిగేలా అధికారులు పరిశీలన చేయాలని స్పష్టం చేశారు. లైసెన్సులు జారీ చేసే ముందు దుకాణాల నిర్మాణాలు నిబంధనలకు సరిపోతున్నాయా, దుకాణాల మధ్య నిర్దిష్ట దూరం పాటిస్తున్నారా అనే విషయాలను అధికారులు తనిఖీ చేయాలి. అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు పూర్తిగా ఉన్నాయా అనే అంశాన్నీ పరిశీలించాలి. లోపాలు కనిపించిన దుకాణాలను ముందుగా నిబంధనలకు అనుగుణంగా సరిచేయించాల్సి ఉంటుంది. అన్ని భద్రతా ప్రమాణాలు పాటించిన తరువాతే వాటికి లైసెన్సులు జారీ చేయాలని కథనం పేర్కొంది. పర్యవేక్షణతో ఆగకుండా నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



దెస్మ్ ప్రతినిధి నాగిరెడ్డిపేటలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం మండల నూతన కమిటీని నవంబర్ 7న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా దేవయ్య, ఉపాధ్యక్షుడిగా రాందాస్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా లూనావత్ రమేష్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. మహిళా అధ్యక్షులుగా సురేఖ, నవ్య సాయిశ్రీ, కోశాధికారిగా రాకేష్ నాయక్, మహిళా కార్యదర్శిగా మాణిక్యమ్మ, కార్యదర్శులుగా నవీన్, లచ్చిరామ్ నాయక్, సంతోష్ ఎన్నికయ్యారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కనీరాం మెగావత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ప్రజలకు రెడ్‌క్రాస్ సేవలు మరింత చేరువ

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి) 7 నవంబర్ నిర్మల్ జిల్లాలో 7 నవంబర్ 2026న కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా నూతనంగా ఎంపికైన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులతో సమావేశమయ్యారు. రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సభ్యులు మానవతా దృక్పథంతో చురుకుగా పనిచేయాలని సూచించారు. రెడ్‌క్రాస్ ఆపదలో ఉన్నవారికి సహాయం చేసే మానవతా సంస్థగా పనిచేస్తోందని భవేష్ మిశ్రా తెలిపారు. సంస్థ లక్ష్యాలు, విధులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సభ్యులకు దిశానిర్దేశం చేశారు. రక్తదాన శిబిరాలను విస్తృతంగా నిర్వహించి, అత్యవసర సమయంలో రోగులకు సకాలంలో రక్తం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యువతను రక్తదానానికి ప్రోత్సహించడంతోపాటు కళాశాలలు, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు సభ్యులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని చెప్పారు. పేదలు, అనాథలు, వృద్ధులు, దివ్యాంగులకు సహాయం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. యువత, విద్యార్థుల భాగస్వామ్యంతో సేవా కార్యక్రమాలను విస్తరించాలని చెప్పారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల సహకారంతో కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలని తెలిపారు. నూతన సభ్యులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో రెడ్‌క్రాస్‌కు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.



చేపట్టాల్సిన కార్యక్రమాలకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, అమలును ఎప్పటికప్పుడు సమీక్షించాలని భవేష్ మిశ్రా సూచించారు. సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి ఎం. సత్యనారాయణ, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు గొజ్జ జనార్ధన్, వైస్ చైర్మన్ ఎం.సి. లింగన్న, ట్రెజరర్ అల్లాడి రవి పాల్గొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిర్మల్ జిల్లా శాఖకు శాశ్వత భవనం నిర్మించేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేసి కేటాయించాలని సభ్యులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

ఏఎస్‌డీడీ ఓటర్లకు మరో అవకాశం



కామారెడ్డి, నవంబర్ 7 (వుదయం ప్రతినిధి):

కామారెడ్డిలో ఏఎస్‌డీడీ జాబితాలోని అర్హులైన ఓటర్లు 2026 నవంబర్ 21లోగా గణన పత్రాలు సమర్పించాలి. తుది ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చుకునేందుకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని అడిషనల్ కలెక్టర్ విక్టర్ తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు జారీ చేసినా గైర్హాజరైనవారు, నివాసం మార్చుకున్నవారు, మరణించినవారు, ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో పేర్లు ఉన్నవారు, డూప్లికేట్ ఓటర్లుగా గుర్తించినవారి పేర్లు ముసాయిదా జాబితాలో లేవని అధికారులు తెలిపారు. సంబంధిత ఓటర్లు ముసాయిదా జాబితాలో తమ పేర్లను పరిశీలించుకోవాలి. పేర్లు లేకపోతే బూత్ స్థాయి అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు లేదా ఎన్నికల నమోదు అధికారులను సంప్రదించి అవసరమైన పత్రాలు సమర్పించాలి. అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు లభించేలా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విక్టర్ సూచించారు.

ధూత్ దివాలా తీర్పు



సీనియర్ ప్రతినిధి ముంబైలో మాజీ వీడియోకాన్ గ్రూప్ ప్రమోటర్ వేణుగోపాల్ ధూత్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) అధికారికంగా దివాలాదారుగా ప్రకటించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భాగస్వామ్య బ్యాంకులకు చెల్లించాల్సిన ₹12,668 కోట్లకు పైగా రుణాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైన నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడింది. రుణ పరిష్కారంగా ధూత్ ప్రతిపాదించిన ₹600 కోట్ల ఒప్పందాన్ని కూడా ట్రిబ్యునల్ తిరస్కరించింది. వీడియోకాన్ ఇండస్ట్రీస్, వీడియోకాన్ టెలికమ్యూనికేషన్స్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడటంతో 2018 జూన్‌లో వీడియోకాన్ ఇండస్ట్రీస్‌పై కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభమైంది. 2010, 2012 కాలంలో బ్యాంకులు మంజూరు చేసిన భారీ రుణాలకు వేణుగోపాల్ ధూత్ వ్యక్తిగత హామీ ఇచ్చారు. ఆ హామీ ఆధారంగా ఎస్‌బీఐ, మాజీ భాగస్వామ్య బ్యాంకులు ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించాయి. 2026 సెప్టెంబర్ 30 నాటికి ధూత్‌పై మొత్తం బకాయి ₹12,668.06 కోట్లుగా నమోదైంది. ఇందులో రూపాయి కాలపరిమితి రుణం ₹9,322.10 కోట్లు, వీటీఎల్ సౌకర్యం ₹1,437.76 కోట్లు, వర్కింగ్ క్యాపిటల్ సౌకర్యం ₹1,908.19 కోట్లు ఉన్నాయి. బ్యాంకుల రుణభారం, సరఫరాదారుల బకాయిలతో కలిపి వీడియోకాన్ గ్రూప్ కంపెనీల మొత్తం అప్పు ₹80,000 కోట్లకు మించిందని నివేదిక పేర్కొంది. వ్యక్తిగత దివాలా ప్రక్రియ నుంచి బయటపడేందుకు ధూత్ సిలిగురిలోని రియల్ ఎస్టేట్ ప్రాజెక్టును ఆధారంగా చూపారు. 36 నెలల్లో ₹600 కోట్లు చెల్లిస్తానని ప్రతిపాదించినా, ఆ మొత్తం బకాయిలో 0.42 శాతం మాత్రమే. ప్రతిపాదన భవిష్యత్ ప్రాజెక్టులు, అనుమతులపై ఆధారపడి ఉండటంతో పాటు ముందస్తు చెల్లింపు లేకపోవడంతో బ్యాంకులు, పరిష్కార నిపుణులు దాన్ని అమలుసాధ్యం కాదని తిరస్కరించారు. దివాలా, బ్యాంక్రప్సీ కోడ్ సెక్షన్ 121 కింద ఎస్‌బీఐ దాఖలు చేసిన పిటిషన్‌ను ఎన్‌సీఎల్‌టీ ఆమోదించింది. ఆదేశాల ప్రకారం ధూత్‌కు చెందిన మొత్తం ఆస్తుల నియంత్రణను బ్యాంక్రప్సీ ట్రస్టీ ఆశిష్ నారాయణ్ స్వీకరించారు.

ధూత్ ఇకపై ఆస్తులపై హక్కు వినియోగించలేరు; ట్రస్టీ వాటిని నిర్వహించి వేలం లేదా విక్రయం ద్వారా బ్యాంకుల బకాయిల చెల్లింపుకు వినియోగించనున్నారు. వేణుగోపాల్ ధూత్ తన పూర్తి ఆర్థిక పరిస్థితి, ఆస్తుల వివరాలను 7 రోజుల్లో ట్రస్టీకి సమర్పించాలి. ట్రస్టీ రుణదాతల నుంచి క్లెయిమ్‌లను కోరుతూ ప్రజా నోటీసు జారీ చేయాలి. అనంతరం 90 రోజుల్లో ఎన్‌సీఎల్‌టీకి ప్రాథమిక నివేదిక సమర్పించాల్సి ఉంటుంది. ఈ గడువులు ఆస్తుల స్వాధీనం, రుణ పరిష్కార ప్రక్రియకు తదుపరి దశను నిర్దేశిస్తున్నాయి. వీడియోకాన్ వినియోగదారు ఎలక్ట్రానిక్స్‌లో ప్రముఖ బ్రాండ్‌గా ఎదిగిన తర్వాత టెలికాం, చమురు, విద్యుత్ రంగాల్లో భారీ నష్టాలతో కుదేలైంది. 2021లో వేదాంత గ్రూప్‌కు చెందిన ట్విన్ స్టార్ టెక్నాలజీస్ వీడియోకాన్‌ను కొనుగోలు చేయడానికి ముందుకొచ్చినా, ఆ ప్రక్రియ న్యాయపరమైన వివాదాల్లో చిక్కుకుంది. పెద్ద కార్పొరేట్ సంస్థల వ్యక్తిగత హామీదారులపై ఐబీసీ కింద జరిగిన అతిపెద్ద చర్యల్లో ఈ ప్రక్రియ ఒకటిగా నిలిచింది.

నవంబర్ 7న అన్ని స్టేషన్ల పరిధిలో రాత్రి తనిఖీలు

పాత నేరస్థుల కదలికలపై పోలీసుల నిఘా



రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా పోలీసులు పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నవంబర్ 7న జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో రాత్రివేళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గతంలో వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తుల ప్రస్తుత నివాసాలు, కార్యకలాపాలు, సంబంధాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పాత నేరస్థులు ప్రస్తుతం ఎక్కడ ఉంటున్నారు, ఏం చేస్తున్నారు, ఎవరితో సంబంధాలు కొనసాగిస్తున్నారు అనే వివరాలను తనిఖీల్లో సేకరించారు. తిరిగి నేరాలకు పాల్పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు పాత నేరస్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా మళ్లీ నేరాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో నిరంతర పెట్రోలింగ్, ఆకస్మిక తనిఖీలతో నేరాలను అదుపు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించేందుకు పోలీసు శాఖ ఈ చర్యలు కొనసాగిస్తోందని మహేష్ బి. గితే తెలిపారు.

పారిశుద్ధ్య సిబ్బందికి హెచ్చరిక



ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 7: ఆదిలాబాద్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ హెచ్చరించారు. అలసత్వం చూపే సిబ్బందిని సస్పెండ్ చేయడంతోపాటు అవసరమైతే విధుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. శనివారం పారిశుద్ధ్య జవాన్లు, డ్రైవర్లు, కార్మికులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌చార్జిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలోని 49 వార్డుల్లో ప్రతి కాలనీ నుంచి చెత్తను క్రమం తప్పకుండా సేకరించాలని చైర్‌పర్సన్ ఆదేశించారు. సిబ్బంది ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విధుల్లో ఉండాలని, ప్రతి వాహనం రెండు నుంచి నాలుగు సార్లు తిరిగి చెత్తను తరలించాలని సూచించారు. ఒకటి, రెండు సార్లు తిరిగి విధులు ముగించుకోవడం సరికాదన్నారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట చెత్త పేరుకుపోయిన ఘటనపై శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. సంబంధిత జవాన్‌ను సస్పెండ్ చేయడంతోపాటు ట్రాక్టర్, చిన్న వాహనాల డ్రైవర్లను విధుల నుంచి తొలగించినట్లు బండారి అనూష సతీష్ తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌చార్జిలు క్షేత్రస్థాయిలో పర్యటించి సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య సేవలకు మున్సిపాలిటీలో 46 చిన్న చెత్త సేకరణ వాహనాలు, 21 ట్రాక్టర్లు, మూడు జేసీబీలు, ఒక లాడర్ అందుబాటులో ఉన్నాయని చైర్‌పర్సన్ చెప్పారు. ఏదైనా వాహనం మరమ్మతులకు గురైతే ప్రత్యామ్నాయ వాహనాన్ని ఏర్పాటు చేయాలని, అవసరమైన మరమ్మతులను ఇంజినీరింగ్ విభాగం వెంటనే చేపట్టాలని సూచించారు.

కుమురం భీమ్ జిల్లాలో కరువు మండలాల రైతుల ఖరీఫ్, అనుబంధ రుణాలను పునర్వ్యవస్థీకరించాలని కలెక్టర్ ఆదేశం



ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

కుమురం భీమ్ జిల్లాలో ఎలినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదైన ఐదు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. ఆ మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఇచ్చిన బ్యాంకు రుణాలను పునర్వ్యవస్థీకరించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవనంలో కరువు సహాయక చర్యలపై బ్యాంకర్లతో జరిగిన జిల్లా సలహా కమిటీ సమావేశంలో కలెక్టర్ ఈ ఆదేశాలు ఇచ్చారు. ఎల్డీఎం జనార్దన్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకట్‌తో కలిసి కె. హరిత సమావేశంలో పాల్గొన్నారు. రుణగ్రహీతల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు అందించి, బ్యాంకులు పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను సమన్వయంతో చేపట్టాలని కలెక్టర్ కోరారు. ప్రతి రుణగ్రహీత రైతుకు ఈ ప్రక్రియ గురించి సమాచారం ఇవ్వాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. పంట రుణాలతోపాటు వ్యవసాయ అనుబంధ రుణాలను కూడా పునర్వ్యవస్థీకరించాలని సూచించారు. డెయిరీ, పౌల్ట్రీ, గొర్రెలు, మేకల పెంపకం, మత్స్య పరిశ్రమ, ఇతర అనుబంధ కార్యకలాపాలకు సంబంధించిన రుణాలు ఇందులో ఉన్నాయి.

ఈవీఎం గోదాంను కలెక్టర్ తనిఖీ



జగిత్యాల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి)

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ నవంబర్ 7న జగిత్యాలలోని ధరూర్ క్యాంప్‌లో ఈవీఎం గోదాంను తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ పరిశీలన జరిగింది. గోదాంలో భద్రపరిచిన ఈవీఎం యంత్రాల భద్రత, రక్షణ ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, ఇతర సాంకేతిక అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాం పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతున్న తీరును సమీక్షించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా వ్యవస్థ నిరంతరం పనిచేసేలా చూడాలని, సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు తెలిపారు. తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ఎలక్షన్ సూపరింటెండెంట్ జ్యోతి, జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. సాధారణ తనిఖీ ద్వారా గోదాంలోని ఈవీఎంల భద్రతా వ్యవస్థ, రక్షణ చర్యలు, సాంకేతిక పర్యవేక్షణను అధికారులు పరిశీలించారు. కెమెరాల నిరంతర పనితీరు, సిబ్బంది అప్రమత్తతపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆదేశించారు.

వచ్చనూరు వృద్ధురాళ్ల హత్యల కేసు ఛేదింపు

కరీంనగర్ నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ మండలం వచ్చనూరు గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధ మహిళల హత్యల కేసును పోలీసులు ఛేదించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. నవంబర్ 07న పోలీసులు ఈ వివరాలను వెల్లడించారు. వచ్చనూరుకు చెందిన ఉప్పలేటి బూదమ్మ 103 సంవత్సరాల వయసులో ఒంటరిగా జీవిస్తున్నారు. నిందితులు ఆమె ఇంట్లోకి చొరబడి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. అనంతరం ఆమె వద్ద ఉన్న వెండి కడియాలు, బంగారు ఆభరణాలను దోచుకున్నారు. బూదమ్మ వృద్ధాప్యం కారణంగానే మృతి చెందినట్లు కుటుంబసభ్యులు భావించి అంత్యక్రియలు నిర్వహించారు. మొదటి హత్యపై అనుమానం రాకపోవడంతో నిందితులు అదే గ్రామంలోని మరో ఒంటరి వృద్ధురాలు ఉప్పలేటి లక్ష్మి అలియాస్ లచ్చవ్వపై దృష్టి పెట్టారు. లక్ష్మి 80 సంవత్సరాల వయసులో ఉండగా నిందితులు ఆమెను కూడా ఊపిరాడకుండా చేసి చంపారు. ఆమె వద్దనున్న బంగారు, వెండి నగలను దోచుకుని విక్రయించారు. వృద్ధురాలి అనుమానాస్పద మృతిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు



ఆలుగునూర్ చౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహించారు. తిమ్మాపూర్ వైపు నుంచి వచ్చిన స్కూటీని ఆపి విచారించగా ఇద్దరు నిందితులు పట్టుబడ్డారు. విచారణలో వచ్చనూరులో జరిగిన రెండు హత్యలను తామే చేసినట్లు ఆ ఇద్దరు అంగీకరించారు. అనంతరం మూడో నిందితుడు రాజును హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసును సమర్థవంతంగా ఛేదించిన రూరల్ ఏసీపీ, తిమ్మాపూర్ సీఐ, ఎల్ఎండీ కాలనీ ఎస్ఐ, గన్నేరువరం, చిగురుమామిడి ఎస్ఐలు, పోలీసు సిబ్బందిని పోలీసు కమిషనర్ గౌస్ ఆలం అభినందించారు.

ఆయుష్ మెరిట్ జాబితాలు విడుదలయ్యాయి

పెద్దపల్లి, నవంబర్07 (వుదయం ప్రతినిధి) ఆయుష్ వైద్యాధికారుల 3 పోస్టులు, ఫార్మసిస్ట్ 1 పోస్టు, సైకో సోషల్ కౌన్సిలర్ 1 పోస్టు, యోగా ప్రొఫెషనల్ 1 పోస్టు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా, మొత్తం 149 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో ఆయుష్ వైద్యాధికారుల పోస్టులకు 115, ఫార్మసిస్ట్ పోస్టుకు 18, సైకో సోషల్ కౌన్సిలర్ పోస్టుకు 6, యోగా ప్రొఫెషనల్ పోస్టుకు 10 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హత ప్రమాణాల ప్రకారం దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పోస్టుల వారీగా ప్రొవిజినల్ మెరిట్ జాబితాలను సిద్ధం చేసి విడుదల చేసినట్లు తెలిపారు. జాబితాలు పెద్దపల్లి జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు వాటిని పరిశీలించుకోవాలని సూచించారు. జాబితాలపై అభ్యంతరాలు ఉంటే సంబంధిత ధ్రువీకరణ పత్రాలు, ఆధారాలతో మూడు పని దినాల్లోగా, అంటే నవంబర్ 9,10, 11వ తేదీల్లో సమర్పించాలని కలెక్టర్ కోరారు. గడువు అనంతరం అందిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. ఇతర వివరాలు, సందేహాల



కోసం జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ జి.ఎన్. అరుణను 9281172473 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

పెద్దనక్కలపేట రోడ్లకు ఈశ్వర్ ఆదేశం



ధర్మపురి,నవంబర్ 7(వుదయం ప్రతినిధి): ధర్మపురి మండలంలోని పెద్దనక్కలపేటలో దెబ్బతిన్న రహదారులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్ నవంబర్ 7న పరిశీలించారు. గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఆయనకు ప్రజలు ప్రధాన రహదారుల దుస్థితిని వివరించారు. వర్షాలు, సరైన నిర్వహణ లేకపోవడంతో రోడ్లు పూర్తిగా పాడయ్యాయని స్థానికులు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం రహదారుల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలతో మారిన రోడ్లపై ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈశ్వర్ స్వయంగా గుర్తించారు. సమస్య తీవ్రతను తెలుసుకున్న కొప్పుల ఈశ్వర్ ఆర్అండ్‌బీ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడారు. పెద్దనక్కలపేటలో రోడ్డు పునర్నిర్మాణ పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ పర్యటనలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, అయ్యోరి రాజేష్, జలంధర్, తిరుపతి గౌడ్, శేఖర్, పుప్పిడి జలంధర్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హ ఓటర్లకు తుది జాబితాలో పేరు నమోదు అవకాశం



మంచిర్యాల జిల్లా (వుదయం ప్రతినిధి) ముసాయిదా ఓటరు జాబితాలో చోటు పొందని అర్హులకు తుది జాబితాలో పేరు చేర్చుకునే మరో అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. ఈ ప్రక్రియను ఈ నెల 21వ తేదీలోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మంచిర్యాల జిల్లా పరిధిలోని అంశాలపై శనివారం హైదరాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఎస్ఐఆర్‌లో గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన, డూప్లికేట్ కేటగిరీల్లో గుర్తించిన ఓటర్లలో ముసాయిదా జాబితాలో పేర్లు లేనివారికి ఈ అవకాశం వర్తిస్తుంది. పోలింగ్ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో అర్హులైన ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లోనూ వాటిని అందుబాటులో ఉంచాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను సంప్రదించి, ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి సమర్పణ విధానాన్ని వివరించాలి. ఈ చర్యల ద్వారా అర్హులైన ప్రతి ఓటరికి తుది జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని చెప్పారు. అదే చిరునామాలో కొనసాగుతున్న ఓటర్లు సంబంధిత ప్రకటనతో ఎన్యుమరేషన్ ఫారాన్ని సమర్పించవచ్చు. రాష్ట్రంలోని మరో ప్రాంతానికి మారినవారు కొత్త చిరునామా, అసెంబ్లీ నియోజకవర్గ వివరాలతో దరఖాస్తు చేయాలి.

ఈ ఎస్ ఐ నెట్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉంది. అనుబంధం ఎతో పేరు, ఓటరు గుర్తింపు సంఖ్య, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలతో ఫారం సమర్పించాలి.

21వ తేదీలోగా నివేదిక సమర్పణ ప్రక్రియ

సంబంధిత జాబితాలను బూత్ స్థాయి అధికారులకు ఇప్పటికే అందించారు. కుమార్ దీపక్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి గడువు, దరఖాస్తుల సమర్పణ విధానంపై వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

1.15 లక్షల మంది

మంచిర్యాల జిల్లాలో ముసాయిదా ఓటరు జాబితాలో చోటు పొందని అర్హులకు మరో అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఈ నెల 21వ తేదీలోగా ప్రక్రియను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. ఎస్ఐఆర్‌లో గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన, డూప్లికేట్ కేటగిరీల్లో గుర్తించిన ఓటర్ల జాబితాలను పోలింగ్ కేంద్రాలు, గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రదర్శించాలని తెలిపారు.

మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

యాదిరెడ్డిపల్లిలో రైతు మహాసభల కరపత్రాల విడుదల

- పంట నష్టాలు, ధరలపై రైతుల ఐక్యత
- సాగునీరు, విత్తనాలు, ఎరువుల సమస్యల ప్రస్తావన
- మహాసభలకు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

తాడూరు, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): తాడూరు మండలం యాదిరెడ్డిపల్లిలో ఏఐకేఎస్ అఖిలభారత 36వ రైతు మహాసభలు 15 నుంచి 18 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, వాటిని విజయవంతం చేయాలని కెవిపిఎస్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న పిలుపునిచ్చారు. నవంబర్ 07న పంట పొలాల వద్ద రైతులను కలిసి మహాసభల ప్రాధాన్యాన్ని వివరించారు. రైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేసి రైతులకు పంపిణీ చేశారు. రైతు సమస్యలు, వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, రైతుల హక్కుల సాధన కోసం సంఘం చేస్తున్న పోరాటాలను కరపత్రాల్లో వివరించారు. రైతుల ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గమని అంతటి కాశన్న అన్నారు. పంట నష్టాలు, గిట్టుబాటు ధరలు, సాగునీరు, నకిలీ విత్తనాలు, ఎరువుల కొరత వంటి సమస్యలపై రైతులంతా ఐక్యంగా గొంతెత్తాలని ఆయన కోరారు. రైతాంగ హక్కుల సాధన కోసం జరిగే మహాసభలకు రైతులు, కూలీలు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. మహాసభలను విజయవంతం చేయడంలో రైతులు భాగస్వాములు కావాలని అంతటి కాశన్న కోరారు.



సీఏ వెంకటేశ్ ఆదేశాలతో సదాశివపేటలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

- డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- అన్ని వాహనాల పరిశీలన
- లైసెన్సులు, పత్రాల తనిఖీ
- నిబంధనల ఉల్లంఘనపై చర్యలు



సదాశివపేట నవంబర్ 07 (వు దయం): సదాశివ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో నవంబర్ 7న సీఏ వెంకటేశ్ ఆదేశాలతో పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిని గుర్తించేందుకు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. పోలీసులు ద్విచక్ర వాహనాలు, కార్లు సహా అన్ని రకాల వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులు, వాహన పత్రాలు, హెల్మెట్ వినియోగాన్ని పరిశీలించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తనిఖీలకు ఎస్ఐ నాగేశ్ నాయకత్వం వహించారు. పోలీస్ కానిస్టేబుళ్లు రాజేష్, బాలరాజు, రాజు, భాస్కర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్‌ను అరికట్టడమే ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశమని పోలీసులు పేర్కొన్నారు. వాహనం నడిపే ప్రతి వ్యక్తి లైసెన్సు, వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని, హెల్మెట్ వినియోగించాలని తనిఖీల సందర్భంగా పరిశీలించారు. సదాశివపేటలో అన్ని వాహనాలపై పోలీసుల నిఘా కొనసాగింది. మద్యం సేవించి వాహనం నడిపేవారిపై చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.

పర్యావరణ హిత దీపావళి జరపాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచన

- చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు పర్యవేక్షించాలి



మెదక్, నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ నవంబర్ 8న జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన విజయాలకు ప్రతీకగా దీపావళిని జరుపుకుంటామని పేర్కొన్నారు. పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు దీపావళిని ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం అధిక శబ్దం, వాయు కాలుష్యానికి కారణమయ్యే టపాసులకు దూరంగా ఉండాలని కోరారు. చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు, పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని ప్రతిమా సింగ్ సూచించారు. తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు.

ఆల్వాల్‌లో డిఫెన్స్ మద్యం విక్రయాలపై దాడులు

- రెండు కేసుల్లో 163 డిఫెన్స్ మద్యం బాటిళ్లు పట్టివేత; ముగ్గురిపై చర్యలు



డెస్క్ విలేఖరి ఆల్వాల్‌లో రెండు చోట్ల ఎక్సైజ్ శాఖ బృందాలు 163 డిఫెన్స్ మద్యం బాటిళ్లను పట్టుకున్నాయి. తక్కువ ధరలకు కొనుగోలు చేసిన ఈ బాటిళ్లను కొందరు మాజీ సైనికులు భార్యలతో విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. డిఫెన్స్‌లో పనిచేసిన కొందరు మాజీ సైనికులు పదవీ విరమణ తర్వాత కూడా క్యాంటీన్లలో తమ కోటాతోపాటు ఇతరుల కోటా కింద లభించే మద్యం బాటిళ్లను కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ఆ బాటిళ్లను భార్యల ద్వారా విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ప్రదీప్‌రావు, సిబ్బందితో కలిసి సరస్వతీనగర్ లోతుకుంటలోని మస్యం నాగప్రసన్న, రామాంజనేయులు ఇంటిపై తనిఖీ నిర్వహించారు. డిఫెన్స్ మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో ఈ చర్య చేపట్టారు. తనిఖీలో 96 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. రామాంజనేయులు బాటిళ్లు తీసుకురాగా, ఆయన భార్య మస్యం నాగప్రసన్న ఇంటి నుంచి విక్రయాలు సాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో భార్యాభర్తలిద్దరిపై కేసు నమోదు చేశారు. నాగప్రసన్నను అరెస్టు చేసి ఆల్వాల్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించినట్లు అసిస్టెంట్ కమిషనర్ ప్రదీప్‌రావు వెల్లడించారు. మరో కేసులో న్యూ బోయినిపల్లి సౌజన్య కాలనీలోని ముసిమి లెంక (39) ఇంట్లో 67 డిఫెన్స్ మద్యం బాటిళ్లను ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ బృందం స్వాధీనం చేసుకుంది. ఈ చర్య ఆల్వాల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ గణపతిరెడ్డి, సిబ్బంది కలిసి నిర్వహించిన ఈ తనిఖీ అనంతరం మద్యం విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసి ఆల్వాల్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు. రెండు కేసుల్లో పట్టుబడిన మద్యం విలువ రూ.2.11 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

పేర్లు లేని అర్హులైన ఓటర్లు

నవంబర్ 21లోపు ఫారాలను తిరిగి సమర్పించాలి



;వికారాబాద్ (వుదయం ప్రతినిధి): వనపర్తి జిల్లాలో నవంబర్ 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ 2026లో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు ఎన్నికల సంఘం మరో అవకాశం ఇచ్చిందని చెప్పారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని వినోద్ కుమార్ సూచించారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం వంటి కారణాలతో ముసాయిదా జాబితాలో పేర్లు లేని ఓటర్లు మళ్లీ ఫారాలు సమర్పించవచ్చని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. నవంబర్ 7న హైదరాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్ఐఆర్ 2026, ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్ల నమోదు అంశాలను ఆయన సమీక్షించారు. వనపర్తి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ టి. వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఇప్పటికే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. ఏఎస్డీ ఓటర్ల వివరాలను పోలింగ్ కేంద్రాల వారీగా ప్రదర్శించాలని ఆదేశించారు. పాత ఎపిక్ నంబర్ ఆధారంగా ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్ ద్వారా ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని తెలిపారు. వనపర్తి నియోజకవర్గ జాబితాలో వివిధ కారణాలతో 38,564 మంది పేర్లు తొలగిపోయాయని వినోద్ కుమార్ చెప్పారు.

కలెక్టర్ ఈవీఎం గోదామును తనిఖీ

- ఈవీఎం, వీవీప్యాట్ గోదాములపై నెలవారీ తనిఖీ



మహబూబ్ నగర్ నవంబర్ 7, వుదయం మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శనివారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నెలవారీ తనిఖీలో భాగంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదాములను పరిశీలించారు. తనిఖీపై సమగ్ర నివేదికను పంపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈవీఎంల రక్షణ, భద్రతా ఏర్పాట్లను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవీఎం, వీవీప్యాట్ గదుల ఏర్పాట్లను కూడా కలెక్టర్ పర్యవేక్షించారు.

మిర్చీ దుకాణం నడిపే చిరు వ్యాపారికి జగ్గారెడ్డి రూ. 10 వేల సాయం

- రూ. 10 వేల సాయం అందించారు
- తల్లిని మంచిగా చూసుకోమని హెచ్చరించారు
- దుకాణానికి రూ. 10 వేల సాయం



సంగారెడ్డి వుదయం జగ్గారెడ్డి శనివారం సంగారెడ్డి గంజ్ మైదాన్ ప్రాంతాన్ని పరిశీలించి, అక్కడి ఏర్పాట్లపై చర్చించారు. తన కుమారుడి వివాహ వేడుక కోసం చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. పరిశీలన సందర్భంగా జగ్గారెడ్డి పక్కనే ఉన్న కల్లు కాంపౌండ్‌లోని మిర్చీ దుకాణానికి వెళ్లారు. అక్కడ దుకాణం నిర్వహిస్తున్న చిరు వ్యాపారితో సరదాగా మాట్లాడారు. గతంలో సైకిల్ పుల్లలకు మాంసం పెట్టి సీకులు కాల్చి ఇచ్చేవారని గుర్తుచేశారు. ఇప్పుడు మటన్ సీకులు తయారు చేయడం లేదా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. వ్యాపారి ప్రస్తుతం సీకులు తయారు చేయడం లేదని, మిర్చీలు అమ్ముతున్నానని సమాధానమిచ్చారు. దుకాణాన్ని అభివృద్ధి చేసుకోవడానికి సాయం చేస్తానని జగ్గారెడ్డి చెప్పారు. వ్యాపారి తల్లి ఎలా ఉన్నారని జగ్గారెడ్డి అంటూ అడిగారు. పక్కనున్న వ్యక్తి తల్లిని సరిగా చూసుకోవాలని వ్యాపారికి చెప్పాలని జగ్గారెడ్డికి సూచించారు. ఆ సూచనతో తల్లిని మంచిగా చూసుకోవాలని జగ్గారెడ్డి వ్యాపారికి చెప్పారు. దుకాణంలో అవసరమైన వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి జగ్గారెడ్డి రూ. 10 వేల సాయం అందించారు. దుకాణాన్ని బాగా నడపాలని, తల్లిని మంచిగా చూసుకోవాలని స్పష్టంగా చెప్పారు. వ్యాపారి కుటుంబ పరిస్థితి గురించి జరిగిన సంభాషణలో ఈ సాయం ప్రకటించారు. తల్లిని పట్టించుకోవడం లేదని తనకు తెలిస్తే చెప పగలగొడతానని జగ్గారెడ్డి వ్యాపారిని సుతిమెత్తగా హెచ్చరించారు. తల్లిని చూసుకోవడం కష్టమేమీ కాదని వ్యాఖ్యానిస్తూ, దుకాణ అభివృద్ధి మరియు కుటుంబ బాధ్యత రెండింటినీ ప్రస్తావించారు. సంగారెడ్డి గంజ్ మైదాన్ ప్రాంత పర్యటనలో జరిగిన ఈ సంభాషణలో జగ్గారెడ్డి వ్యాపారికి ఆర్థిక సాయం చేయడంతో పాటు తల్లిని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.

బాణసంచా ప్రమాదాలు, కాలుష్యం నివారించి పర్యావరణహిత దీపావళి జరపాలని శివకుమార్ గౌడ్ పిలుపు

- పర్యావరణహిత దీపావళి జరపాలి
- భద్రతతో దీపావళి వేడుకలు నిర్వహించాలి



శివ్వంపేట వుదయం మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వ్యవస్థాపకుడు, హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగౌని జిన్నారం శివకుమార్ గౌడ్ నవంబర్ 7న దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. బాణసంచా ప్రమాదాలు, వాయు కాలుష్యాన్ని నివారిస్తూ పర్యావరణహితంగా పండుగ జరపాలని శివకుమార్ గౌడ్ సూచించారు. పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి కుటుంబ సభ్యుడు, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. భద్రతా నియమాలు పాటిస్తూ కుటుంబ సభ్యులతో ఆనందంగా వేడుకలు నిర్వహించాలని ఆయన సందేశం ఇచ్చారు. దీపావళి చీకటిని తొలగించి వెలుగులు నింపే ఆనందాల పండుగగా భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం పొందింది. చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, చీకటిపై వెలుగు సాధించిన విజయాలకు దీపావళి ప్రతీకగా నిలుస్తుందని శివకుమార్ గౌడ్ తెలిపారు. పండుగ ఆచారాల్లో ఇంటిని శుభ్రం చేసుకోవడం, రంగురంగుల ముగ్గులు వేయడం ఉన్నాయి. దీపాలు వెలిగించడం, కొత్త దుస్తులు ధరించడం, మిఠాయిలు పంచుకోవడం, బంధుమిత్రులతో ఆనందంగా గడపడం కూడా దీపావళి సంప్రదాయంలో భాగమని వివరించారు. పండుగ ఆనందం ప్రమాదాలు, కాలుష్యంగా మారకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. పిల్లలను దృష్టిలో ఉంచుకుని భద్రతతో వేడుకలు నిర్వహించాలన్నారు. శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ తరఫున శివకుమార్ గౌడ్ మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభం



నాగర్ కర్నూల్ రూరల్, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రణాం వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి నవంబర్ 07న ప్రారంభించారు. కేంద్రానికి వచ్చిన వయోవృద్ధులకు ఆయన దుప్పట్లు పంపిణీ చేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వయోవృద్ధులకు ఆప్యాయత, గౌరవం అందించడంతోపాటు వారి అవసరాలను గుర్తించి సంక్షేమానికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

గోయాజ్ 30వ స్టోర్‌ను హైదరాబాద్ పాట్నీలో ప్రారంభించింది

- ₹2,00,000 పైగా కొనుగోలుపై ₹55,000 వెండి ఆభరణాలు ఉచితం



విలేఖరి డెస్క్ భారతదేశపు లగ్జరీ వెండి ఆభరణాల బ్రాండ్ గోయాజ్ తన 30వ స్టోర్‌ను హైదరాబాద్‌లోని పాట్నీ, ఆర్.పీ. రోడ్డులో నవంబర్ 6న ప్రారంభించింది. 2,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ స్టోర్‌ను మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ సీహెచ్. ప్రీతి రెడ్డి ప్రారంభించారు. గోయాజ్ షోరూమ్ నిర్వాహకులు రవితేజ వేములూరి, ప్రియాంక వేములూరి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలాతీత కళాత్మక నైపుణ్యాన్ని ఆధునిక డిజైన్లతో కలిపి, వినియోగదారులకు కొత్త షాపింగ్ అనుభూతి అందించేలా స్టోర్‌ను తీర్చిదిద్దారు. దక్షిణ భారతదేశపు వెండి ఆభరణాల రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్న గోయాజ్, హైదరాబాద్ స్టోర్‌తో విస్తరణను మరింత బలోపేతం చేసుకుంది. పాట్నీ స్టోర్‌లో బహుమతులు, శుభకార్యాలు, వేడుకలు, రోజువారీ వినియోగానికి సరిపోయే వెండి ఆభరణాల కలెక్షన్ అందుబాటులో ఉంది. స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నారు. ₹15,000 పైగా కొనుగోలుపై ఒక గోల్డ్ కాయిన్ ఉచితంగా ఇస్తారు. ₹2,00,000 పైగా కొనుగోలుపై ₹55,000 విలువైన వెండి ఆభరణాలు ఉచితంగా అందిస్తారు. ₹1,00,000 పైగా కొనుగోలుపై ₹25,000 విలువైన వెండి ఆభరణాలు, ₹50,000 పైగా కొనుగోలుపై ₹12,500 విలువైన ఆభరణాలు ఉచితం. ₹30,000 పైగా కొనుగోలుపై ₹7,500 విలువైన వెండి ఆభరణాలు ఇస్తారు.

బీసీ (డీ) ముదిరాజులను బీసీ (ఏ)లోకి మార్చే ప్రకటనపై వాల్మీకి నాయకుల తీవ్ర ఆందోళన

- బీసీ (ఏ) కులాల ప్రయోజనాలు దెబ్బతింటాయని ఆరోపణ
- వాల్మీకి బోయలకు కులవృత్తి లేక ఇబ్బందులు



నారాయణపేట టౌన్ నవంబర్ 7(వుదయం ప్రతినిధి) నారాయణపేటలో బీసీ (ఏ)లోని కులాలకు అన్యాయం జరుగుతోందని వాల్మీకి నాయకులు ఆరోపించారు. నవంబర్ 7న జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాలనీ గుట్టపై ఉన్న వాల్మీకి మహర్షి మందిరం ప్రాంగణంలో వారు సమావేశమయ్యారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ (డీ)లోని ముదిరాజులను బీసీ (ఏ)లోకి మారుస్తామని ఇటీవల ప్రకటించడమే ఆందోళనకు కారణమని నాయకులు తెలిపారు. ఈ మార్పుతో బీసీ (ఏ)లోని వాల్మీకి బోయలు, చాకలి, మంగలి, మేధర, గంగపుత్ర, వడ్డెర కులాలు నష్టపోతాయని అన్నారు. వాల్మీకి పట్టణ అధ్యక్షుడు బోయ లక్ష్మణ్ మాట్లాడుతూ, కులవృత్తి లేక ఇప్పటికే తీవ్రంగా నష్టపోయామని చెప్పారు. ముదిరాజులను బీసీ (ఏ)లోకి తీసుకువస్తే ప్రస్తుతం ఉన్న కులాలన్నీ మరింత ఇబ్బందులు పడతాయని పేర్కొన్నారు. వాల్మీకి రాష్ట్ర నాయకుడు లొట్టి శ్రీను మాట్లాడుతూ, 1977లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితా నుంచి బీసీ (ఏ)లోకి మార్చడంలో కీలకపాత్ర పోషించారని ఆరోపించారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేసిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో వాల్మీకి బోయలు ఎస్టీలుగా కొనసాగుతున్నారని శ్రీను గుర్తుచేశారు. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లోనూ వారు ఎస్టీ జాబితాలో ఉన్నారని తెలిపారు.

తాండూరు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

- బుస్సా రాఘవేందర్ రెడ్డి తాండూరు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు



యాలాల నవంబర్ 7 వుదయం ప్రతినిధి: యాలాలలో నవంబర్ 7న తాండూరు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ బుస్సా రాఘవేందర్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పర్వదినం సందర్భంగా ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, అభివృద్ధి, సంతోషం నిండాలని ఆకాంక్షించారు. దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. చెడుపై మంచి విజయం సాధించిన సందర్భాన్ని ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. తాండూరు నియోజకవర్గ ప్రజలందరూ దీపావళిని ఆనందోత్సవాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బుస్సా రాఘవేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

- **గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**

మనూర్ వుదయం

గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం మనూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలో భూగర్భ జలమట్టం క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో రాబోయే వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే తగిన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. నవంబర్ నుంచే నీటి సమస్యపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న నీటి వనరులను గుర్తించి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైన చోట స్థానికంగా ఉన్న వ్యవసాయ బోరుబావుల నుంచి నీటిని తీసుకొని గ్రామాలకు తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సమస్యలు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పరిష్కరించాలని తెలిపారు.ప్రజలకు తాగునీటి కొరత ఏర్పడకుండా గ్రామస్థాయిలోనే సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. వేసవి కాలం వచ్చేలోపే అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో మండలంలోని పలువురు సర్పంచులు,

నారాయణపేట జిల్లాలో బోర్ల బీభత్సం...

నిద్రావస్థ లో భూగర్భ జల శాఖ...!
జిల్లాకు అధికారి కరువు.. అడ్డు అదుపు లేని బోర్ల తవ్వకాలు
వికారాబాద్ అధికారి చేతిలో రెండు జిల్లాల బాధ్యతలు... పర్యవేక్షణ శూన్యమా..?

నారాయణపేట నవంబర్ 7(వుదయం బ్యూరో)

నారాయణపేట జిల్లాలో బోర్ల తవ్వకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటిపోతుండగా పంటలను కాపాడుకునేందుకు రైతులు అప్పులు చేసి మరీ బోర్లు వేస్తున్నారు. అయితే ఈ పరిస్థితిని నియంత్రించాల్సిన భూగర్భ జల శాఖ పర్యవేక్షణ కనిపించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు లేకుండా బోర్ల తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నప్పటికీ వాటిని అడ్డుకునే చర్యలు కనిపించడం లేదు.

జిల్లాకు పూర్తిస్థాయి అధికారి ఎక్కడ..?

నారాయణపేట జిల్లాలో భూగర్భ జలాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాల్సిన శాఖకు పూర్తిస్థాయి అధికారి అందుబాటులో లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. వికారాబాద్ జిల్లా అధికారికి నారాయణపేట జిల్లా భూగర్భ జల అధికారి ఇన్‌చార్జి బాధ్యతలు కూడా అప్పగించినట్లు అధికారిక వివరాలు సూచిస్తున్నాయి. రెండు జిల్లాల బాధ్యతలు ఒకే అధికారి నిర్వహిస్తుండటంతో నారాయణపేటలో క్షేత్రస్థాయి పర్యవేక్షణపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో బోర్ల తవ్వకాలపై నిరంతర నిఘా ఉందా లేదా అన్న అంశంపై స్పష్టత కరువైంది. బోర్లు వేస్తుంటే అనుమతుల పరిశీలన చేసే అధికారులు ఎక్కడున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇన్‌చార్జి నియామకంతోనే శాఖ బాధ్యతలు పూర్తయినట్లుగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



బోర్లు వేస్తున్నారు.. అధికారుల పర్యవేక్షణ ఏది?

జిల్లాలోని పలు ప్రాంతాల్లో బోర్ల తవ్వకాలు ముమ్మరంగా సాగుతున్నాయి. వారం రోజుల వ్యవధిలోనే పెద్ద సంఖ్యలో బోర్లు తవ్వుతున్నారనే సమాచారం ఉన్నప్పటికీ వాటి అనుమతులపై అధికారులు తనిఖీలు చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రతి బోరు తవ్వకానికి నిబంధనల ప్రకారం అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించాల్సిన బాధ్యత భూగర్భ జల శాఖపై ఉంది. భూగర్భ జలాల లభ్యతను అంచనా వేయకుండా తవ్వకాలు చేపడితే భవిష్యత్తులో నీటి సంక్షోభం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. రైతులకు భూగర్భ జలాల పరిస్థితిపై అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా జరిగే తవ్వకాలను గుర్తించి అడ్డుకోవాల్సిన యంత్రాంగం క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉంది.

కలెక్టర్ ఆదేశాలకు విలువ లేదా?

ఇటీవల జిల్లా కలెక్టర్ ప్రియాంక వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో అనుమతులు లేకుండా బోర్లు వేయవద్దని స్పష్టం చేశారు. వాల్టా చట్టం ప్రకారం అవసరమైన అనుమతులు తీసుకోవాలని, భూగర్భ జల శాఖ అనుమతి లేకుండా బోర్ల తవ్వకాలను ప్రోత్సహించవద్దని ఆదేశించారు. భూగర్భ జలాల పరిస్థితిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కలెక్టర్ స్థాయిలో స్పష్టమైన ఆదేశాలు వెలువడినప్పటికీ క్షేత్రస్థాయిలో బోర్ల తవ్వకాలపై నియంత్రణ కనిపించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సమీక్షల్లో ఆదేశాలు ఇవ్వడం ఒక ఎత్తయితే వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయించడం మరో ఎత్తు. జిల్లాలో బోర్ల తవ్వకాలపై పర్యవేక్షణ కొరవడితే అధికారుల ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.

రైతుల అప్పులు.. భూగర్భ జలాలపై ఒత్తిడి!

ఒకవైపు వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయి. మరోవైపు బోర్ల కోసం రైతులు అప్పులు చేస్తున్నారు. ఇప్పటికే భూగర్భ జలాలు తగ్గిపోతున్న పరిస్థితుల్లో విచ్చలవిడిగా బోర్లు తవ్వడం వల్ల భవిష్యత్తులో నీటి సంక్షోభం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. రైతుల అవసరాలను విస్మరించకుండా భూగర్భ జలాల పరిరక్షణకు పటిష్టమైన నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

నారాయణపేట జిల్లాలో భూగర్భ జల శాఖకు పూర్తిస్థాయి అధికారి అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వికారాబాద్ అధికారి ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలో నారాయణపేటలో క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఎలా జరుగుతుందో స్పష్టం చేయాలి. అనుమతులు లేకుండా బోర్లు తవ్వుతున్నారనే ఆరోపణలపై సమగ్ర తనిఖీలు చేపట్టాలి. జిల్లాలో ఎన్ని బోర్లకు అనుమతులు ఇచ్చారు, ఎన్ని నిబంధనలకు విరుద్ధంగా తవ్వారు అనే వివరాలను వెల్లడించాలి. బోర్లు తవ్విన తర్వాత నష్టాన్ని లెక్కించడం కాదు.. ముందుగానే నిబంధనలు అమలు చేయాలి. భూగర్భ జల శాఖలో పూర్తిస్థాయి పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి అక్రమ తవ్వకాలను అరికట్టాలి. లేదంటే జిల్లాలో భూగర్భ జలాల పరిరక్షణ కేవలం ప్రకటనలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది.



దుబ్బాక అభివృద్ధిపై ఎమ్మెల్యే నిర్లక్ష్యం

*** పెద్ద చెరువు పనులు చేపట్టకపోవడంపై కాంగ్రెస్ నేత మచ్చ శ్రీనివాస్ విమర్శలు**

దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 7, వుదయం:

దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి పనుల విషయంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన కీలక పనులను పట్టించుకోకుండా ప్రాంతంపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. శనివారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దుబ్బాక పెద్ద చెరువు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ పనులు ప్రారంభించకపోవడంపై ప్రశ్నించారు. ఈ అంశంపై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్పందించకపోవడం ఏమిటని నిలదీశారు. దుబ్బాక నియోజకవర్గంలో ఓటుకు నోట్లు పంచుతూ రాజకీయాలను కలుషితం చేశారని ఎమ్మెల్యేపై ఆరోపణలు చేశారు. తాను ఎలాంటి ఓటుకు నోట్లు పంచలేదని చెప్పే ధైర్యం ఉంటే పోతారం రామాలయంలో పసుపు నీళ్లతో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. లేదంటే తాను దుబ్బాక పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మచ్చ శ్రీనివాస్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామచంద్ర రెడ్డి, సాయి , కౌన్సిలర్ సురేష్ పలువురు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం పశుసంపదపై పడకుండా
ముందస్తు చర్యలు చేపట్టాలి



పశువులకు తాగునీరు, పశుగ్రాస కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, నవంబర్ 08 (వుదయం ప్రతినిధి):

ఎల్‌నినో ప్రభావంతో పశుసంపదకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో పశువుల సంరక్షణ, భారత్ పశుధన్ యాప్ వినియోగంపై ఆమె చర్చించారు. జిల్లాలోని 67 పశువైద్యశాలల ద్వారా సమగ్ర వైద్య సేవలు అందించాలని సూచించారు. నవంబర్ 12 నుంచి డిసెంబర్ 11 వరకు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే ప్రత్యేక డ్రైవ్‌ను సమన్వయంతో నిర్వహించాలన్నారు. వర్షపాతం తగ్గి పశుగ్రాస కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున మండల స్థాయి కమిటీల ద్వారా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. MGNREGS కింద ప్రైవేట్ భూముల్లో పశుగ్రాస సాగును ప్రోత్సహించి, రైతులు ఎండుగడ్డి నిల్వ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. వేసవి తీవ్రతలో పశువులకు రోజుకు 40 నుంచి 60 లీటర్ల స్వచ్ఛమైన నీరు అందించాలని, గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు ఉండేలా చూడాలని సూచించారు. పాడి రైతులకు భారత్ పశుధన్ యాప్ పశువుల ఆరోగ్యం, సంతానోత్పత్తి, ఉత్పాదకత వివరాలను డిజిటల్‌గా నిర్వహించేందుకు కేంద్రం భారత్ పశుధన్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని కలెక్టర్ తెలిపారు. రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొని ఆధార్, మొబైల్ నంబర్‌తో నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ సేవలపై రైతులకు అవగాహన కల్పించి, పశువుల ఉత్పాదకత పెంచుకునేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, పశువైద్యులు, వ్యవసాయ, విజయ డైరీ, మున్సిపల్ అధిక

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం

అచ్చంపేట, నవంబర్ 07(వుదయం ప్రతినిధి)

నాగర్‌కర్నూల్ జిల్లాలో పేద గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కేటాయింపు పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. విద్యా వ్యవస్థలోని ఈ అసమానతలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థుల ప్రయోజనాలను కోరుకునే వారు, గిరిజన సంఘ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒకవైపు టీచర్లు లేక విద్యార్థులు అల్లాడుతుంటే.

జిల్లాలోని అనేక ఆశ్రమ పాఠశాలల్లో కీలకమైన సబ్జెక్టులకు ఉపాధ్యాయులే లేక విద్యార్థులు చదువులో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అచ్చంపేట ఆశ్రమ పాఠశాలలో ఇప్పటివరకు బయోసైన్స్ సబ్జెక్టుకు ఉపాధ్యాయుడు లేకపోయినా విద్యార్థులు పరీక్షల్లో ఎలా ఉత్తీర్ణులవుతున్నారని ప్రశ్నిస్తున్నారు. దీనిని బట్టి అక్కడ విద్యా బోధన ఎలా జరుగుతోందో అర్థం చేసుకోవచ్చని, ఇది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడమేనని ఆరోపించారు.

మరోవైపు ఒకే సబ్జెక్టుకు ఇద్దరు, ముగ్గురు టీచర్లు మరికొన్ని పాఠశాలల్లో ఒకే సబ్జెక్టుకు ఇద్దరు, ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేస్తున్న పరిస్థితి నెలకొందని వారు గణాంకాలతో సహా బయటపెట్టారు.

అమ్రాబాద్ మండలం జంగారెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలో ఇద్దరు బయోసైన్స్ ఉపాధ్యాయులు

కొల్లాపూర్ మండలం నార్లపూర్ లో



ఇద్దరు గణిత ఉపాధ్యాయులు

కల్వకుర్తిలో నియోజకవర్గం ఇద్దరు తెలుగు ఉపాధ్యాయులు, ఇద్దరు బయోసైన్స్ ఉపాధ్యాయులుఅమ్రాబాద్ మండలం మన్ననూర్ లో ఇద్దరు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు, ఇద్దరు తెలుగు ఉపాధ్యాయులు1 అలాగే జిల్లాలోని మరికొన్ని పాఠశాలల్లో హిందీకి ఇద్దరు, ఫిజికల్ సైన్స్ కు ఇద్దరు, తెలుగుకు ముగ్గురు చొప్పున ఉన్నారు.

ఒకవైపు ఉపాధ్యాయుల కొరతతో పేద గిరిజన విద్యార్థులు నష్టపోతుంటే, మరోవైపు ఒకే పాఠశాలలో ఒకే సబ్జెక్టుకు అదనపు ఉపాధ్యాయులు ఉండటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ అసమతుల్యతకు బాధ్యత ఎవరిది? ఇందులో రాజకీయ జోక్యం ఉందా? వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇష్టానుసారం పోస్టింగ్ లు ఇస్తున్నారా? అని సంబంధిత ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఐటీడీఏ అధికారులకు 5 ప్రధాన డిమాండ్లు:ఈ నేపథ్యంలో గిరిజన సంఘాలు 5 ప్రధాన డిమాండ్లను ముందుంచాయి.

జిల్లాలోని అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయుల వివరాలను వెంటనే సేకరించాలి.

ఖాళీల భర్తీ:ఏ పాఠశాలలో ఏ సబ్జెక్టుకు ఉపాధ్యాయుడు లేడో గుర్తించి వెంటనే నియమించాలి.

సమాన పంపిణీ : అదనంగా ఉన్న ఉపాధ్యాయులను అవసరమున్న పాఠశాలలకు డిప్యుటేషన్ లేదా నిబంధనల ప్రకారం బదిలీ చేయాలి.

ప్రతి సబ్జెక్టుకు టీచర్: ప్రతి పాఠశాలలో అన్ని ప్రధాన సబ్జెక్టులకు తప్పనిసరిగా సబ్జెక్టు టీచర్లను అందుబాటులో ఉంచాలి.

ఉపాధ్యాయుల కేటాయింపులో రాజకీయాలకు, వ్యక్తిగత ప్రయోజనాలకు తావులేకుండా పూర్తి పారదర్శక విధానం అమలు చేయాలి.

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ఉపాధ్యాయులు లేని పాఠశాలల్లో చదువుతున్న పేద గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని, ఈ సమస్యపై ఐటీడీఏ అధికారులు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, సంబంధిత విద్యా శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ASDD ఓటర్లకు మరో అవకాశం..
అర్హులందరికీ ఓటరు జాబితాలో చోటు

- **నవంబర్ 21లోగా ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి: రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**
- **సంగారెడ్డి జిల్లాలో 2,98,278 మంది ASDD జాబితాలో గుర్తింపు.. పటాన్‌చెరులో అత్యధికంగా 1,36,902 మంది**

సంగారెడ్డి, నవంబర్ 7 (వుదయం):

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియలో భాగంగా ASDD (గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, నకిలీ ఓటర్లు) కేటగిరీలో గుర్తించబడి ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను తుది ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఈ ప్రక్రియను నవంబర్ 21, 2026లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందకపోవడంతో గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, డూప్లికేట్ ఓటర్లుగా గుర్తించబడిన వారి వివరాలను మరోసారి పరిశీలించాలని సూచించారు. సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) అటువంటి ఓటర్లను నేరుగా సంప్రదించి ఎన్యుమరేషన్ ఫారాలు అందించాలని ఆదేశించారు. అవసరమైన చోట వాట్సాప్, ఈమెయిల్, ఎస్ఎంఎస్ ద్వారా కూడా ఫారాలు పంపిణీ చేయాలని సూచించారు.

ఓటర్లు తమ పాత ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్) నంబర్ ఆధారంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లేదా ఈసీఐనెట్ యాప్ ద్వారా ఫారాలను పొందవచ్చని తెలిపారు. AnnexureA ద్వారా ASDD జాబితాలో ఉన్న అర్హులు తమ వివరాలతో ఎన్యుమరేషన్ ఫారం సమర్పించాలి. AnnexureB ద్వారా గతంలో ఫారం సమర్పించకపోయినా ప్రస్తుతం అదే చిరునామాలో నివసిస్తున్నవారు వివరాలు తెలియజేయాలి.

మొత్తం 2,98,278 మంది ఓటర్లు ASDD జాబితాలో ఉన్నట్లు వెల్లడించారు. నియోజకవర్గాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి.

నారాయణఖేడ్ - 28,354 మంది
అందోల్ - 32,503 మంది
జహీరాబాద్ - 50,507 మంది
సంగారెడ్డి - 50,012 మంది
పటాన్‌చెరు - 1,36,902 మంది

వర్గాల వారీగా పరిశీలిస్తే మృతిచెందిన వారు 40,962 మంది, ఆచూకీ లభించని లేదా అందుబాటులో లేని వారు 54,135



AnnexureC ద్వారా ఇతర ప్రాంతాలకు నివాసం మార్చుకున్నవారు ప్రస్తుత చిరునామా వివరాలను సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.గత చిరునామాలోనే నివసిస్తున్నవారు ఎన్యుమరేషన్ ఫారంతో పాటు గతంలో ఫారం సమర్పించలేకపోవడానికి గల కారణాలను వివరిస్తూ ప్రకటన ఇవ్వాలని సూచించారు. ఈ ఫారాలను ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లేదా బీఎల్ఓలకు నేరుగా, కుటుంబ సభ్యుల ద్వారా లేదా ఈసీఐనెట్‌లో ఈసైన్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చని తెలిపారు. కాలనీల అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ఓటర్లకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో 2.98 లక్షల మంది ASDD జాబితాలో..ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మంది, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారు 1,59,376 మంది, ఇతర కేటగిరీల్లో 7,275 మంది ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే 36,530 మంది నమోదు చేసుకున్నట్లు వివరించారు.ASDD జాబితాలను పోలింగ్ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాల నోటీసు బోర్డులపై మరోసారి ప్రదర్శించాలని, చదవడానికి వీలైన PDF రూపంలో ముఖ్య ఎన్నికల అధికారి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఈ వీడియో సమావేశానికి మెదక్ కలెక్టరేట్ నుంచి మెదక్ జిల్లా కలెక్టర్, సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరయ్యారు. సంగారెడ్డి జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో
నేడు మెగా జాబ్ మేళా..

తెల్లాపూర్, వుదయం

తెల్లాపూర్ డివిజన్ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొంగర కలాన్‌లోని ఎయిర్‌పాడ్స్ తయారీ కంపెనీలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. తెల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ, ప్రొడక్షన్, వేర్‌హౌస్, క్వాలిటీ చెక్, హెల్పర్ విభాగాల్లో ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు అర్హత కలిగిన 18 ఏళ్లు నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన వారికి నెలకు రూ.21 వేల సీటీసీతో పాటు ఉచిత భోజనం, బస్సు సౌకర్యం కల్పిస్తారు. రేపు (ఆదివారం) నవంబర్ 8న ఉదయం 10 గంటలకు కేసీఆర్



నగర్ ఫేజ్ 2, 6వ సెక్టార్, 93వ బ్లాక్ వద్ద దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్, విద్యార్హతల సర్టిఫికెట్లు, పాన్ కార్డు జిరాక్స్‌లతో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఇంచార్జ్ మన్నే గోవర్ధన్ రెడ్డి, NLSF డైరెక్టర్ రాజలక్ష్మి ఈ కార్యక్రమానికి హాజరువుతారనీ నిర్వాహకులు మల్లేష్ యాదవ్, ఆంజనేయులు తెలిపారు.

దీపావళి సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పండుగ కానుక
మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)

జోగిపేట, వుదయం:

దీపావళి పండుగ సందర్భంగా ఆందోల్ -జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) తెలిపారు.శనివారం ఉదయం జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఈ పథకం ఎంతో ఉపయో



గకరంగా ఉంటుందని పేర్కొన్నారు.దీపావళి పండుగ వేళ ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందుకోవడం లబ్ధిదారులకు ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, పైతల దుర్గేష్, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి రోజున దేవతల చిత్రాలున్న టపాసులు కాల్చకండి

మరికల్ నవంబర్ 7(వుదయం ప్రతినిధి)

మరికల్ మండల కేంద్రంలోని దీపావళి పండుగ రోజున దేవతల చిత్రాలు ఉన్న టపాసులు తెల్చకూడదని భజరంగదళ్ విశ్వహిందూ పరిషత్ నాయకులు అనిల్ కుమార్ రెడ్డి వెంకటేష్ కుమ్మరి రాజు ప్రజలను కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవత మూర్తుల పటాలు ఉన్న టపాసులను తేల్చడం దేవతలపై



గౌరవానికి భంగం కలుగుతుందని తెలిపారు లక్ష్మీదేవ చెప్పం ఉన్న టపాసులను తేల్చడం దేవతలను అపవిత్రం చేసినట్లు అవుతుందని వాళ్లు అభిప్రాయపడ్డారు దీపావళి పర్వదినం నా లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని భక్తి సరదాలతో అంగరంగ వైభవంగా పండుగలను జరుపుకోవాలని దీపావళి అనేది అజ్ఞానాన్ని బాగా జోలి నానజ్యోతి లని వెలిగించే పర్వదినం అని అందరూ శాంతి సౌభాగ్యాలు ఐశ్వర్యంతో పండుకొని జరుపుకోవాలని వాళ్లు చూయించారు

వడ్డేమాన్ లో వైభవంగా శనీశ్వర స్వామికి శని త్రయోదశి ప్రత్యేక పూజలు



ధన త్రయోదశి రోజు పోటెత్తిన భక్తజనం

బిజినపల్లి, నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) :

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం శని త్రయోదశి, ధన త్రయోదశి శనివారం చిత్త నక్షత్రం నాడు బిజినపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీ శనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు తిలతైల అభిషేకాలు వేలాదిమంది భక్తులచే వేద మంత్రోచ్చారణల మధ్య భక్తి శ్రద్ధలతో జరిగాయి.

శ్రీ సార్థసప్త జ్యేష్ఠమాత సమేత శనేశ్వర స్వామి వారికి భక్తులు అర్ధాష్టమ, అష్టమ, ఏలినాటి శని గ్రహదోష నివారణకు శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. మానవులకు గోచార రీత్యా, జన్మ రీత్యా ఉన్న గ్రహ దోష పరిహారం చెందుటకు స్వామివారికి తిల తైలా అభిషేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని అన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రీత్యా, గోచార రీత్యా శని గ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తి మేరకు పూజించాలని అన్నారు.ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చన పూజలు భక్తులచే నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఆలయ ఆవరణలో భక్తులకు నీటి వసతితో పాటు అన్నప్రసాద పంపిణీ చేశారు. వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి. సుగుణమ్మ, కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి, శనేశ్వర స్వామి వారి సేవకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

అక్రమ నల్లా కనెక్షన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిఆదేశం

మహబూబ్‌నగర్ , నవంబర్ 7, వుదయం*

అక్రమ నల్లా కనెక్షన్లపై ఉక్కుపాదం మోపాలని, అటువంటి వాటిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ అంశాలపై ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో ఒక ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కూడా పాల్గొని పలు కీలక విషయాలపై చర్చించారు. వేసవిలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి



వేసవికాలం పూర్తిగా ముగిసే వరకు ప్రజలకు ఎటువంటి తాగునీటి సమస్య రాకుండా చూసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఎస్ స్పష్టం చేశారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే స్పందించేలా ప్రత్యామ్నాయ వనరులను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీటి సరఫరా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సురేష్ గౌడ్

వట్‌పల్లి నవంబర్ 7 (వుదయం ప్రతినిధి)


దీపావళి పండుగను పురస్కరించుకొని వట్‌పల్లి మండల నాయకులు, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్ ప్రజలకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని



కోరారు.ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, అభివృద్ధి, సంతోషాలను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

చక్కని ఆరోగ్యం

మొటిమల సమస్య వేధిస్తోందా?



కొంతమంది ముఖంపై ఎంత వెతికినా ఒక్క మొటిమైనా కనిపించదు. మేకప్ మాయాజాలం లేకుండానే న్యాచురల్ బ్యూటీస్‌గా కనిపించేస్తుంటారు. ఇలాంటి వాళ్లను చూడగానే.. అందం కోసం ఎన్నెన్ని సౌందర్య చికిత్సలు తీసుకుంటారో అని పిస్తుంటుంది. నిజానికి ఈ మహిమంతా చికిత్సలు, చిట్కాల్లో కాదు.. వారు పాటించే రోజువారీ అలవాట్లలో ఉంటుందంటున్నారు నిపుణులు.

సరిగా ముఖాన్ని శుభ్రం చేసుకోకపోవడం కూడా మొటిమలు రావడానికి ఓ కారణమే అంటున్నారు నిపుణులు. ప్రత్యేకించి చెమట పట్టినప్పుడు, రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా ముఖం శుభ్రం చేసుకోవాలంటున్నారు. ఫలితంగా ముఖంపై దుమ్ము, జిడ్డుదనం తొలగిపోయి చర్మ రంధ్రాలు మూసుకుపోవు.. తద్వారా మొటిమలూ ఏర్పడవు. అయితే ఈ క్రమంలో చర్మతత్వానికి సరిపడే ఫేస్‌వాష్‌ను ఎంచుకోవడమూ ముఖ్యమేనని చెబుతున్నారు.

టాయిలెట్ సీటు కంటే మొబైల్ స్క్రీన్ ఎక్కువ అపరిశుభ్రంగా ఉంటుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఫోన్ మాట్లాడేటప్పుడు, మొబైల్‌ను తాకిన చేతులతోనే ముఖాన్ని ముట్టుకోవడం వల్ల ఈ క్రిములు ముఖం పైకి చేరి మొటిమలకు కారణమవుతాయట. ఈ సమస్య దరిచేరకుండా.. ఫోన్ స్క్రీన్‌ను ఎప్పటికప్పుడు శానిటైజర్‌తో శుభ్రం చేసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు.

చేతుల్ని పదే పదే ముఖానికి తాకించే అలవాటు కొంతమందికి ఉంటుంది. ఫలితంగా చేతులకున్న క్రిములు, మురికి ముఖం పైకి చేరి మొటిమలకు కారణమవుతాయట. అందుకే ముఖం కడుక్కునేటప్పుడు తప్ప అసలు చేతుల్ని ముఖానికి తాకించకుండా జాగ్రత్తపడమంటున్నారు నిపుణులు.

రోజూ వాడే క్రమంలో మన చర్మం, జుట్టు కుదుళ్లలో ఉన్న జిడ్డు దిండు కవర్ల పైకి చేరుతుంది. అది వాతావరణంలోని దుమ్మును ఆకర్షిస్తుంది. ఈ అపరిశుభ్రమైన దిండ్లనే ఎక్కువ రోజులు వాడడం, ఇతరులు వీటిని ఉపయోగించడం వల్ల ముఖంపై మొటిమలొస్తాయట.

కాబట్టి వారానికోసారైనా దిండ్ల కవర్లను మార్చుకోవడం, ఎవరి దిండు వారే వాడుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

మొటిమల బాధ లేకుండా ఉండాలంటే.. రోజువారీ తీసుకునే ఆహారం విషయంలోనూ కచ్చితంగా వ్యవహరించాలట. ఈ క్రమంలో ఆరోగ్యకరమైన ఆహారానికి అధిక ప్రాధాన్యమివ్వాలి.

కొంతమందిలో అధిక బరువూ మొటిమల సమస్యకు దారి తీసే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఇలాంటి వారి శరీరంలో ఆండ్రోజెన్లు, ఇన్సులిన్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయట. ఇవి మొటిమలు రావడానికి కారణమవుతాయట. కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవడం వల్ల ఆరోగ్యమే కాదు.. అందం కూడా దరి చేరుతుందని చెబుతున్నారు నిపుణులు.

ప్రపంచంలో చాలా చోట్ల వ్యాప్తి చెందుతున్న హెచ్5ఎన్1 వైరస్..

ఇటీవల ప్రపంచంలో చాలా చోట్ల హెచ్ 5ఎన్1 బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. సాధారణ జలుబు, ఫ్లూ లక్షణాల్లాగే ప్రారంభమయ్యే ఈ వైరస్ సంక్రమణ అరుదుగా మనుషులకు కూడా సోకే అవకాశం ఉంటుంది. అయితే మనుషుల మధ్య వ్యాప్తి చాలా అరుదుగా జరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ వ్యాధి సోకిన పక్షులతో సన్నిహితంగా ఉండేవారు మరింత అప్రమత్తంగా ఉండాలి. ప్రారంభ లక్షణాలను గుర్తించడం, ప్రమాదంలో ఉన్నవారు ఎవరో తెలుసుకోవడం, సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఇన్ఫెక్షన్ ముప్పును తగ్గించుకోవచ్చు. హెచ్ 5ఎన్1 బర్డ్ ఫ్లూ అంటే ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా వైరస్‌లో ఒక రకం. ఇది ప్రధానంగా వ్యాధి సోకిన పక్షులు, కోళ్లు, వాటి విసర్జనలు లేదా లాలాజలంతో సన్నిహితంగా ఉండటం ద్వారా వ్యాపిస్తుంది. కలుషితమైన పరిసరాలు, పౌల్ట్రీ ఫారాలు, లైవ్ బర్డ్ మార్కెట్ల ద్వారా కూడా వైరస్‌కు గురయ్యే అవకాశం ఉంటుంది. అరుదైన సందర్భాల్లో మనుషులకు, ఇతర జంతువులకు కూడా ఈ వైరస్ సోకుతుంది. వైరస్ సోకిన



పక్షులతో సన్నిహితంగా మెలిగిన తర్వాత హెచ్ 5ఎన్1 లక్షణాలు కనిపిస్తాయి. ప్రారంభ దశలో జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం, నీరసం, తలనొప్పి, కండరాల నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇవి సాధారణ జలుబు లేదా ఫ్లూ లక్షణాలను పోలి ఉండడంతో వైరస్‌ను ప్రారంభంలో గుర్తించడం కొంత కష్టంగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఇన్ఫెక్షన్ తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంటుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఊపిరి అందకపోవడం, ఛాతిలో నొప్పి, న్యుమోనియా, తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సహాయం తీసుకోవడం అవసరం. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తగ్గకుండా కొనసాగుతున్న అధిక జ్వరం లేదా శ్వాసకోశ లక్షణాలు మరింత తీవ్రమవుతుంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. హెచ్ 5ఎన్1 ఇన్ఫెక్షన్ కొన్ని సందర్భాల్లో వేగంగా తీవ్రతరం అవుతుందని ఆరోగ్య అధికారులు హెచ్చరిస్తున్నారు. పక్షులతో నిత్యం సన్నిహితంగా పనిచేసే వారికి హెచ్ 5ఎన్1 ముప్పు ఎక్కువగా ఉంటుంది. పౌల్ట్రీ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, పశువైద్యులు, లైవ్ బర్డ్ మార్కెట్‌లో పనిచేసేవారు, జంతు సంరక్షణ సిబ్బంది, అనారోగ్యంతో ఉన్న లేదా చనిపోయిన పక్షులను నిర్వహించే వ్యక్తులు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు కూడా మరింత అప్రమత్తంగా ఉండాలి.

ప్రీ డయాబెటిస్ సమస్య ఉందా.. ఉదయం అల్పాహారం కీలకం..



ప్రీడయాబెటిస్ ఉన్నవారు ఉదయం తీసుకునే అల్పాహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. రోజును సరైన ఆహారంతో ప్రారంభించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడమే కాకుండా, రోజంతా శక్తి స్థాయిలను స్థిరంగా ఉంచుకోవచ్చు. ముఖ్యంగా అధికంగా శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లకు బదులుగా ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న ఆహారాన్ని ఎంచుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదయం నిద్రలేచిన వెంటనే కొందరిలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీనిని డాన్ ఫినామినన్ గా పేర్కొంటారు. కార్టిసాల్, గ్రోత్ హార్మోన్ల ప్రభావంతో తెల్లవారుజామున సహజంగానే రక్తంలో చక్కెర పెరుగుతాయి. అందువల్ల ఉదయం తీసుకునే మొదటి భోజనం రోజంతా శరీరంలోని మెటబాలిక్ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండే అల్పాహారం తీసుకోవడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు స్థిరంగా ఉండటానికి, మధ్యాహ్నం సమయంలో శక్తి ఒక్కసారిగా తగ్గిపోకుండా ఉండటానికి సహాయపడుతుంది. ప్రీడయాబెటిస్‌లో శరీరంలోని కండరాలు, కొవ్వు కణజాలం, కాలేయంలోని కణాలు ఇన్సులిన్‌కు తక్కువగా స్పందిస్తాయి. ఫలితంగా రక్తంలోని గ్లూకోజ్‌ను నియంత్రించేందుకు ప్యాంక్రియాస్ ఎక్కువ ఇన్సులిన్‌ను విడుదల చేయాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో వైట్ బ్రెడ్, చక్కెర కలిపిన సిరియల్స్, ప్యాకెట్ జ్యూస్ వంటి శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే అల్పాహారం తీసుకుంటే రక్తంలో చక్కెర వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. దీనికి బదులుగా కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన సమతుల్యమైన అల్పాహారం తీసుకోవడం మంచిది. ఇలాంటి ఆహారం జీర్ణక్రియను నెమ్మదింపజేసి గ్లూకోజ్ రక్తంలోకి నెమ్మదిగా విడుదలయ్యేలా చేస్తుంది. దీనివల్ల అల్పాహారం తర్వాత మాత్రమే కాకుండా, ఆ తర్వాత తీసుకునే భోజనాల సమయంలో కూడా రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడే సెకండ్ మీల్ ఎఫెక్ట్ ఏర్పడుతుంది. ప్రీడయాబెటిస్ ఉన్నవారు తమ అల్పాహారంలో మూడు ముఖ్యమైన అంశాలను చేర్చేలా చూసుకోవాలి. మొదటిది అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్. రోజువారీ అల్పాహారంలో సుమారు 20 నుంచి 30 గ్రాముల ప్రోటీన్ ఉండేలా చూసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. రెండోది కరిగే, పులియబెట్టే ఫైబర్. సుమారు 8 నుంచి 10 గ్రాముల ఫైబర్ కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదింపజేయడంతోపాటు పేగుల్లోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాకు మద్దతు ఇస్తుంది. మూడోది ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు. ఇవి శరీర కణాలు ఇన్సులిన్‌కు స్పందించే విధానానికి సహాయపడతాయి. గుడ్లతో తయారు చేసిన కూరగాయల స్క్రాంబుల్ మంచి అల్పాహార ఎంపికగా ఉంటుంది. గుడ్లలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉండటంతోపాటు నాణ్యమైన ప్రోటీన్, కోలిన్ వంటి పోషకాలు ఉంటాయి. రెండు గుడ్లను పాలకూర, టమాటాలు వంటి కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు. దీనికి కొద్దిగా అవకాడో జోడించడం ద్వారా ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా లభిస్తాయి. కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉండటంతోపాటు నాణ్యమైన ప్రోటీన్, కోలిన్ వంటి పోషకాలు ఉంటాయి. రెండు గుడ్లను పాలకూర, టమాటాలు వంటి కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు. దీనికి కొద్దిగా అవకాడో జోడించడం ద్వారా ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా లభిస్తాయి. అయితే పరిమాణాన్ని నియంత్రించడం ముఖ్యం.

ఇన్‌స్టంట్ ఓట్స్‌కు బదులుగా స్టీల్-కట్ ఓట్స్‌ను ఎంచుకోవచ్చు. వీటిలో సహజమైన ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్ గ్లూకోజ్ ప్రతిస్పందనను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఓట్స్‌కు ఒక టేబుల్‌స్పూన్ చియా గింజలు, కొద్దిగా దాల్చిన చెక్కను జోడించవచ్చు. చియా గింజల ద్వారా ఫైబర్, ఒమెగా-3 కొవ్వు ఆమ్లాలు లభిస్తాయి. చక్కెర కలపని గ్రీక్ యోగర్ట్ లేదా పెరుగు కూడా మంచి ఎంపిక.

జీరో క్యాలరీలు అని చెప్పి కృత్రిమ స్వీటెనర్లను అధికంగా ఉపయోగిస్తున్నారా.. అయితే జాగ్రత్త..



చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా చాలామంది భావిస్తుంటారు. ముఖ్యంగా బరువు తగ్గాలని కోరుకునేవారు, మధుమేహం లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునేవారు వీటిని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అయితే వీటిని దీర్ఘకాలం తీసుకోవడం వల్ల కలిగే ప్రభావాలపై తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం కొన్ని కీలక విషయాలను వెల్లడించింది. కృత్రిమ స్వీటెనర్ల వినియోగం టైప్-2 మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యల ముప్పుతో సంబంధం కలిగి ఉంటుందని పరిశోధన సూచించింది. ఫ్రాంటియర్స్ ఆఫ్ న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ మెటా-విశ్లేషణలో అమెరికా, యూరప్, జపాన్‌కు చెందిన సుమారు 7.2 లక్షల మంది పెద్దల సమాచారాన్ని పరిశీలించారు. ఇందులో ఆరు వేర్వేరు అధ్యయనాల నుంచి సేకరించిన డేటాను విశ్లేషించారు. ముఖ్యంగా కృత్రిమ స్వీటెనర్లను పదేళ్లకు పైగా తీసుకున్నవారిలో టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం 31 శాతం అధికంగా ఉన్నట్లు అధ్యయనం గుర్తించింది. కృత్రిమ స్వీటెనర్లను తక్కువ క్యాలరీలు కలిగిన చక్కెర ప్రత్యామ్నాయాలుగా ఉపయోగిస్తారు. ఇవి డైట్ డ్రింక్స్, షుగర్-ఫ్రీ పానీయాలు, ప్రాసెస్డ్ ఫుడ్స్, కొన్ని పాల ఉత్పత్తుల్లో కూడా ఉంటాయి. అందువల్ల తాము తీసుకునే ఆహారంలో కృత్రిమ స్వీటెనర్లు ఉన్నాయా లేదా తెలుసుకోవడానికి ఉత్పత్తుల లేబుళ్లను పరిశీలించడం అవసరం. మధుమేహం లేదా రక్తంలో చక్కెర స్థాయిలకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు చక్కెర వినియోగాన్ని తగ్గించేందుకు కృత్రిమ స్వీటెనర్లను ఎంచుకుంటారు. అయితే వీటిని ఎక్కువ కాలం తీసుకోవడం వల్ల శరీరంలోని జీవక్రియపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశంపై మరింత క్లినికల్ పరిశోధన అవసరమని నిపుణులు చెబుతున్నారు. కృత్రిమ స్వీటెనర్ల అధిక వినియోగం పేగుల్లోని సూక్ష్మజీవుల సమతుల్యతను ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. గట్ మైక్రోబయోమ్‌లో మార్పులు చోటుచేసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. శరీరంలోని సాధారణ జీవక్రియ ప్రక్రియలకు కూడా అంతరాయం కలిగే అవకాశం ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. పేగుల్లోని మంచి బ్యాక్టీరియా వైవిధ్యం తగ్గడం వల్ల శరీరంలో స్వల్పస్థాయి వాపు లేదా ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది. ఇది దీర్ఘకాలం కొనసాగితే క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి జీవనశైలి సంబంధిత వ్యాధుల ముప్పును పెంచే అవకాశం ఉంటుంది. కృత్రిమ స్వీటెనర్లు ఆకలి, ఆహారం తీసుకోవాలనే కోరికను నియంత్రించే శరీర వ్యవస్థలపై కూడా ప్రభావం చూపిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆకలి, శక్తి వినియోగాన్ని నియంత్రించడంలో ఘ్రెలిన్, లెప్టిన్ వంటి హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి. వీటి సంకేతాల్లో మార్పులు ఆహార ఎంపికలు, ఆకలి స్థాయిలపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. మెటబాలిక్ సిండ్రోమ్ అంటే శరీరంలోని సాధారణ జీవక్రియ పనితీరులో ఏర్పడే సమస్య. ఇందులో రక్తంలో చక్కెర స్థాయిలు, నడుము చుట్టు కొలత, కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి అంశాలు ప్రభావితమవుతాయి. ఈ పరిస్థితి ఉన్నవారిలో టైప్-2 మధుమేహం, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అయితే కృత్రిమ స్వీటెనర్లు నేరుగా మధుమేహానికి కారణమవుతాయని ఈ అధ్యయనం నిరూపించలేదు.

బరువు తగ్గేందుకు ఎలాంటి ఆహారాలను తినాలి.. కేలరీలను లెక్కించాలా..

బరువు తగ్గేందుకు చాలా మంది కేలరీలను లెక్కించడం, ఆహారం పరిమాణాన్ని తగ్గించడం, ఆకలిని నియంత్రించడం వంటి పద్ధతులను అనుసరిస్తుంటారు. అయితే వీటికి భిన్నంగా ఆహారంలో ఎలాంటి పదార్థాలను ఎంచుకుంటున్నామన్నదే కీలకమని తాజా అధ్యయనం సూచిస్తోంది. తక్కువ కొవ్వు, పూర్తిగా మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవడం ద్వారా కేలరీలను ప్రత్యేకంగా లెక్కించాల్సిన అవసరం లేకుండానే వాటి వినియోగాన్ని తగ్గించుకోవడంతో పాటు బరువును నియంత్రించుకోవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. 16 వారాల పాటు సాగిన క్లినికల్ ట్రయల్‌లో అధిక బరువు ఉన్న పెద్దలను పరిశీలించారు. ఇందులో ఒక వర్గానికి పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, పప్పుధాన్యాలపై ఆధారపడిన తక్కువ కొవ్వు శాకాహార ఆహారాన్ని అందించారు. మరో వర్గం తమ సాధారణ ఆహారపు అలవాట్లను కొనసాగించింది. ముఖ్యంగా ఏ వర్గానికీ కేలరీల పరిమితిని విధించలేదు. ఎంత ఆహారం తినాలో కూడా నిర్దేశించలేదు. అధ్యయనంలో తక్కువ కొవ్వు శాకాహార ఆహారం తీసుకున్నవారు రోజుకు సగటున 357 కేలరీలు తక్కువగా తీసుకున్నట్లు గుర్తించారు. అయినప్పటికీ వారు తినే ఆహారం మొత్తం బరువులో గణనీయమైన మార్పు కనిపించలేదు. అంటే ఆహారం పరిమాణం పెద్దగా తగ్గించకుండానే కేలరీల వినియోగం తగ్గింది. దీనికి ప్రధాన కారణం ఎనర్జీ డెన్సిటీ అని పరిశోధకులు పేర్కొన్నారు. అంటే ఒక గ్రాము ఆహారంలో ఎన్ని కేలరీలు ఉన్నాయన్నది. కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు వంటి మొక్కల ఆధారిత ఆహారాల్లో నీరు, ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల వాటిలో ప్రతి గ్రాముకు ఉండే కేలరీలు సాధారణంగా తక్కువగా ఉంటాయి. దీంతో కడుపు నిండేంత ఆహారం తీసుకున్నప్పటికీ మొత్తం కేలరీల వినియోగం తక్కువగా ఉంటుంది. అధ్యయనం ప్రకారం శాకాహార ఆహారం తీసుకున్నవారి ఆహారంలో ఎనర్జీ డెన్సిటీ సుమారు 30 శాతం తగ్గింది. ఎనర్జీ డెన్సిటీ ఎంత ఎక్కువగా తగ్గిందో, అంత ఎక్కువ బరువు తగ్గడలతో సంబంధం ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. కేలరీల వినియోగంలో వచ్చిన మార్పులను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కూడా ఈ సంబంధం కొనసాగింది. శాకాహార ఆహారంలో మాంసం, పాల ఉత్పత్తులు, గుడ్లు వంటి అధిక కేలరీల సాంద్రత కలిగిన జంతు ఆధారిత ఆహారాలను తగ్గించి, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి తక్కువ కేలరీలు కలిగిన ఆహారాలను ఎక్కువగా తీసుకున్నారు. వీటిలో నీరు, ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల తక్కువ కేలరీలతోనే ఎక్కువ పరిమాణంలో ఆహారం తీసుకునే అవకాశం ఉంటుంది. ఆహారంలోని ఎనర్జీ డెన్సిటీ మన ఆకలి, తృప్తిపై కూడా ప్రభావం చూపిస్తుంది. తక్కువ ఎనర్జీ డెన్సిటీ కలిగిన ఆహారాన్ని తీసుకున్నప్పుడు శరీరంలోని సహజమైన ఆకలి నియంత్రణ సంకేతాలు మనకు అనుకూలంగా పనిచేస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఫలితంగా కడుపు నిండిన భావన కలిగినప్పటికీ మొత్తం కేలరీల వినియోగం తగ్గుతుంది. బరువు తగ్గేందుకు సాధారణంగా చిన్న పరిమాణాల్లో తినాలని, కేలరీలను కచ్చితంగా లెక్కించాలని సూచిస్తుంటారు. అయితే ఈ అధ్యయనం ఆహారం పరిమాణాన్ని తగ్గించడం కంటే, ప్లేట్‌లో ఉండే ఆహారాల స్వభావాన్ని మార్చడం మరో మార్గంగా ఉంటుందని సూచిస్తోంది.



ఒకే రకమైన నొప్పిని వ్యక్తులు వేర్వేరుగా అనుభవిస్తారు

ఒకే రకమైన గాయం ఇద్దరికి అయినప్పటికీ.. ఒకరికి తీవ్రమైన నొప్పి అనిపిస్తే, మరొకరు అదే గాయాన్ని తక్కువ నొప్పితోనే భరిస్తారు. అలాగే ఒకరు త్వరగా కోలుకుంటే, మరొకరికి పూర్తిగా కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. గాయం తీవ్రత ఒక్కటే నొప్పిని, కోలుకునే వేగాన్ని నిర్ణయించదని నిపుణులు చెబుతున్నారు. మెదడు, నరాలు, జన్యువులు, వయసు, ఆరోగ్య పరిస్థితులు, ఒత్తిడి, చికిత్స, పునరావాసం వంటి అనేక అంశాలు నొప్పి అనుభూతిని, రికవరీని ప్రభావితం చేస్తాయి. శరీరంలోని కణజాలం దెబ్బతిన్నప్పుడు నొప్పిని గుర్తించే ప్రత్యేక నరాల చివరలు స్పందిస్తాయి. వేడి, ఒత్తిడి లేదా కణజాలానికి జరిగిన నష్టం వంటి ప్రమాదకరమైన ఉద్దీపనలను ఇవి గుర్తించి, పరిధీయ నరాలు, వెన్నుపాము ద్వారా మెదడుకు సంకేతాలను పంపిస్తాయి. ఆ సంకేతాలను మెదడు విశ్లేషించి నొప్పిగా అనుభూతి చెందేలా చేస్తుంది. అయితే ఈ నొప్పి తీవ్రత కేవలం గాయం ఎంత పెద్దదన్నదానిపైనే ఆధారపడదు. జన్యువులు, వయసు, ఆరోగ్య పరిస్థితులు, ఒత్తిడి, భయం, గత అనుభవాలు, అంచనాలు, సామాజిక మద్దతు వంటి అంశాలు కూడా ప్రభావం చూపుతాయి. నొప్పి అనేది కేవలం శరీరంలో కణజాలం దెబ్బతిన్నదానికి కొలమానం కాదు. ఇది శారీరక, మానసిక, సామాజిక అంశాల కలయికతో ఏర్పడే వ్యక్తిగత అనుభవం. అందుకే ఒకే రకమైన గాయం ఉన్న ఇద్దరు వ్యక్తులు పూర్తిగా భిన్నమైన స్థాయిలో నొప్పిని అనుభవిస్తారు. నొప్పి ప్రధానంగా వివిధ విధానాల్లో కనిపిస్తుంది. కణజాలం దెబ్బతినడం లేదా వాపు కారణంగా వచ్చే నొప్పిని నోసిసెప్టివ్ పెయిన్ అంటారు. నరాల వ్యవస్థకు నష్టం కలిగినప్పుడు వచ్చే నొప్పిని న్యూరోపాథిక్ పెయిన్ అంటారు. స్పష్టమైన కణజాల లేదా నరాల నష్టం లేకపోయినా నొప్పిని ప్రాసెస్ చేసే విధానంలో మార్పుల వల్ల కలిగే నొప్పిని నోసిప్లాస్టిక్ పెయిన్‌గా పేర్కొంటారు. నొప్పిని ఎంత తీవ్రంగా అనుభవిస్తామన్నదానిలో నాడీ వ్యవస్థ, జన్యువులు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. నొప్పి సంకేతాలను నియంత్రించే అనేక రసాయనాలు, రిసెప్టర్లు, నాడీ మార్గాలు శరీరంలో ఉంటాయి. వీటి స్పందనలో వ్యక్తుల మధ్య జన్యుపరమైన తేడాలు ఉంటాయి. నరాల చివరల సున్నితత్వం, హార్మోన్లు, శరీరంలోని వివిధ రసాయనాల ప్రభావం మారడం వల్ల కూడా ఒకే గాయానికి ఇద్దరు వ్యక్తులు భిన్నంగా స్పందిస్తారు. వయసు, ఇప్పటికే ఉన్న ఆరోగ్య సమస్యలు కూడా నొప్పి, రికవరీపై ప్రభావం చూపుతాయి. మధుమేహం, ఆస్టియోపోరోసిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక సమస్యలు ఉన్నవారు గాయానికి ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులతో పోలిస్తే భిన్నంగా స్పందిస్తారు. ముఖ్యంగా మధుమేహం కారణంగా ఎక్కువకాలం రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉంటే పరిధీయ నరాలు దెబ్బతినే అవకాశం ఉంటుంది. దీనివల్ల నొప్పి, తిమ్మిరి, జలదరింపు లేదా స్పర్శ, వేడి, నొప్పిని గుర్తించే సామర్థ్యం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. నొప్పి తక్కువగా ఉందని గాయం కూడా చిన్నదే అని భావించడం సరికాదు. నరాల స్పందన తగ్గిపోయిన వ్యక్తికి తీవ్రమైన గాయం అయినప్పటికీ పెద్దగా నొప్పి అనిపించదు. మరోవైపు బయటకు కనిపించే గాయం చిన్నదిగా ఉన్నప్పటికీ కొంతమందికి తీవ్రమైన నొప్పి ఉంటుంది. ఒకేలా కనిపించే రెండు గాయాల వల్ల శరీరం లోపల జరిగే నష్టం కూడా వేర్వేరుగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో సూక్ష్మస్థాయిలో జరిగిన నష్టం వెంటనే సాధారణ పరీక్షల్లో కనిపించదు. రక్తనాళాలకు నష్టం, శరీరంలోని కొన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా తగ్గడం, అంతర్గత రక్తస్రావం లేదా అధిక రక్తనష్టం వంటి అంశాలు గాయం తర్వాత పరిస్థితి ఎలా మారుతుందన్నదానిపై ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా తలకు గాయం అయినప్పుడు బయటకు కనిపించే గాయం తీవ్రతను బట్టి లోపల పరిస్థితిని అంచనా వేయడం సాధ్యం కాదు.



తలకు గాయం అయినప్పుడు నొప్పి ఎంత ఉందన్నదాని కంటే వైద్య సహాయం ఎంత త్వరగా అందిందన్నది కూడా చాలా ముఖ్యం. మెదడు గాయాల్లో రక్తస్రావం, వాపు, గాయాలు లేదా మెదడు పనితీరును ప్రభావితం చేసే ఇతర మార్పులు సంభవిస్తాయి. కొన్ని లక్షణాలు వెంటనే కనిపించవు. లేదా కొంత సమయం తర్వాత మరింత స్పష్టంగా మారుతాయి. అందువల్ల తలకు గాయం అయిన తర్వాత పరిస్థితిని నిర్లక్ష్యం చేయకుండా అవసరమైతే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలి. గాయం స్వభావం, తీవ్రతను బట్టి చికిత్స మారుతుంది. కొన్ని మెదడు గాయాల్లో రక్తస్రావం లేదా మెదడుపై ఒత్తిడి పెరగడం వంటి పరిస్థితులు ఉంటే అత్యవసర చికిత్స లేదా శస్త్రచికిత్స అవసరం అవుతుంది. ముఖ్యంగా తీవ్రమైన తల గాయాల్లో చికిత్స ఆలస్యం కాకుండా చూడటం కీలకం. సమయానికి వైద్య సహాయం, సరైన చికిత్స, పునరావాసం రికవరీపై ప్రభావం చూపుతాయి. నొప్పి అనుభూతిలో ఒత్తిడి, భయం, మానసిక స్థితి కూడా పాత్ర పోషిస్తాయి. ఒక వ్యక్తి గాయం గురించి ఎంత భయపడుతున్నాడు, గతంలో అలాంటి నొప్పిని ఎలా అనుభవించాడు, ప్రస్తుతం ఎంత ఒత్తిడిలో ఉన్నాడు, గాయం తర్వాత ఏం జరుగుతుందనే అంచనాలు ఎలా ఉన్నాయి వంటి అంశాలు నొప్పి అనుభూతిని ప్రభావితం చేస్తాయి. అయితే దీని అర్థం నొప్పి కేవలం మనసులోనే ఉందని కాదు. నొప్పిని గుర్తించడం, నియంత్రించడం, అనుభవించడం వంటి ప్రక్రియల్లో మెదడు కీలక పాత్ర పోషిస్తుంది. మానసిక పరిస్థితి చికిత్స, ఫిజియోథెరపీ, మందుల వినియోగం, పునరావాస కార్యక్రమాలను వ్యక్తి ఎంతపరకు పాటిస్తాడన్నదానిపైనా ప్రభావం చూపిస్తాయి. ఎక్కువకాలం కొనసాగే గాయాల నుంచి కోలుకునే సమయంలో కుటుంబ సభ్యులు, స్నేహితుల నుంచి లభించే సామాజిక మద్దతు కూడా ముఖ్యమైనదిగా మారుతుంది.

టాటా పవర్ భూమిపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టు కొట్టివేసింది

తోకరవాడి ఆనకట్ట వద్ద భూమి స్వాధీనం టాటా పవర్ జలవిద్యుత్ ప్రాజెక్టులకు నష్టం కలిగిస్తుందని, ప్రైవేటు సంస్థకు ప్రయోజనం చేకూర్చే చర్యగా ఉందని ముంబై ఉన్నత న్యాయస్థానం పేర్కొంది



దెస్క్ రిపోర్టర్ ముంబైలోని ఉన్నత న్యాయస్థానం, పుణెలోని తోకరవాడి ఆనకట్ట సమీపంలో టాటా పవర్ కంపెనీ లిమిటెడ్‌కు చెందిన 84 హెక్టార్ల భూమిని స్వాధీనం చేసుకుని ప్రైవేటు ఆయుర్వేద ఉత్పత్తుల కేంద్రానికి ఇవ్వాలన్న మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేసింది. ఈ భూమి స్వాధీనంతో టాటా పవర్ జలవిద్యుత్ ప్రాజెక్టులకు నష్టం కలిగి, ప్రైవేటు సంస్థకు ప్రయోజనం చేకూరేలా ప్రయత్నించారని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. న్యాయమూర్తులు మనీష్ పితళే, శ్రీరామ్ శిర్సాట్‌ల ధర్మాసనం సాధారణ భూసేకరణ చట్టంలోని విధానాన్ని పక్కనబెట్టి మహారాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి చట్టాన్ని తప్పుగా ప్రయోగించారని తేల్చింది. తోకరవాడి ఆనకట్ట జలాశయంలోని రెండు భాగాలతో కూడిన ఈ భూమిని 1911 నుంచి 1930 మధ్య జలవిద్యుత్ ప్రాజెక్టుల కోసం టాటా పవర్ పూర్వీక సంస్థకు బదలాయించారు. టాటా పవర్ ప్రస్తుతం 75 మెగావాట్ల భివ్‌పురి జలవిద్యుత్ కేంద్రాన్ని నిర్వహిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం ప్రకారం మరో వెయ్యి మెగావాట్ల పంప్ స్టోరేజ్ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తోంది. ప్రతిపాదిత మహర్షి వేదోద్ధారక ఫౌండేషన్ ప్రాజెక్టుకు ఇప్పటికే సుమారు 126 హెక్టార్ల పక్క భూమిని కేటాయించారు. ఆ ప్రాజెక్టులో ఆయుర్వేద ఉత్పత్తుల కేంద్రం, వెల్‌నెస్ కేంద్రం, కళాశాల ఉన్నాయి. ఫౌండేషన్ మరింత 84 హెక్టార్ల భూమిని కోరింది. ప్రభుత్వం 3 మార్చి 2025న ఈ భూమిని పారిశ్రామిక ప్రాంతంగా ప్రకటించి, మరుసటి రోజే స్వాధీనం ప్రక్రియ ప్రారంభానికి ప్రభుత్వ ఉత్తర్వు జారీ చేసింది.

మహారాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ టాటా పవర్‌కు కారణాలు చూపాలంటూ నోటీసు ఇచ్చింది. ఆ నోటీసును సవాలు చేస్తూ కంపెనీ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. స్వాధీనం నోటీసులో భూమి ఉపయోగంలో లేదని ఎలాంటి నిర్ధారణ లేదని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత అధికారులు భూమి నిజంగా ఖాళీగా ఉందా అనే విషయాన్ని కూడా పరిశీలించలేదు. అసలు స్వాధీనం ఉద్దేశించిన జలవిద్యుత్ అవసరాలకే భూమి ఇంకా వినియోగంలో ఉందని, టాటా పవర్ ప్రతిపాదించిన పంప్ స్టోరేజ్ ప్రాజెక్టుకు కూడా అది అవసరమని న్యాయస్థానం గుర్తించింది. నవంబర్ 2023లో ఉన్నతస్థాయి కమిటీ ఫౌండేషన్ అభ్యర్థనను తిరస్కరించినప్పటికీ, ఆ తరువాత మంత్రివర్గ ఉపసమితి పారిశ్రామిక అభివృద్ధి చట్టం కింద భూమిని స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. ప్రతిపాదిత కార్యక్రమాలకు ప్రజా ప్రయోజనం ఉందా అనే ప్రశ్నను కూడా ధర్మాసనం లేవనెత్తింది. సౌందర్య అభివృద్ధి, వేద మంత్రోచ్చారణ, భూమి రెండు భాగాలను కలిపే వంతెనల కోసం భూమి కావాలని ఫౌండేషన్ తెలిపింది. టాటా పవర్ వాదనను సమర్థించిన ధర్మాసనం కంపెనీ బలమైన వాదనను సమర్పించిందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ 3, 4 మార్చి 2025నాటి నోటిఫికేషన్లు, 7 మార్చిన కారణాలు చూపాలంటూ జారీ చేసిన నోటీసు, ఉపవిభాగాధికారి ఎదుట పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియ మొత్తాన్ని రద్దు చేసింది.

బంగారం కొనుగోళ్ల జోరు

60 వేల కోట్ల బంగారం కొనుగోలు

న్యూస్ రిపోర్టర్ ధనత్రయోదశి రోజున దేశవ్యాప్తంగా సుమారు 60 వేల కోట్ల రూపాయల బంగారం కొనుగోలు జరిగి ఉండొచ్చని ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమె [illegible] ాథమికంగా అంచనా వేసింది. బంగారం ధర పది గ్రాములకు సుమారు లక్ష 42 వేల రూపాయలకు చేరినా కొనుగోలు ఉత్సాహం తగ్గలేదు.

ఓపెన్‌ఏఐ నిధులు

ఓ [illegible] పెన్‌ఏఐ సుమారు $11 బిలియన్ డాలర్ల కొత్త నిధుల సమీకరణలో తొలి భాగాన్ని పూర్తి చేసింది. ఈ రౌండ్‌లో సంస్థ విలువ $1.25 ట్రిలియన్ డాలర్లుగా లెక్కించారు. శుక్రవారం నాటికి నిధులు సంస్థ ఖాతాకు బదిలీ అయ్యాయని, సమాచారం బహిరంగం కానందున పేర్లు వెల్లడించవద్దని కోరిన వ్యక్తులు తెలిపారు. మిగిలిన నిధుల సమీకరణతో మొత్తం మొత్తం $20 బిలియన్ డాలర్ల వరకు పెరగవచ్చని, రాబోయే వారాల్లో ఆ ప్రక్రియ పూర్తవుతుందని ఒకరు చెప్పారు. కృత్రిమ మేధ అభివృద్ధి సంస్థ ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ప్రణాళికలను వాయిదా వేసిన తర్వాత, పెద్ద నిధుల రౌండ్ కోసం నెలకుపైగా చర్చలు జరుపుతోంది. ఓపెన్‌ఏఐ తాలుత $30 బిలియన్ డాలర్లు లేదా అంతకంటే ఎక్కువను, $1.4 ట్రిలియన్ డాలర్ల విలువతో సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కృత్రిమ మేధ రంగంలోని షేర్లలో భారీ పతనం నేపథ్యంలో ఆ ప్రణాళికను తగ్గించినట్లు బ్లూమ్‌బర్గ్ న్యూస్ తెలిపింది. కోట్యూ మేనేజ్‌మెంట్, టీ. రో ప్రైస్ తొలి దశలో పెట్టుబడి పెట్టాయి. సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ కార్పొరేషన్, సీక్వోయా క్యాపిటల్, ఫౌండర్స్ ఫండ్, ఆండ్రీసెన్ హోరోవిట్జ్ కూడా రౌండ్‌లో పాల్గొన్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన పెట్టుబడిదారుల సమూహ్య కూడా చేరిందని బ్లూమ్‌బర్గ్ న్యూస్ పేర్కొంది. అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు, రిటైల్ పెట్టుబడిదారుల నుంచి నిధులు సమీకరించేందుకు ఓపెన్‌ఏఐ పెట్టుబడి బ్యాంకులతో కలిసి పనిచేస్తోంది.

సాంగలీ సాతారా కర్మాగారాలకు కొల్హాపూర్ చెరకు ధర డిమాండ్

ధర ప్రకటించకపోతే సాంగలీ కర్మాగారాల పొగగొట్టాలు మూసివేస్తామని శెట్టి హెచ్చరిక



న్యూస్ ప్రతినిధి సాంగలీ జిల్లాలోని చక్కెర కర్మాగారాలు చెరకు ధరను ప్రకటించకపోతే రెండు రోజుల్లో వాటి పొ [illegible] ూమసివేసే ఉద్యమం చేపడతామని స్వాభిమాని రైతు సంఘం నేత రాజూ శెట్టి హెచ్చరించారు. సాంగలీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. కొల్హాపూర్ తరహాలో సాంగలీ జిల్లాలోని కర్మాగారాలు కూడా చెరకు ధర ప్రకటించాలని శెట్టి డిమాండ్ చేశారు. మంత్రి హసన్ ముష్రిఫ్ తమతో చర్చించి కొల్హాపూర్‌లో చెరకు ధరను నిర్ణయించారని శెట్టి తెలిపారు. ఈ ధర కొల్హాపూర్, సాంగలీ, సాతారా జిల్లాలకు వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. ఈ నిర్ణయం కోసం స్వాభిమాని రైతు సంఘం పూణేబెంగళూరు రహదారిపై కిణీ టోల్‌గేట్ వద్ద వరుసగా 62 గంటలు ఆందోళన నిర్వహించింది. కొల్హాపూర్ విధానాన్ని సాంగలీ కర్మాగారాలకు వర్తింపజేయాలని ప్రభుత్వంతో జరిగిన చర్చలో కోరినట్లు ఆయన చెప్పారు. ఆ ప్రతిపాదనకు సానుకూల స్పందన వచ్చిందన్నారు. కొల్హాపూర్ విధానం ప్రకారం కోతలు లేకుండా మొదటి చెల్లింపుగా టన్నుకు 3900 రూపాయలు, కర్మాగారం మూసివేసే సమయంలో 100 రూపాయలు, నిర్ణయించిన ధరకు అదనంగా 200 రూపాయలు చెల్లించే నిబంధన ఉందని శెట్టి వివరించారు. దీంతో మొత్తం టన్నుకు 4200 రూపాయలు అవుతాయని చెప్పారు. ఇదే ధరను సాంగలీ, సాతారా జిల్లాల్లోని కర్మాగారాలు కూడా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇస్లాంపూర్‌లో సాంగలీకి చెందిన కొంతమంది కర్మాగార యజమానులతో చర్చలు జరిగాయని శెట్టి వెల్లడించారు. కొల్హాపూర్ తరహా ధర చెల్లించేందుకు వారు అంగీకారం తెలిపారని, చాలా మంది కర్మాగార యజమానుల వైఖరి కూడా సానుకూలంగా ఉందని అన్నారు.

స్వాభిమాని రైతు సంఘం కార్యకర్తలు ఎమ్మెల్యే జయంత్ పాటిల్‌తోనూ చర్చించారు. ముంబై నుంచి తిరిగివచ్చిన రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటానని పాటిల్ చెప్పినట్లు శెట్టి తెలిపారు. రెండు రోజుల గడువు ముగిసిన తర్వాత కూడా ధర ప్రకటించకపోతే కర్మాగారాల పొగగొట్టాలను మూసివేసే ఉద్యమం ప్రారంభిస్తామని శెట్టి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పదాధికారి సందీప్ రాజోబాతో పాటు ఇతర పదాధికారులు పాల్గొన్నారు. కర్మాగారాల నుంచి ధర ప్రకటన రావడమే తదుపరి చర్యను నిర్ణయించే అంశంగా సంఘం పేర్కొంది. టన్నుకు 4200 రూపాయల ధర ఇవ్వాలని బీజేపీ మద్దతుగల కొన్ని సంఘాలు డిమాండ్ చేశాయని శెట్టి చెప్పారు. ప్రభుత్వం వారి డిమాండ్ ప్రకారం కర్మాగారాలను ఆ ధర చెల్లించేలా చేస్తే, సంబంధిత కర్మాగార యజమానులను స్వాభిమాని రైతు సంఘం బహిరంగంగా సత్కరిస్తుందని ఆయన ప్రకటించారు. చెరకు ధరపై సాంగలీ కర్మాగారాల ప్రకటనకు రెండు రోజుల గడువు విధించిన శెట్టి, ధర రాకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని స్పష్టం చేశారు. కొల్హాపూర్‌లో నిర్ణయించిన ధరకు సాంగలీ, సాతారా జిల్లాల కర్మాగారాలు కూడా చెల్లించాలన్నదే సంఘం ప్రధాన డిమాండ్‌గా ఉంది.

ఎనిమిది ఫైనలిస్టులను ఓడించి ఇంటెలీక్వాంట్

ఏఐ విజయం సాధించింది



బ్యూరో విలేఖరి దుబాయ్ ఫిన్‌టెక్ సమ్మిట్‌లో ఫిన్‌టెక్ వరల్డ్‌కప్ ట్రోఫీని జోధ్‌పూర్‌కు చెందిన స్టార్టప్ ఇంటెలీక్వాంట్ ఏఐ గెలుచుకుంది. మోసం గుర్తింపు, ఆర్థిక ముప్పుల భరోసా కోసం ఈ సంస్థ కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాలను అందిస్తోంది. పోటీలో ప్రప [illegible] ర్హత సాధించిన ఎనిమిది ఫైనలిస్టులు తలపడగా, జోర్డాన్, బ్రెజిల్, అమెరికా, దక్షిణాఫ్రికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన సంస్థలు కూడా పాల్గొన్నాయి. ఆ పోటీలో ఇంటెలీక్వాంట్ ఏఐ విజయం సాధించింది. మార్వాడీ క్యాటలిస్ట్స్ మద్దతుతో నడుస్తున్న ఈ స్టార్టప్ తరఫున వ్యవస్థాపకులు సీఏ కపిల్ దేవ్ సోనీ, సీఏ ప్రియాంక బైరాఠీ కలిసి న్యాయనిర్ణేతల ముందు విజేత పిచ్‌ను ప్రదర్శించారు. వ్యాపార మోసాల అవకాశాలను ముందుగానే గుర్తించే విధానాన్ని వారు వివరించారు. కృత్రిమ మేధను ఆడిట్, ముప్పుల అంచనా నైపుణ్యాలతో కలిపితే సంస్థలకు ఆర్థిక లీకేజీలను గుర్తించడం సాధ్యమవుతుందని వ్యవస్థాపకులు తెలిపారు. అలాగే వ్యాపార నష్టభయాలను అంచనా వేసి, అంతర్గత నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేయవచ్చని చెప్పారు. మోసాల గుర్తింపు నుంచి ఆర్థిక నియంత్రణల బలోపేతం వరకు పరిష్కారం పనిచేసే విధానాన్ని పిచ్‌లో వివరించారు. ఎనిమిది ఫైనలిస్టుల పోటీలో న్యాయనిర్ణేతల ముందు చేసిన ఈ సమగ్ర ప్రదర్శనే ఇంటెలీక్వాంట్ ఏఐ విజయానికి ఆధారమైంది. ఈ విజయంతో బ్లూసిటీ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థకు అంతర్జాతీయ వేదికపై కొత్త గుర్తింపు లభించిందని మార్వాడీ క్యాటలిస్ట్స్ వ్యవస్థాపకుడు సుశీల్ శర్మ అన్నారు. దుబాయ్ సమ్మిట్‌లో లభించిన ట్రోఫీ ఆ గుర్తింపును నమోదు చేసింది.

క్యాట్ ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే ఉమరియా జిల్లాలో వ్యాపారం 25 శాతం పెరిగింది

ధన్‌తేరస్ రోజున ఉమరియా వ్యాపారం 10 కోట్లు దాటింది

రిపోర్టర్ డెస్క్ ధన్‌తేరస్ సందర్భంగా ఉ [illegible] ్లాలో 10 కోట్ల రూపాయలకు మించిన వ్యాపారం జరిగింది. క్యాట్ ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే ఈసారి వ్యాపారం సుమారు 25 శాతం పెరిగింది. బంగారం, వెండి ఆభరణాలు, నాణేల కొనుగోళ్లే అత్యధికంగా సాగాయి. ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల విక్రయాలు కూడా వ్యాపారాన్ని పెంచాయి. ధన్‌తేరస్ రోజున ఉదయం నుంచే మార్కెట్లలో కొనుగోలుదారుల రద్దీ కనిపించింది.

కొనుగోలు శుభప్రదమనే సంప్రదాయం కారణంగా ప్రజలు తమ సామర్థ్యానికి అనుగుణంగా వస్తువులు కొన్నారు. ద్రవ్యోల్బణం, బంగారంవెండి ధరలు అధికంగా ఉన్నప్పటికీ ప్రజలు ఆభరణాలు, నాణేలు, ఇతర వస్తువులు కొనుగోలు చేశారు. కూడా బాగున్నాయి. అయితే బంగారం గిరాకీ తక్కువగా ఉంది. ఆ విభాగంలోని మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వెండి, వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులతో దుకాణదారులకు ఆశించిన స్థాయిలో రోజువారీ గృహోపకరణాల విక్రయాలు పోలిస్తే ఫర్నిచర్, అలంకరణ సామగ్రికి కొనుగోలుదారులు రాలేదు.

బంగారం, వెండి కొనుగోళ్లకు అత్యధిక గిరాకీ

- వ్యాపారం 10 కోట్లు దాటింది.
- వ్యాపారం 25 శాతం పెరిగింది.
- బంగారం, వెండి ఆభరణాలకు గిరాకీ పెరిగింది.
- వాహనాల విక్రయాలు తోడయ్యాయి.
- బంగారం, వెండి కొనుగోళ్లు ముందంజలో ఉన్నాయి.
- వాహనాల విక్రయాలు కూడా పెరిగాయి.



కొనుగోళ్లను శుభకార్యంగా భావించే ధంతేరస్ సంప్రదాయం కారణంగా ప్రజలు తమ సామర్థ్యానికి అనుగుణంగా వస్తువులు కొనుగోలు చేశారు. ఉదయం నుంచే మార్కెట్లలో రద్దీ కనిపించింది. ద్రవ్యోల్బణం, బంగారంవెండి ధరలు పెరిగినా ఈ కొనుగోలు ధోరణి కొనసాగింది. మార్కెట్ మొత్తం వ్యాపారం గత ఏడాదితో పోలిస్తే సుమారు 25% పెరిగిందని క్యాట్ అధ్యక్షుడు కీర్తి సోనీ తెలిపారు.

బంగారం, వెండి, వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులతో పోలిస్తే ఫర్నిచర్, అలంకరణ వస్తువులకు గిరాకీ తక్కువగా ఉంది. ఆ దుకాణాలకు ఆశించిన స్థాయిలో కొనుగోలుదారులు రాలేదు.

వోల్టాస్‌కు సునీల్ ఛైర్మన్

న్యూస్ నివేదిక వోల్టాస్‌లో నాయకత్వ మార్పు జరగనుంది. ఛై [illegible] మెల్ ఎన్.టాటా 11 నవంబర్ 2026న పదవీ విరమణ చేయనున్నారు. టాటా గ్రూప్ మార్గదర్శకాల ప్రకారం 70 ఏళ్ల వయసు పూర్తికావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. వోల్టాస్ బోర్డు నోయెల్ టాటాను 12 నవంబర్ 2026 నుంచి గౌరవ ఛైర్మన్‌గా నియమించాలని నిర్ణయించింది. రోజువారీ నిర్వహణలో ఆయన ఉండరు. అనుభవం, మార్గదర్శకత్వం, సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ హోదా కొనసాగుతుంది. టాటా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ప్రస్తుత మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సునీల్ డిసూజాను వోల్టాస్ కొత్త ఛైర్మన్‌గా బోర్డు నియమించింది. సునీల్ డిసూజా 12 నవంబర్ 2026న బాధ్యతలు చేపడతారు. ఆయన నాయకత్వంలో టాటా సాల్ట్, టాటా టీ, టెట్లీ, టాటా సంపన్న బ్రాండ్ల వ్యాపారం కొనసాగుతోంది. కంపెనీస్ చట్టం, 2013 ప్రకారం 70 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసున్న వ్యక్తిని ప్రత్యేక తీర్మానం లేకుండా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లేదా పూర్తికాల డైరెక్టర్‌గా నియమించలేరు, కొనసాగించలేరు. 12 నవంబర్ 1956న జన్మించిన నోయెల్ టాటా 12 నవంబర్ 2026న 70 ఏళ్ల వయసుకు చేరుకుంటారు. నోయెల్ టాటా 2003 నుంచి వోల్టాస్‌తో అనుబంధంగా ఉన్నారు. 2017లో ఆయన కంపెనీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా ఉన్న నోయెల్ టాటా, ఇదే పదవీ విరమణ విధానం కింద కొన్ని నెలల క్రితం టాటా గ్రూప్ రిటైల్ సంస్థ ట్రెంట్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. వోల్టాస్ మేనేజింగ్ డైరెక్టర్ సి.పీ. ముకుందన్ మీనన్ పదవీకాలం 24 మే 2027న ముగియనుంది. జయంత్ బాలన్‌ను 2027 మే 25 నుంచి ఐదేళ్ల కాలానికి అదనపు డైరెక్టర్‌గా, మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించేందుకు ఆమోదం తెలిపారు. ఈ నియామకం వాటాదారుల ఆమోదానికి లోబడి ఉంటుంది. జయంత్ బాలన్ ప్రస్తుతం వోల్టాస్ రూమ్ ఎయిర్ కండిషనర్ వ్యాపార విభాగాధిపతిగా ఉన్నారు.

కోటాలో ఎంబీఎస్ కాంట్రాక్ట్ కార్మికుల పని బహిష్కరణ

కొత్త, పాత భవనాల వద్ద వేర్వేరుగా నిరసన చేపట్టిన కార్మికులు దీపావళికి ముందే వేతనం, బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు



[illegible] ్రలోని ఎంబీఎస్ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులు ఉదయం 9 గంటల నుంచి దీపావళికి ముందు వేతనం, బోనస్ చెల్లించాలని కోరుతూ పని బహిష్కరణ చేపట్టారు. సంఘంలోని ఒక వర్గం కొత్త భవనం వద్ద, మరో వర్గం పాత భవనం వద్ద ఆందోళన చేసింది; ఈ సమయంలో 'కాంట్రాక్టర్ దొంగ' అంటూ నినాదాలు చేశారు. పర్చీ, మందుల పంపిణీ, పరీక్షలు, ఎక్స్‌రే, ప్రయోగశాల తదితర విభాగాల్లో పని ప్రభావితమై, చికిత్స కోసం వచ్చిన రోగులు, వారి కుటుంబసభ్యులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. కె. సింగ్ ప్రకారం, కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల 5 నుంచి 10 తేదీ మధ్య చెల్లింపులు చేస్తారు. ఈసారి ముందుగానే చెల్లించాలని కోరడంతో కాంట్రాక్ట్ సంస్థ ప్రిన్సిపల్ సెక్యూరిటీ ప్రైవేట్ లిమిటెడ్‌కు సమాచారం ఇచ్చారు. సంస్థ మధ్యాహ్నం 2 నుంచి రెండున్నర గంటలలోపు చెల్లిస్తామని తెలిపింది; టెండర్‌లో బోనస్‌కు నిబంధన లేదని సూపరింటెండెంట్ చెప్పారు. ఏకీకృత టెండర్ ఉద్యోగుల పోరాట కమిటీ అధ్యక్షుడు దేవాశిష్ సేన్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం 7 నుంచి 15 తేదీ మధ్య చెల్లింపులు జరుగుతాయని తెలిపారు.

ఇక్కడ 686 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారు. పాత భవనం వద్ద ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, కొత్త భవనం ఎదుట ఉదయం 10 నుంచి 12 గంటల వరకు బహిష్కరణ కొనసాగించారు.

మండీ మూడు రోజులు బంద్

బయటి సరఫరా, స్థానిక దిగుబడులతో కూరగాయల ధరలు తగ్గాయి

సీనియర్ ప్రతినిధి రాయ్‌పూర్‌లోని శ్రీరామ్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ నవంబర్ 9, 10, 11 తేదీల్లో మూసివేయబడనుంది. దీపావళి సందర్భంగా మూడు రోజుల మండీ బంద్ కారణంగా కొనుగోళ్లను వినియోగదారులు ముందుగానే సర్దుబాటు చేసుకోవాల్సి ఉంటుంది. కూరగాయల రాక పెరగడంతో రాజధాని మార్కెట్లలో ధరలు గణనీయంగా తగ్గాయి. బెంగళూరు, నాసిక్ నుంచి రోజూ 20 నుంచి 25 టమాటా వాహనాలు వస్తున్నాయని హోల్‌సేల్ వ్యాపారులు తెలిపారు. స్థానిక తోటల దిగుబడులు కూడా మార్కెట్‌కు చేరుతున్నాయి. బయటి రాష్ట్రాల సరఫరా, స్థానిక ఉత్పత్తి పెరుగుదల ప్రభావం హోల్‌సేల్ నుంచి చిల్లర మార్కెట్ వరకు కనిపిస్తోంది. మండీ మూసివేత సమయంలో స్థానిక డిమాండ్, అందుబాటులోని నిల్వలను బట్టి చిల్లర ధరల్లో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. ప్రస్తుతం టమాటా కిలో హోల్‌సేల్ ధర 12 నుంచి 15 రూపాయలు, క్యాబేజీ ధర 10 నుంచి 15 రూపాయలుగా ఉంది. సొరకాయ, క్యాబేజీ, గుమ్మడికాయ ధరలు కిలోకు 5 నుంచి 8 రూపాయల వరకు చేరాయి. శ్రీరామ్ హోల్‌సేల్ కూరగాయల వ్యాపారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి మండీలో సరుకు సమృద్ధిగా వస్తోందని తెలిపారు. చౌక ధరలు పండుగ కొనుగోళ్ల మధ్య సాధారణ వినియోగదారులకు కొంత ఉపశమనం కలిగించాయి. దూమర్‌తరాయ్‌లోని శ్రీరామ్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో నవంబర్ 9, 10, 11 తేదీల్లో మండీలు పనిచేయవు. అందువల్ల దీపావళి అవసరాల కోసం కూరగాయలు కొనేవారు బంద్‌కు ముందే సరుకును సమకూర్చుకోవాలి.

కమల్-అనిరుధ్ కలయికలో 'సండియర్'



వుదయం సినిమా : విశ్వనటుడు కమల్ హాసన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్రబృందం తీపి కబురు అందించింది. ప్రముఖ దర్శకుడు ఎస్. యు. అరుణ్‌కుమార్ దర్శకత్వంలో కమల్ హాసన్ కథానాయకుడిగా నటిస్తున్న కొత్త చిత్రం 'సండియర్' చిత్రీకరణ నవంబరు 7న అధికారికంగా ప్రారంభమైంది. కమల్ పుట్టినరోజునే చిత్ర నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడంతో చిత్రబృందానికి ఈ రోజు ప్రత్యేకంగా నిలిచింది. కమల్ హాసన్ పుట్టినరోజుకు ఒక రోజు ముందుగా, నవంబరు 6న ఈ చిత్రానికి 'సండియర్' అనే పేరును ప్రకటించారు. పేరును వెల్లడించినప్పటి నుంచే అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఇప్పటికే కమల్ హాసన్ రూపురేఖలకు సంబంధించిన పరీక్ష చిత్రంపై అంచనాలను పెంచగా, నవంబరు 7న చిత్రీకరణ ప్రారంభం కావడంతో నిర్మాణం మరో కీలక దశకు చేరుకుంది. విభిన్న కథాంశాలను, ఆసక్తికరమైన కథనాలను తెరపై ఆవిష్కరించడంలో ప్రత్యేక గుర్తింపు పొందిన దర్శకుడు ఎస్. యు. అరుణ్‌కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రతి తరంలోనూ తన నటనతో కొత్తదనాన్ని చూపిస్తూ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న కమల్ హాసన్‌తో ఆయన తొలిసారి చేతులు కలిపారు. ఈ ఇద్దరి కలయికలో రూపొందుతున్న 'సండియర్' ప్రేక్షకులకు సరికొత్త సినీ అనుభూతిని అందించనుందని చిత్రవర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ పోరాట సన్నివేశాల రూపకర్తలు అన్బరివ్ యాక్షన్ ఘట్టాలను రూపొందిస్తున్నారు. కె.ఎస్. సునీల్ ఛాయాగ్రాహకుడిగా, సి.ఎస్. బాలచందర్ కళా దర్శకుడిగా, అమృతా రామ్ వస్త్రాల రూపకర్తగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, టర్మరిక్ మీడియా పతాకాలపై కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నవంబరు 6న సినిమా పేరును ప్రకటించడం, మరుసటి రోజే చిత్రీకరణ ప్రారంభించడం కమల్ హాసన్ పుట్టినరోజు వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి. ఈ చిత్రంలో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్రబృందం త్వరలో వెల్లడించనుంది.

వుదయం సినిమా

సాహస యాత్రికుడిగా నాగచైతన్య కొత్త అవతారం



వుదయం సినిమా : యువ సామ్రాట్ నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక పౌరాణిక నేపథ్య ఉత్కంఠభరిత చిత్రం 'వృషకర్మ' ప్రచార కార్యక్రమాలు జోరందుకున్నాయి. ఈ చిత్రంలోని 'స్వాగ్ ఆఫ్ అర్జున్' పేరుతో రూపొందించిన తొలి పాటను చిత్రబృందం విడుదల చేసింది. కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం డిసెంబరు 4న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎస్‌వీసీసీ, సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని బాపినీడు సమర్పిస్తున్నారు. విభిన్నమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ తనదైన నటనతో ఆకట్టుకుంటున్న నాగచైతన్య ఈ పాటలో సరికొత్త రూపంలో కనిపించారు. శైలి, ఆత్మవిశ్వాసం, ఉత్సాహం మేళవించిన ఈ గీతం ద్వారా అర్జున్ పాత్రను పరిచయం చేశారు. నిధుల అన్వేషణలో భాగంగా అసాధారణ సాహసయాత్రకు సిద్ధమవుతున్న వ్యక్తిగా ఆయన పాత్రను ఆవిష్కరించారు. బి. అజనీష్ లోక్‌నాథ్ సమకూర్చిన ఆధునిక బాణీలు పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయనే తన ప్రత్యేక గాత్రంతో ఆలపించి మరింత ఉత్సాహాన్ని నింపారు. అభినవకవి అందించిన సాహిత్యం అర్జున్ పాత్రలోని దర్పాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. 'నేను పాలించడానికే పుట్టాను' అనే భావాన్నిచ్చే ప్రధాన వాక్యం పాత్రకు మరింత బలాన్ని చేకూర్చింది. తన సాహస యాత్రకు అర్జున్ ఎలా సన్నద్ధమవుతున్నాడో పాటలో ఆసక్తికరంగా చూపించారు. నాగచైతన్య ఆహార్యం, హావభావాలు, నడకతీరు పాత్రకు చక్కగా సరిపోయాయి. విజయ్ బిన్నీ రూపొందించిన నృత్యరీతులు, నాగచైతన్య వేసిన సులువైన అడుగులు, ఆకట్టుకునే నృత్య కదలికలు పాటకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, స్పర్శ్ శ్రీవాస్తవ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. రఘుల్ డి హెరియన్ ఛాయాగ్రహణం అందిస్తుండగా, బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీత బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగాల కళా దర్శకత్వం వహిస్తుండగా, నవీన్ నూలి కూర్పు బాధ్యతలు చేపట్టారు. 'స్వాగ్ ఆఫ్ అర్జున్' పాట ద్వారా అర్జున్ ప్రపంచాన్ని చిత్రబృందం ప్రేక్షకులకు పరిచయం చేసింది. రహస్యాలు, సాహసాలు, ఉత్కంఠతో సాగనున్న ఆయన ప్రయాణంపై ఈ గీతం మరింత ఆసక్తిని పెంచుతోంది. తొలి పాటతోనే 'వృషకర్మ' ప్రచారానికి మంచి ఊపు లభించగా, తదుపరి విడుదల కానున్న ప్రచార చిత్రాలపై అంచనాలు పెరుగుతున్నాయి.

పదేళ్లు చిన్నవాడిగా నితిన్ కొత్త అవతారం



వుదయం సినిమా : సహజ నటుడు నాని సమర్పణలో రూపొందుతున్న మరో కుటుంబ కథాచిత్రం 'అలియాస్ రుక్మిణి' ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. 'కోర్ట్ - స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' విజయానంతరం నాని యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో నితిన్ కథానాయకుడిగా నటిస్తుండగా, 'దండోరా' చిత్రంతో గుర్తింపు పొందిన మురళీకాంత్ దేవసోత్ దర్శకత్వం వహిస్తున్నారు. దీప్తి గంటా నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రేమ, హాస్యం, ఆసక్తికరమైన కథనం ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన ప్రచార చిత్రంలో నితిన్‌ను కృష్ణ పాత్రలో సరికొత్త రూపంలో పరిచయం చేసింది. రుక్మిణి అతడి జీవితంలోకి రాకముందు కృష్ణ ఎలా ఉండేవాడన్న అంశాన్ని ఈ చిత్రంలో చూపించనున్నారు. అతడి యవ్వనం, ఆశయాలు, వ్యక్తిత్వాన్ని ఆవిష్కరిస్తూ ఈ ప్రచార చిత్రాన్ని రూపొందించారు. దర్శకుడు మురళీకాంత్ దేవసోత్, రుక్మిణి పాత్ర పోషిస్తున్న ఆఫియా సయ్యద్ మధ్య జరిగే సంభాషణతో ప్రచార చిత్రం మొదలవుతుంది. యువకుడైన కృష్ణ గురించి వారు మాట్లాడుకుంటుండగా నితిన్ కొత్త రూపంలో తెరపై కనిపిస్తారు. ఈ రూపంలో ఆయన గతంతో పోలిస్తే దాదాపు పదేళ్లు చిన్నవాడిగా కనిపించడం విశేషం. పాత్రకు తగిన అమాయకత్వం, స్వేచ్ఛగా వ్యవహరించే స్వభావం ఆయన ఆహార్యంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. నితిన్ ఈ స్థాయిలో యువకుడిగా కనిపించడంతో ఆఫియా సయ్యద్ సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సన్నని మీసం, సాధారణ వస్త్రధారణతో నితిన్ యువకుడైన కృష్ణగా ఆకట్టుకుంటున్నారు. ఆవగింజ పసుపు రంగు చొక్కా ధరించి, బల్ల వద్ద కూర్చుని చేతిలో కలం పట్టుకుని ఆలోచనల్లో మునిగిపోయినట్లు కనిపిస్తున్నారు. ఆయన ముఖంలోని అమాయకత్వం, సహజమైన హావభావాలు, సాదాసీదా రూపం పాత్రకు మరింత సహజత్వాన్ని తీసుకొచ్చాయి. నితిన్, ఆఫియా సయ్యద్ జంట ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. వీరిద్దరి మధ్య సాగే ప్రేమకథ ప్రేక్షకులను అలరించనుందని చిత్రబృందం భావిస్తోంది. ఇప్పటికే తొలి పాట 'రుక్కు రుక్కు రుక్మిణి'తో సంగీత ప్రచారాన్ని ప్రారంభించారు. విజయ్ బుల్గానిన్ స్వరపరిచిన ఈ మధుర గీతం కృష్ణకు రుక్మిణిపై ఉన్న ప్రేమను చక్కగా ఆవిష్కరించింది. ఈ పాటకు శ్రోతల నుంచి మంచి ఆదరణ లభించింది. ఈ చిత్రానికి జోమోన్ టీ. జాన్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీత బాధ్యతలు నిర్వహిస్తుండగా, అవినాష్‌కొల్లా కళా దర్శకత్వం వహిస్తున్నారు. సృజన అడుసుమిల్లి కూర్పు బాధ్యతలు చేపట్టారు. నితిన్‌ను సరికొత్త యువకుడి రూపంలో చూపించిన తాజా ప్రచార చిత్రం 'అలియాస్ రుక్మిణి'పై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ఈ చిత్రం డిసెంబరు 4న థియేటర్లలో విడుదల కానుంది.

కొత్తవారితో కొత్త ప్రయాణం.. 'ఇట్లు అర్జున'



వుదయం సినిమా : 'ఇట్లు అర్జున' నాగార్జున గారికి చాలా నచ్చింది. ఎన్టీఆర్ గారు అనీష్ పర్ఫార్మెన్స్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఇది కచ్చితంగా ఆడియన్స్ అందరూ థియేటర్స్‌లో హ్యాపీగా ఎంజాయ్ చేసే ఎంటర్‌టైనర్. చాలా కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: నిర్మాత వెంకీ కుడుముల కింగ్ నాగార్జున సమర్పణలో తెరకెక్కుతున్న చిత్రం 'ఇట్లు అర్జున'. అనీష్ హీరోగా పరిచయం అవుతుండగా, అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్నారు. మహేష్ ఉప్పల ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దర్శకుడు వెంకీ కుడుముల ఈ సినిమాతో నిర్మాతగా కూడా పరిచయం అవుతున్నారు. ఆయన కొత్తగా ప్రారంభించిన వాట్ నెక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలని పెంచింది. 'ఇట్లు అర్జున' నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత వెంకీ కుడుముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

నిర్మాతగా మీ మొదటి సినిమాగా 'ఇట్లు అర్జున' కథను ఎంచుకోవడానికి కారణమేమిటి?

ఒక మంచి కథతో నిర్మాణ రంగంలోకి రావాలని ఎప్పటి నుంచో ఉండేది. డైరెక్టర్ మహేష్ చెప్పిన ఈ కథ నాకు చాలా నచ్చింది. చాలా ఇంట్రెస్టింగ్ స్టోరీ ఇది. నా తొలి నిర్మాణానికి బాగుంటుందనిపించింది.

అనీష్ మీకు ఎలా పరిచయమయ్యారు?

అనీష్ నాకు ఎప్పటి నుంచో పరిచయం. తనకి నా సినిమాలంటే ఇష్టం. నా ఆఫీస్‌కి తరచూ వస్తుండేవారు. మేము సినిమాల గురించి మాట్లాడుకుంటూ ఉండేవాళ్లం. తను సినిమా కోసం చాలా కష్టపడతాడు. ఒక రోజులో దాదాపు నటన కోసం, డ్యాన్స్ కోసం, యాక్షన్ కోసం చాలా సమయం కేటాయిస్తాడు. ఈ కథకు ఫ్రెష్ హీరో అయితే బాగుంటుందనిపించింది. ఇది మూగవాడి క్యారెక్టర్. సో, ఇదివరకు తెలిసిన క్యారెక్టర్ అయితే ఆడియన్స్ కన్విన్స్ అవుతారో లేదో తెలియదు. అందుకే ఫ్రెష్‌గా ఉంటుందని అనీష్‌ను తీసుకోవడం జరిగింది. అలాగే అనస్వరాకి కథ చెప్పాం. తనకి కూడా చాలా నచ్చింది. అనీష్ యాక్షన్ చాలా అద్భుతంగా చేశాడు. ఎక్కడా మేము డూప్‌ను ఉపయోగించలేదు. యాక్షన్ అంతా తనే స్వయంగా చేశాడు. అనీష్ కోసం నా డైరెక్షన్‌లో ఒక సినిమా చేసే ఆలోచన కూడా ఉంది. ఈ సినిమాకు నేను నిర్మాతగా కొత్త, డైరెక్టర్ కొత్త, హీరో కొత్త. ఇలా అందరం కొత్తవాళ్లం కాబట్టి ఒక టీమ్ వర్క్‌లాగా ఈ సినిమా చేశాం.

సినిమా నిర్మించడం ఎలా అనిపించింది?

నాకు ఎప్పుడూ డైరెక్షన్ అనేది చాలా హ్యాపీ, కంఫర్టబుల్ స్పేస్. కాకపోతే, ప్రతి డైరెక్టర్‌ను ఒక సినిమా ప్రొడ్యూస్ చేయమని చెప్తాను. ఎందుకంటే ఎక్కడ వేస్టేజ్ ఉంటుంది, ఎక్కడ వర్క్ ఉంటుంది అన్నీ క్లియర్ గా తెలుస్తాయి. ఒక సినిమాకు ప్రతి యూనిట్ ఎంత పని చేస్తుందనేది నిర్మాతకే ఎక్కువగా తెలుస్తుంది. నాగార్జున గారు ఈ సినిమాని ప్రజెంట్ చేయడం ఎలా అనిపిస్తుంది? సినిమా కంటెంట్‌ను ఎంచుకోవడం, దాన్ని ప్రొడ్యూస్ చేయడం మీద నాకు ఒక ఆలోచన ఉంది.

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపే

'జయంత్ అండ్ ది జింగో పెన్'



వుదయం సినిమా : పిల్లల మనస్తత్వం, చదువులో ఎదురయ్యే ఒత్తిడి, గణితం వంటి పాఠ్యాంశాల పట్ల ఉండే భయాలను అధిగమించే సందేశంతో రూపొందిన 'జయంత్ అండ్ ది జింగో పెన్' చిత్రాన్ని ప్రతి విద్యార్థి చూడాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. నమో జయం ప్రొడక్షన్స్ పతాకంపై దివ్య ప్రవీణ్ బొలిశెట్టి నిర్మాణంలో జాతీయ పురస్కార గ్రహీత నవీన్ దేశబోయిన దర్శకత్వం వహించిన ఈ చిత్రం బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. చిత్రంలోని గీత చిత్రీకరణను డీపీఎస్, పల్లవి విద్యాసంస్థల అధినేత మల్క కొమరయ్య విడుదల చేశారు. డీపీఎస్ పాఠశాలలో నిర్వహించిన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలపై చదువుల ఒత్తిడి, గణితం వంటి విషయాల పట్ల వారిలో ఏర్పడే భయాలను చక్కగా ఆవిష్కరిస్తూ, వాటిని అధిగమించేందుకు ప్రేరణనిచ్చేలా ఈ చిత్రాన్ని రూపొందించారని ప్రశంసించారు. మార్కులే పిల్లల ప్రతిభకు కొలమానం కాదని, ప్రతి చిన్నారిలో దాగి ఉన్న ప్రత్యేక నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. డీపీఎస్, పల్లవి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులందరికీ ఈ చిత్రాన్ని చూపించేలా కృషి చేస్తానని మల్క కొమరయ్య హామీ ఇచ్చారు. చిత్ర బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఉపప్రధానోపాధ్యాయురాలు, దర్శకుడు నవీన్ దేశబోయిన, కథానాయకుడు ఆశిక్ గాంధీ, బాలనటులు మాస్టర్ జయంత్ బొలిశెట్టి, ఊహా, ఇతర నటీనటులు, చిత్ర బృంద సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులతో చిత్ర బృందం సాగించిన సరదా ముచ్చట్లు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ప్రేమ, సంగీతాల మేళవింపుగా 'తొలి ప్రేమ కథ'



వుదయం సినిమా : సాత్విక్ వర్మ, అనీ జంటగా నటిస్తున్న ప్రేమకథా చిత్రం 'తొలి ప్రేమ కథ' టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. లిఖిత్, ఆదిత్య సమర్పణలో లతా కె నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాయి లక్ష్మణ్ అల్లు దర్శకత్వం వహిస్తున్నారు. టీజర్ ఆవిష్కరణ కార్యక్రమానికి కథానాయకుడు ఆకాష్ పూరి, దర్శకుడు శైలేష్ కొలను ముఖ్య అతిథులుగా హాజరై చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దర్శకుడు శైలేష్ కొలను మాట్లాడుతూ.. "ప్రస్తుత పరిస్థితులకు ఈ చిత్రం సరైన సమయంలో వస్తోంది. ఇలాంటి ప్రేమకథల కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. టీజర్ చూస్తుంటే ఎంతో ఆహ్లాదకరంగా, సహజంగా అనిపించింది. బాలనటుడిగా పరిచయమైన సాత్విక్ ఇప్పుడు కథానాయకుడిగా రావడం సంతోషంగా ఉంది. ఈ సినిమా కోసం అతను ఎంతో కష్టపడ్డాడు. టీజర్ నాకు చాలా నచ్చింది. ఛాయాగ్రహణం, సంగీతం అద్భుతంగా ఉన్నాయి. ధ్రువన్ మంచి మధురమైన బాణీలను అందించారు. చివర్లో వచ్చే సంభాషణలు కూడా ఆకట్టుకున్నాయి. నటీనటుల ప్రదర్శన చాలా సహజంగా ఉంది. దర్శకుడు సాయి లక్ష్మణ్ అల్లు సినిమాను చక్కగా తెరకెక్కించారు. ఇది తప్పకుండా థియేటర్లలో చూడాల్సిన చిత్రం. ప్రతి ఒక్కరూ సినిమాను థియేటర్లలో చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. కథానాయకుడు ఆకాష్ పూరి మాట్లాడుతూ.. " 'తొలి ప్రేమ కథ' దృశ్యాలు చాలా అందంగా ఉన్నాయి. సాత్విక్, అనీ నాకు చిన్నప్పటి నుంచీ తెలుసు. వారితో కలిసి పనిచేశాను. ఇద్దరూ ప్రతిభావంతులైన నటులు. టీజర్ ఎంతో ఆకట్టుకుంది. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రేక్షకులంతా థియేటర్లకు వచ్చి సినిమాను చూడాలి" అని అన్నారు. కథానాయకుడు సాత్విక్ వర్మ మాట్లాడుతూ.. "మా చిత్రానికి అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. టీజర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శైలేష్ కొలను గారికి, ఆకాష్ పూరి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. వారు నాకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించారు. ఆకాష్ అన్న నా కార్యక్రమానికి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది.



ఈ నెల 14న మళ్లీ ప్రేక్షకుల ముందుకు సంపూర్ణేష్ బాబు 'కొబ్బరిమట్ట'

నవ్వుల విందుకు మళ్లీ సిద్ధమైన 'కొబ్బరిమట్ట'

వుదయం సినిమా : సంపూర్ణేష్ బాబు కథానాయకుడిగా నటించి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించిన హాస్య చిత్రం 'కొబ్బరిమట్ట' మరోసారి థియేటర్లలో సందడి చేయనుంది. సాయి రాజేష్ కథ, నిర్మాణ బాధ్యతలు చేపట్టిన ఈ చిత్రాన్ని ఈ నెల 14న పరిమిత సంఖ్యలో థియేటర్లలో పునర్విడుదల చేయనున్నారు. వల్లంసెట్ల కృష్ణారావు సమర్పణలో అమృత ప్రొడక్షన్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇషికా సింగ్, గీతాంజలి, షకీలా కీలక పాత్రల్లో నటించారు. 2019 ఆగస్టు 10న విడుదలైన ఈ చిత్రం ఆద్యంతం హాస్యాన్ని పంచి మంచి విజయాన్ని అందుకుంది. పునర్విడుదల నేపథ్యంలో చిత్రబృందం విలేకరుల సమావేశం నిర్వహించి సినిమా విశేషాలను పంచుకుంది. సాయి రాజేష్ మాట్లాడుతూ.. "నా సినీ ప్రయాణంలో 'కొబ్బరిమట్ట'కు ప్రత్యేక స్థానం ఉంది. ఈ సినిమా నిర్మాణ సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ముఖ్యంగా ఆర్థిక సమస్యలతో సతమతమయ్యాం. నాలుగేళ్లపాటు పడిన శ్రమకు 2019 ఆగస్టు 10న సినిమా విడుదలైన రోజు ఫలితం దక్కింది.

Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-3-95,Padmashali Street, Karimnagar-505001 Telangana. Editor : Sirikonda Augustin, RNI No. TELTEL/2013/65079, E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.